# విషయ సూచిక


| | |
|---|---|
| రచయిత మాట | 1 |
| వాస్తుశాస్త్రం | 6 |
| భూమి నివాస యోగ్యత | 10 |
| వాస్తు సూక్తులు | 12 |
| చైనావాస్తులో ఉపయోగించే వస్తువుల ఎనర్జీ | 23 |
| వంటగది | 27 |
| ఎటాచ్డ్ బాత్‌రూమ్ | 29 |
| డైనింగ్ హాల్ | 30 |
| బెడ్‌రూం | 30 |
| చతురస్ర స్థలాలు | 32 |
| స్థలాలు - లక్షణాలు | 32 |
| గృహం - దిశల ప్రభావం | 36 |
| దిశల ఫలాలు | 38 |
| హెచ్చుతగ్గు స్థలాలు | 39 |
| కేసు స్టడీ | 40 |
| కంపాసు స్కూలు (పాళాలు) | 43 |
| శాస్త్ర పూర్వాపరాలు | 53 |
| పంచభూతాలు - వాటి చిహ్నాలు | 56 |
| గంటల చిహ్నం | 59 |
| మంచి ఇంటికి కూడా దోషమా? | 60 |
| మూడు తలుపుల దోషం | 62 |
| నైరుతి, వాయువ్యంలను సరిచేయుట | 64 |
| ఫెంగ్‌షూయితో స్వస్థత | 66 |
| గోడ వాస్తును సరి చేస్తుందా? | 68 |
| మంత్రి కోడెల గృహంలో ప్రేలుడు | 70 |
| చైనా జ్యోతిష్యం | 93 |

# చైనా వాస్తు విజ్ఞానం

## నిర్మాణాత్మక వాస్తు

# రచయిత మాట

మానవులకు సమస్యలు సామాన్యం. ఒక్కొక్కరికి ఒక్కొక్క రీతిలో వస్తుంటాయి. ఆర్థిక ఇబ్బందులు, కోర్టు లావాదేవీలు, ఉద్యోగ విషయాలు, అనారోగ్యం ఇత్యాదివి అనేకం ఉంటాయి. ఇవి పూర్వాపరంలో ఆ ఇంటి నాలుగు గోడల మధ్య పరిమితమయి ఉండేవి. కానీ క్రమంగా అవి ప్రచార సాధనాలుగా మారుతున్నాయి. అందుకు ముఖ్యంగా వాస్తు దోహద పడుతుందనటం హాస్యాస్పదం కాబోదు. ఏదైనా రాజకీయ నాయకుడు, సినీనటుల ఇళ్లలో వాస్తు చేయించుకొన్నా ఆ వార్తలు పత్రికల కెక్కుతాయి. ఏ గృహంలో నయినా వాస్తు మార్పులు జరిగితే ఆ బజారు మొత్తం తెలిసి పోతున్నది. ప్రస్తుతం వాస్తు ప్రచారం బాగా ఊపందుకొంది. ఏ గృహంలోనయినా వాస్తు దోషం ఉంటే దాన్ని పలువురు వేలెత్తి చూపటం, విమర్శించటం సహజమై పోయింది. నిజానికి వాస్తు దోషం కంటే కూడా ఈ రకంగా దాన్ని పలువురు వేలెత్తి చూపటం మరింత దోషం. భిక్షాటన చేసికొనే వారిలో కొందరు సహితం భిక్షం తీసికొని వెళ్లక, ఈశాన్యంలో చెట్టు ఉండకూడదని సలహాలిచ్చి వెళ్లే పరిస్థితి దాపురించింది. ఇంట్లో తప్పున్నా అంతకంటే, దాని గురించి పలువురి వ్యాఖ్యలు ఆ ఇంటిపై చెడు ప్రభావం చూపుతాయి.

ఒక సామాన్య సిద్ధాంతి తాను ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి వాస్తు చేశానని చెప్పడంతో ప్రచారం జరిగింది. ఆ ముఖ్యమంత్రి సమీప బంధువుని అడిగినప్పుడు ముగ్గురు భార్యలున్న ఆ ముఖ్యమంత్రి తమకు కూడా భర్తేనని పలువురు చెప్పకుంటారని, ఏ గృహానికి వాస్తు చేశారో తమకే అర్థం కావటం లేదని వ్యాఖ్యానించాడు.

అలాగే హిందీనటుడు అమితాబ్ బచ్చన్ నటించిన బడేమియా చోటేమియా సినిమా రిలీజుకి ముందు ఆ సినిమా సక్సెస్ అవుతుందని చెప్పిన ఒక జ్యోతిష్కునికి రూ. 50 వేలు నగదు బహుమతి ఇచ్చారంటూ ఓ పత్రిక వ్రాసింది. వాస్తవానికి అమితాబ్ వాస్తుని, జ్యోతిష్యాన్ని నమ్మడు. ఆయన ఉండే ఇంట్లో ఈశాన్యం సర్వెంట్ క్వార్టర్స్ ఉత్తరం కంటే దక్షిణం రెండు రెట్లు స్థలం ఎక్కువగా ఉంది. ఇంట్లో దక్షిణం, నైఋతిలలో నాలుగు అడుగులు లోతు. అందులో డ్రాయింగ్ రూం, తూర్పు సింహ ద్వారం ప్రక్క బాత్‌రూం ఉన్నాయి. అయినా వాటిని నేటికి మార్చలేదు. ఈ వార్తని ఆయన అంతరంగికులలో ఒకరిని అడిగినపుడు అది ఒక గాసిప్, అంతా అబద్ధం అన్నారు. ఇలా ప్రచారాలుంటాయి.

1972లో నేను ఇల్లు నిర్మించుకున్నాను. వాస్తు సిద్ధాంతి హారు పట్టారు. దరిమిలా 1978 వరకు ముగ్గురు సిద్ధాంతులు చెప్పిన మేరకు మార్పులు చేసాను.

అయితే దరిమిలా కొన్ని పుస్తకాలు చదవటం, సిద్ధాంతులతో పరిచయాలు, సిద్ధాంత అవగాహన అయిందను కున్నాను.  1990 నుంచి కొంతమంది పరిచయం దరిమిలా అనేక వాస్తు గ్రంథాలను అధ్యయనం చేసిన దరిమిలా నా ఇంట్లో చాలా మార్పులు అవసర మయ్యాయి.

అప్పటి వరకు నా ఇంటికొచ్చిన సిద్ధాంతులు ఆఫ్ నాలెడ్జ్ వారని తెలిసి కొన్నాను.  1993లో చైనా వాస్తు పుస్తకాలు చదివిన దరిమిలా ఆ వాస్తు పట్ల ఆసక్తి పెరిగింది.  ఎటువంటి పగలగొట్టడాలు లేకుండా వస్తువులు ఏర్పాటు ద్వారా మంచి రిజల్ట్స్ వస్తాయని తెలిసి కొన్నాను.

చీరాలలో ఇరువురు హోటల్స్ వారు వచ్చినపుడు ఫ్లూట్స్, అద్దాలు, రంగుల బొమ్మలతో చేయటంతో మంచి రిజల్ట్స్ వచ్చాయి.  వారి వ్యాపారం గణనీయంగా పలువురు గుర్తించే స్థాయిలో పుంజుకుంది.  మద్రాస్‌లో ఒక నిర్మాతకి, ఓ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌కి అద్దాలు, ఫౌంటెన్, ఫ్లూట్స్ ఏర్పాటు చేశాను.  నెల్లూరులో రంగులతో మాత్రమే వాస్తు చేయటం, ఓ న్యాయవాది ఇంటికి కేవలం ఐదు లైట్ల ద్వారా వాస్తు చేయటం జరిగింది.

మంచి రిజల్ట్స్ వచ్చాయి.  ఒకసారి అన్నె సాంబశివరావుగారు నరసరావుపేటలో ఒక ఆస్పత్రి కమ్ నివాసంకు తీసికెళ్ళి చూడమన్నారు.  పలుసార్లు ఆ భవనం పగలగొట్టడానికి నోచుకొందని ముందే తెలిపారు.  నాలుగు అంతస్తుల భవనం అది.  యజమాని పుట్టిన తేదీని అడిగి తెలిసికొని బెడ్ రూంలో ఒక జీరో క్యాండిల్ ఎరుపు బల్బ్ పెట్టమని చెప్పాను.

నా సలహా రావుగారికి కోపం తెప్పించింది.  ఆ ఇంటివారు అయోమయంగా నా వైపు చూశారు.  అయినా నేను చెప్పింది చేయమని సూచించి వచ్చేశాను.  వారు ఆచరించటంతో మంచి రిజల్ట్స్ వచ్చాయని రావుగారు మరియు ఆ ఇంటివారు చెప్పారు.  ఆరు మాసాల దరిమిలా వారి కోరికపై ఉత్తరాన ఒక ఫౌంటెన్, కొన్ని ఫ్లూట్స్ ఒక విండ్ ఛైన్ ఏర్పాటు చేశాను.  అయిదు మాసాల అనంతరం వారికి నేషనల్ అవార్డ్ వచ్చిందని సాంబశివరావుగారు ఫోన్‌లో చెప్పారు. అప్పటి వరకూ భారతీయ వాస్తు, చైనా వాస్తులను అధ్యయనం చేసిన ఆయన చైనా వాస్తుపై నమ్మకం కలిగిందని చెప్పారు.

ఆ సమయంలో వార్త పత్రిక, హిందూ పత్రికలు నా గురించి వ్రాయటంతో ప్రొఫెషనిస్ట్‌గా తయారయ్యాను.  ఆంధ్ర, తమిళనాడు, ఒరిస్సా, బెంగాల్, కర్ణాటక తదితర ప్రాంతాలవారు తమ ప్రాంతాలకి రమ్మని ఫోన్‌లు చేయటం, ఉత్తరాలు వ్రాయటం ప్రారంభించారు.  ఢిల్లీ, ముంబాయిలో కొన్ని ఫ్యాక్టరీలకు రావలసిందిగా ఒత్తిడులు వచ్చాయి.  అయితే హైదరాబాద్, మద్రాస్ల మధ్య తప్ప దూరప్రాంతాలకి విశాఖ, విజయనగరం, గోదావరి జిల్లాలు, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలవారి

ఆహ్వానాలు కూడా అంగీకరించటానికి వీలు కాలేదు. అందుకని అందరూ ఈ చైనా వాస్తు తెలిసికొనేందుకు కొందరు మిత్రుల ప్రోత్సాహంతో ఈ పుస్తకం వ్రాశాను. చైనా వాస్తులో వృక్షాలు, అందమైన అలంకారాలు, ఫోటోలు కూడా ఉపయోగించవచ్చును. ఒక కంపెనీ రిసెప్షన్ టేబుల్ మీద పసుపు పచ్చ గాజు చేప లేదా పసుపు పచ్చ చేమంతి చెట్టు ఉంచిన ఆ ప్రభావం వల్ల వ్యాపారం అభివృద్ధి జరుగుతుంది. అలాగే ఆర్టిస్టిక్‌గా ఉండే వెదురుచెట్టు టేబిల్ పైన తొట్లో ఉంచి గృహంలో గదిలో లేదా డ్రాయింగ్ రూంలో పై భాగాన ఉంచితే చాలా మంచిది. సైంటిఫిక్‌గా కూడా జీవికి చెట్టు, గాలి రెండూ చాలా అవసరం. అవి ఆరోగ్యానికి మంచిది. సన్నటి ఆకులు గల ఈ చెట్లు గాలిని పూర్తిగా శుభ్రపరుస్తాయి. అందువల్ల ఆ ఇంటిలో మంచి వాతావరణం పెరుగుతుంది. మానవుని శరీరంలో అవాంఛనీయ అవయవాల పెరుగుదల (క్యాన్సర్) ను ఆపుతుంది. బొమ్మలు ప్రస్తుతం మద్రాస్, హైదరాబాద్‌లలో హఫీమాన్, లాఫింగ్ బుద్ధ విగ్రహాలను ప్రతి ఇంట పెట్టుకుంటున్నారు. లాఫింగ్ బుద్ధ లైవాన్ తయారయినవి మాత్రం బాగా పనిచేస్తాయి.

పెద్ద పొట్ట వుండే ఆ విగ్రహం పొట్ట మీద చిన్నగా తడితే అది ఆర్థికంగా కలుసుబాటుగా చైనీయులు భావిస్తారు. అలాగే గుర్రాలు, కోడి, దుప్పి, జింక, ఏనుగు, చేపలు, తాబేలు, కొంగల ఫోటోలు గృహంలో ఏర్పాటు చేయుట మంచిది. కాగా పులి, సింహం, ఎలుగుబంటి చిత్రాలు ఇంట్లో ఉంచకూడదు. అవి ఇంటి బయట ఉంచవచ్చును. అలాగే ముళ్లు ఉండే కాక్టస్ మొక్కలు గృహ ఆవరణలో ఉండకూడదు. గేటు బయట రెండు వైపులా రెండు మొక్కలు ఉంచితే మంచిది.

డైనింగ్ హాలులో పండ్లు ఉండే వాల్ డెకరేటర్ మంచిది. చనిపోయిన వారి ఫోటోలు సింహద్వారం ఎదురుగా ఉంచకూడదు. ఉత్తరం గోడకి ఏర్పాటు చేయాలి. దక్షిణం గోడలకి వాల్ క్లాక్ ఏర్పాటు చేయకూడదు. అలాగే ద్వారాలు తీసే సమయంలో వేసే సమయంలో శబ్దం రాకుండా చూచుకోవాలి. తలుపుకి చిన్న గంట ఏర్పాటు చేయటం మంచిది. చెడు గాలి ప్రవేశించినపుడు ఆ గంట మోగుతుంది. ఆ శబ్దంతో గాలి దోషరహితంగా మార్పు చెందుతుంది.

గాలి అద్దాన్ని తాకినపుడు ఒక విధమైన గాలి పరవశిస్తుంది. అలాగే సంగీతానికి గాలి పరవశిస్తుంది. అందువలన అద్దాలు, టేప్ రికార్డర్లు, టి.వి. ఆ ఇంటికి మంచి చేస్తాయి. గృహంలో ఏదైనా మార్పులు, పెంచటం వంటివి చేసే సమయంలో చైనావారు గురుగ్రహం దిక్కును ప్రధానంగా చూస్తారు. దానిని వారు త్రీ షార్స్ అంటారు.

వివిధ సంవత్సరాలలో గురువు ఇలా ఉంటాడు.

ఎలుక సంవత్సరం - ఉత్తరం

| | | |
|---|---|---|
| ఎద్దు సంవత్సరం | - | ఈశాన్యం |
| పులి సంవత్సరం | - | ఈశాన్యం |
| కుందేలు సంవత్సరం | - | తూర్పు |
| డ్రాగన్ సంవత్సరం | - | ఆగ్నేయం |
| గుర్రం సంవత్సరం | - | ఆగ్నేయం |
| మేషం సంవత్సరం | - | నైఋతి |
| మర్కటక సంవత్సరం | - | నైఋతి |
| కోడి సంవత్సరం | - | పడమర |
| శునక సంవత్సరం | - | వాయవ్యం |
| వరాహ సంవత్సరం | - | వాయవ్యం |

ఈ పైన ఉదహరించిన గురువు ఉన్న ప్రాంతం వైపు ఇల్లు పెంచడం, కొత్త నిర్మాణాలు చేబట్టడం మంచిది కాదు. ఆ దిక్కులు చూస్తూ లేదా వెనుకవైపు వచ్చునట్లు ఆఫీస్ కుర్చీలో కూర్చోరాదు.

వీటిని ప్రధానంగా చూచుకోవాలి. గురువు ఉన్న దిక్కువైపు గాని లేదా గురువు గ్రహం వెనుకవైపు వచ్చినపుడు వ్యాపారం తగ్గితే వాస్తు ప్రక్రియలు చేయటం కంటే కుర్చీ మార్చుకొని చూచుకొంటే కొద్ది రోజులలో ఫలితాలు రావచ్చును. ముఖ్యంగా మన తలవ్రాతను చూచుకోవాలి.

ఊరికినే పగలగొట్టడాలు, కట్టడాలు చేయటం ఫలితాలను ఇవ్వదు. ఫెంగ్ షూయి.. చేసిన ఇళ్లకి కొంతమంది రోజులలో, కొంతమంది కొద్దినెలలలో ఫలితాలు పొందుతారు. కొంతమందికి ఆలస్యం జరుగుతుంది. అయితే ఆలస్యం జరిగిన వారికి ఉన్నట్లుండి మంచి ఫలితాలు అనుకున్న దానికంటే ఎక్కువగా వేగంగా కలసి వస్తాయి. ప్రతి ఒక్కరూ ఓపికగా భగవంతుని మీద భారం వేసి వేచి చూడాలి.

ఈ ఫెంగ్‌షూయి పూర్తిగా దానిలో నిమగ్నమై చేయాలి. ఏకాగ్రత చాలా అవసరం. మనస్సు నిండా చేసే గృహమునకు సర్వదా మంచి జరగాలి. ఆకాంక్ష అవసరం. చేసిన దాని వలన ఇంటి యజమానికి అన్ని విధాలా, అన్ని విషయాలలో పెట్టిన వస్తువుల వలన సఫలం అవుతుందని నమ్మకంతో చేయాలి. అయితే ఫెంగ్‌షూయి చేయించుకున్నవారు ఫలితాలు ఎప్పటి నుంచి వస్తాయిని ప్రశ్నిస్తారు. ఫలితము పలు అంశాలను బట్టి ఆధారపడి ఉంటుంది. ఒక్కొక్క ఇల్లు ఒక్కొక్క రీతిలలో ప్రతిస్పందిస్తుంది. ఒకరికి రోజులలో ఫలితాలు రావచ్చు. మరొకరికి

నెలలు పట్టవచ్చును. కొంతమంది మెల్లమెల్లగా ఫలితం పొందుతారు. కొంతమందికి కొంత ఆలశ్యంగా ఫలితం దక్కవచ్చు. ఆలశ్యం అయిన వారికి, వారి అదృష్టం ఉన్నట్లుండి పెరిగి తక్కువ సమయంలో పనులు సానుకూల మవుతాయి.

ఆలశ్యం అయినా తమకు సానుకూలత లభిస్తుందనే నమ్మకం, ఫెంగ్‌షుయి వస్తువులపై ఉంటే ఫలితం మరింత బాగా ఉంటుంది.

హాంకాంగ్‌లోని దోదిల్ వీధిలోని టెక్సోనా ఇంటర్‌నేషనల్ కంపెనీ పరిస్థితి బాగుండక ఒక చైనా ఫెంగ్‌షుయి మాస్టర్‌ను ఆహ్వానించారు. వచ్చిన మాస్టర్ ఎం.డి. వెనుక గోడకు ఎర్రటి పుటాకార కటకాన్ని అమర్చారు. ఎం.డి. కూర్చునే చాంబర్ బయట తలుపుపైన ఫ్రేమ్ చుట్టూ నలుపు రంగున్న గడియారాన్ని ఏర్పాటు చేయమని సలహా ఇచ్చి లక్షా యాభై వేల రూపాయల ఫీజ్ పుచ్చుకున్నాడు. ఈ ఏర్పాట్ల అనంతరం కంపెనీ ఆఫీస్ మూడు రెట్లు విస్తరించింది. ఇతర దేశపు కాంట్రాక్ట్స్ వచ్చాయి. ఎంతో అభివృద్ధి జరిగింది.

ఇలా సింగపూర్, హాంకాంగ్‌లలో అనేక ఫెంగ్‌షుయి చిట్కాల ఫలితం వింటుంటాం. హాంకాంగ్‌లో ఫెంగ్‌షుయి చేశారా? లేదా అని తెలుసుకుని తమకు ఆఫర్ ఇచ్చిన ఆఫీస్‌ల్లో ఉద్యోగాలకు చేరతారు. ఆఫీస్‌ల్లో కూర్చునే స్థానం తప్పు అయినా దాని వలన ప్రమాదం జరగవచ్చని లేదా ఉద్యోగం దెబ్బతిని భవిష్యత్ నాశనం కావచ్చని భయపడతారు.

స్వస్తత పరచుట (Healing) చేయటం అనగా ఒక వ్యక్తి మరో వ్యక్తికి అనారోగ్యంగా ఉన్నపుడు ఎటువంటి మందులు లేకుండా మనిషిని ముట్టుకోకుండా స్వస్తత చేకూర్చటం. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలోని పలు పట్టణాలలో ప్రానిక్ హీలింగ్ చేసి జబ్బును నయం చేస్తున్నవారు ఉన్నారు. అదే విధంగా ఏదైనా ఒక వ్యక్తి ఫోటో తీసుకుని, ఆ ఫోటోలోని వ్యక్తి సుదూరంలో ఉన్నా కూడా స్వస్తత పరచటం జరుగుతుంది. దీనినే రీఖీ అంటారు. అదే విధంగా ఏదైనా అనారోగ్యం ఉన్న వ్యక్తి ఫోటోను కంప్యూటర్‌లో ఉంచి ఆ వ్యక్తి లోపాలను తెలిసికొనటం, ఎంత దూరంలో ఆ వ్యక్తి ఉన్నా కంప్యూటర్ ద్వారా స్వస్తత చేకూర్చటం జరుగుతున్నది. దీనికి రాష్ట్రంలో రాష్ట్ర ప్రానిక్ హీలింగ్ ఫౌండేషన్ కూడా ఉంది. పలు ప్రాంతాలలో ఈ విధానాలు ద్వారా స్వస్తత చేకూర్చటం జరుగుతున్నది. ఇదే విధంగా మన ఇంటి వాతావరణం కూడా ఎటువంటి పగలగొట్టటాలు కూడా లేకుండా స్వస్తత చేకూర్చుకుని లబ్ధి పొందవచ్చును. డ్రాయింగ్ రూం లేదా లివింగ్ రూంలలో చెట్లు లేదా ఫిష్ ఆక్వారియం ఏర్పాటు ద్వారా ఆ ఇంటికి స్వస్తత చేకూర్చటం అంటే మంచి వాతావరణం ఏర్పాటు చేసుకోవటం అవుతుంది.

ఓం

# వాస్తు శాస్త్రం

వాస్తు శాస్త్రీయమైంది. వాస్తు ఒక కళ అనటం కంటే శాస్త్రీయమైన కళగా రూపు దిద్దుకొన్నదనటం చక్కగా సరిపోతుంది. అశాస్త్రీయంగా వాస్తు రూపు ఇవ్వటం ఎంత వరకు సమంజసము అన్నది ముందుగా ఆలోచించుకోవాలి. ఋగ్వేదము నుండి, అనేక పురాణముల నుండి జ్యోతిష్య, వాస్తు శాస్త్రాలు పుట్టుకొచ్చినది. ప్రపంచంలోని వాస్తు, జ్యోతిష్య శాస్త్రాలకు భారతదేశ శాస్త్రాలకు దగ్గర పోలికలు, చక్కటి సంబంధాలు ఉన్నాయి. అనేక దేశాలలో ఉన్న వాస్తుకి, భారతీయ వాస్తు పునాది.

## భారతీయ వాస్తు శాస్త్రములో అలంకార రూపు

వాస్తు పురుష మండలం - స్టెల్లర్ సిస్టంలు, వాటి నుండి అనేక మతాలు ఉద్భవించాయి. అలాగే ప్రస్తుతం ప్రపంచంలో పేరు తెచ్చుకొంటున్న - ఫెంగ్ షూయి.. చైనా వాస్తుకి, భారతీయ వాస్తు శాస్త్రము సమాంతరముగా ఉన్నట్లు తెలియుచున్నది.

చైనా వాస్తు శాస్త్రంలో అలంకార రూపు, స్టార్ సిస్టమ్, బ్లాక్ హాట్ ఫెంగ్ సూయి, పాకాలు (కంపాస్) నాలుగు స్కూల్స్ ఉన్నాయి. చైనా శాస్త్రము వాస్తును శాస్త్రీయతతో నిండిన కళగా పేర్కొన్నారు. అందుకే, శాస్త్రీయంగా ఇంటి వాతావరణాన్ని ఎలా ఉంచుకుంటే, ఇంటికి సత్ఫలితాలను తెచ్చుకోవచ్చో... అది ప్రజలు తెలిసికొనుటకే ఈ నా చిన్న ప్రయత్నం.

గృహ నిర్మాణంలో ముఖ్యంగా సింహద్వారపు ఏర్పాటు, పడకగది, వంట ఇల్లు, బాత్‌రూమ్స్ వంటి ఏర్పాట్లు చూచుకోవాలి.

తిరిగే భూమిపై నిర్మితమై ఉన్న గృహాలు; భూమి తిరిగే సమయంలో సంభవించే ప్రకంపనాల వల్ల వాతావరణం మారుతూ ఉంటుందని ఆస్ట్రేలియా ఆర్కిటెక్ట్ ఒకరు నిరూపించారు. బ్యాలన్స్ ప్రధానము అని నిర్ధారించారు. ఇలా ప్రకంపనాలతో మారే పరిస్థితులను ఎల్లవేళలా ఒకే విధంగా బేరీజువేసి పగలగొట్టడాలు ఎన్నిసార్లు చేస్తాం? అన్నది ముఖ్యం. ఒక ఇంటి దరిదాపులో నిర్మితమయ్యే నూతన గృహాలు, ఓవర్‌బ్రిడ్జి, ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్స్ వగైరాల వల్ల ప్రకంపనాలు, గాలుల ప్రయాణాల మార్పులు చెందుతాయి. ఒక గృహంలో కొంతమంది నివసిస్తున్నారనుకుందాం. ఆ గృహములో మరికొంత మంది మనుష్యులు కొత్తగా చేరి జీవనం సాగిస్తే అప్పటి దాకా ఉన్న వాతావరణం మారుతుంది. దానికి అలవాటు పడటానకి కొంత సమయం పడుతుంది, లేదా ఇమడలేకపోవచ్చు. అలా ఒక జీవం ఒక ఇంట్లో పెరిగి దారి తప్పి మరో గృహములోనో, మరో ప్రాంతానికో మారితే పరిస్థితులు మారతాయి. అదే విధంగా

ఒక ఇంటిలో నివసించే వారిలో ఒకరు మరో ప్రాంతానికి వెళ్ళినా లేదా మరణం ప్రాప్తించినా మిగిలిన వారు ఏదో కోల్పోయిన వాతావరణం అనుభవించక తప్పదు.

అలాగే శంకుస్థాపన చేసిన గృహం - జీవం ఉన్న గృహం. అందువలన వీధి పోటు ఉన్న గృహం వెనుక గృహానికి వీధి పోటు ఉండదు. ఒక జీవం ఉన్న ఇల్లుని మార్పు చేసినందు వలన మరలా వాతావరణంలో కొంతకాలం కొత్త పరిస్థితులు ఏర్పడతాయి. ఆ వాతావరణానికి అలవాటు పడాలి. నిర్మించిన ఇల్లు వాస్తు దోషాల సాకుతో పగలగొడుతూ పోతే మానవుని శరీరంలో చెడు భాగాలు ఏర్పడితే వాటిని ఖండించినంత పొరపాటు అవుతుంది.

పూర్వ గ్రంథాలని, మతాలని పెద్దలు పూజ్యులు మధుగ కృష్ణమూర్తి శాస్త్రి తమ వాస్తు రచనలలో వాస్తు శాస్త్ర వివేకాల ద్వారా తెలియజేశారు. వివిధ మతాలు గృహంలో ఏ భాగంలో ఏ ఏ గదులు నిర్మించారో ఏయే మతాలు ఏ విధంగా విశదీకరించాయో స్పష్టం చేశారు.

మనుస్మృతిలో గ్రామాల వాస్తు గురించి వ్రాస్తూ గ్రామానికి ఏ దిక్కున స్మశాన వాటికలు, బహిర్భూములు, చెరువులు ఉండాలన్నది వివరించారు. అందుకే గృహానికి వాస్తు లేదని కొందరి వాదన. అయితే ముఖ్యంగా పూర్వకాలమును ప్రస్తుతకాలమును మనం బేరీజు వేసికోవాలి.

వివిధ మతాలలో ఏయే వృత్తుల వారు, ఏయే కులాలవారు గ్రామంలో ఏయే ప్రాంతంలో ఉండాలన్నది నిర్దేశించారు. అయితే అది ప్రస్తుతం ఆచరణకు అవకాశంలేని అంశం. వివిధ మతాలు మనువివరణ ప్రకారం గ్రామ గ్రామంలో గృహాల నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ ఉండేది. ప్రక్కగృహాలు ఆధారంగా ఒకే వారులో గృహాన్ని నిర్మించాలన్నది ప్రధానం. పూర్వం జనాభా, గృహాలకు, ఇప్పటి జనాభా గృహాలకు వ్యత్యాసం చూచుకోవాలి. పూర్వపు గృహాలలో బాత్‌రూమ్‌లు, లెట్రిన్‌లు లేవు. నేడు నిర్మాణం అవుతున్న గృహాలలో ఒకదాని వారుకు మరొకదాని వారుకు సంబంధం లేదు. ఒకరింటికి ఉత్తరంగా, ఈశాన్యంగా మరొకరి స్థలం ఎత్తును పెంచటం, ఎత్తుగా పునాది గృహాలని నిర్మించటం జరుగుతోంది. కొన్ని గృహాల ఎదురుగా నిర్మితమైతున్న భవనాలు ఆ ఇళ్ళ సింహద్వారాలకు ఎదురుగా కూడా నిర్మించబడుతున్నాయి. ఒకరు ఈశాన్యములో బావిని తవ్విస్తే ఆ ఇంటికి ఈశాన్య, తూర్పు ఉత్తరపు ఇళ్లవారు వారి ఇంటిని నైఋతిలోనో, వాయవ్యంలోనో, ఆగ్నేయంలోనో లెట్రిన్‌లను నిర్మిస్తున్నారు. దీనివలన ప్రక్క ఇంటి వారికి జరుగుతున్న అనర్థాలు ఏమిటి అన్నది అటు సిద్ధాంతులు గానీ ఇటు నిర్మించేవారు గాని ఆలోచించటం లేదు. అందుకే భోజుడి టౌన్ ప్లానింగ్‌ను ముఖ్యంగా అనుసరించవలసి ఉంటుంది. ఒకరి ఇంటిని మూతవేసే విధంగా తూర్పు, ఉత్తర, ఈశాన్యములలో నిర్మితమయ్యే పెద్ద భవనాల వలన ఆ యజమానికి ఆ దిక్కులలో నుండి వచ్చే గాలిని స్తంభింపజేయుటయే అవుతుంది గదా! అది అవతలివారిని

బాధించటవేు అవుతుంది. అలాగే చైనా వాస్తు రచనల ఆధారంగా తెలుస్తున్నదేమంటే... ఏ ఇంటి నుంచి మీకు చెడు జరుగుతున్నదో, ఆ ఇంటి నుంచి వచ్చే దోషాలను మంచివిగా మార్చుకోమంటారు.

అయితే వారు మోతాదు మించి అలా చేస్తే ఎదురింటికి చెడు జరగటమే గాక దాని ప్రభావం మీ ఇంటికి కూడా పడుతుందని పేర్కొన్నారు. ఉత్తర, తూర్పు దిక్కులలో పెద్ద నిర్మాణాలు చేపట్టేవారి గృహాల కంటే పడమర, దక్షిణ, నైఋతి భాగాలలోని గృహ స్థలాలు, పునాదులు, గృహాలు పల్లం అయినపుడు సంభవించే చెడు కూడా మన వేదాలలో తెలియ జేస్తున్నారు. అలాగే చైనా రచనలు సహితం కొన్ని వైపుల ఇంటికి రక్షణగా పెద్ద గృహాలు అవసరమని స్పష్టం చేశాయి. ఇవన్నీ సిద్ధాంతులు పారు పట్టడంతో దోషాలు తొలగిపోతాయని భావిస్తారు.

పారు పట్టడంతో తమ ఇల్లు సిద్ధాంత ప్రకారం నిర్మించుకున్నామని భావిస్తుండటం జరుగుతుంది.

ఒక్కసారి మన శాస్త్ర ప్రకారం ఏఏ దిక్కుల నుంచి ఏ రకమైన గాలులు వస్తాయో ఆలోచిద్దాం.

తూర్పున మధురమైన గాలులు - దాహం పుట్టిస్తాయి. కఫ - పైత్యాలను, నీటి సంబంధిత రోగములను, వాత రోగములను ఎక్కువ చేస్తుంది.

ఈశాన్యం నుంచి మధురమైన మనోహరమైన గాలులు వీస్తాయి. ఈ గాలులు - జలుబు, దగ్గు, కట్టెలా మనిషి తయారవటం, వణుకు వంటి రుగ్మతలను కలుగజేస్తాయి. నేత్రరోగాలు సోకుతాయి. చర్మం పగులుతుంది. ఆకలి మితిమీరుతుంది.

ఉత్తరం నుంచి సాధు స్వభావ గాలులు - చల్లగా ఉండి శీతలం కలుగజేస్తాయి. నరాలకు బలం కలుగుతుంది.

వాయువ్య గాలుల వలన - ఒంటికి నీరు చేరుతుంది. తాపం, దాహం పుడుతుంది. కఫం, పైత్యం కలుగుతుంది.

పశ్చిమ గాలులు - వేడిని కలిగిస్తాయి.

నైఋతి గాలులు - మేహ, తాపములను కలిగిస్తాయి. సర్వ రోగాలకు కారణ మవుతాయి.

దక్షిణ గాలులు వాత, పిత్త, కఫ రోగాలను తొలగిస్తాయి.

ఆగ్నేయ గాలులు - జిగటగానూ, వేడిగానూ ఉండి; నేత్రాలకు మంచిని చేస్తాయి.

పంచభూతాలలో వాయువు ఒకటి. చైనా శాస్త్రం "ఫెంగ్" అనగా గాలి, "షూయి" అనగా నీరు అని అర్థం. నీరు పంచ భూతాలలో ఒకటి.

" ఈ గాలులు ప్రభావం వాస్తుపై ఉంద" ని అనటంలో సందేహం లేదు గాలి, కాంతి, భూమి, శక్తి వీటిని ప్రధానంగా తీసికోవాలి. గాలులలో కొన్ని చెడు చేస్తాయి. ఒక వైపు గాలి ఒంటికి చెడు చేస్తే ..... మరొక దిక్కు నుంచి వచ్చే గాలి మంచి చేస్తుంది. అందుకే "అన్ని వైపుల నుండి గాలి గృహంలలోకి రావాల" ని మన శాస్త్రం చెబుతుంది. అలాగే "సూర్యకాంతి, చంద్రకాంతి కూడా అవసరమైనంత వఱకు గృహంలోకి రావాల" ని వేదాలు, ఉపనిషత్తుల ద్వారా మన పూర్వీకులు పంచభూతాల జ్ఞానాన్ని మనకు అందించారు.

## గాలుల ప్రయాణం

ఊరు బయటి ప్రదేశాలలోని గాలులు ఎటువంటి ఆటంకము లేకుండా వీస్తుంటాయి. ఒక్కొక్క ప్రదేశంలో శబ్దం కూడా వస్తుంది. అలా ప్రయాణం చేసే గాలులు గ్రామాలు, పట్టణాలలోని గృహాల మీదగా వివిధ రకాలుగా ప్రయాణం సాగిస్తాయి. గృహాల సముదాయాలు గాలి వేగానికి బ్రేక్‌గా భావించాలి. పై అంతస్తు మీద హాయిగా గాలి ఉందని వెళతే తెల్లవారు జామున శరీరానికి కొంత నిస్సత్తువ ఏర్పడటం సహజం. అదే కింద నేల మీద పయనిస్తే గాలి ఒత్తిడి అంత ఉండదు. దీంతో అవసరమైనంత గాలి రాదు. ఎండ అవసరమే అయినా ఎక్కువ ఎండను మానవుని శరీరం ముఖ్యంగా నేత్రాలు తట్టుకోలేవు. గాలి కూడా అంతే. గ్రామాలలోని ఇళ్ల మధ్యకి వచ్చిన గాలి వేగం తగ్గినా, ఒక రహదారి ఉంటే ఆ దారిలోకి గాలి ఎక్కువగా చొరబడుతుంది. ఒక లారీ మామూలు రహదారుల కంటే ట్రంకు రోడ్డు మీద అధిక వేగంగా వెళుతుంది. వాహనాన్ని నడిపేటపుడు హైవే మీద స్పీడుగా తోలాలని పిస్తుంది.

అలాగే రహదారిపైకి గాలులు ప్రవేశించటంతో అవి ఉరకలు వేస్తాయి. రహదారి వెడల్పు, పొడవును బట్టి కర్కశంగా మారి గాలులు ఆ రహదారికి ఎదురుగా ఉండే ఇంటికి తగిలి ఆగిపోతాయి. అలా కర్కశంగా వచ్చే గాలులు తగిలితే ఆ ఇంటికి చేటు కలుగుతుంది. దీనినే "వీధిపోటు దోషము"ంటారు. ఏ దిక్కు వీధి అయినా చెడు ఫలితమే వస్తుంది. "రోడ్‌కు ఎదురుగా ఉండే ఇంటికి మధ్యలో మరో రహదారి అడ్డంగా ఉంటే వీధి పోటు ఉండదు" అనుకోవటం పొరపాటు. అయితే ఆ రోడ్ పొడవు, వెడల్పును బట్టి ఫలితం తీవ్రత ఉంటుంది. మన వాస్త్రం మరియూ చైనాశాస్త్రం ద్వారా వీధి పోటు చాలా చెడు ఫలితాలను ఇస్తుందని తెలుస్తోంది.

మన శాస్త్రం ప్రకారం గాలి, నీరు, భూమి, ఆకాశం, అగ్ని పంచభూతాలు అవుతాయి. "ఆకాశం నుంచి గాలి ఉద్భవిస్తుంది. గాలి నుంచి అగ్ని, అగ్ని నుంచి

నీరు, నీటి నుంచి భూమి ఉద్భవిస్తాయి" ని పేర్కొన్నారు. కాగా చైనా శాస్త్రములో పంచ భూతాలను ఉషింగ్‌గా పిలిచారు. వారు పంచభూతాలను ఒక చక్రంగా పరిగణిస్తారు. వాటిని లోహం - నీరు - వృక్షం - అగ్ని - భూమిగా పేర్కొన్నారు. లోహం నుంచి నీరు ఉద్భవిస్తుందని, నీటి నుంచి వృక్షం ఉద్భవిస్తుందని చెబుతారు. చెట్టులో కొయ్య ఉంటుంది. దీని వలన అగ్ని పుడుతుంది., అగ్ని వలన భూమి ఉద్భవిస్తుంది. చైనా, భారత శాస్త్రములలో నీరు, అగ్ని, భూమి ఉన్నాయి. వృక్షం, లోహం చైనీయుల పంచ భూతాలలో మాత్రమే ఉన్నాయి. ఒక విధంగా ఆలోచిస్తే ఆకాశాన్ని లోహంగానూ, గాలిని చెట్టుగానూ పోల్చుకోవచ్చును. పంచభూతాల శక్తిని ఏ విధంగా వినియోగించుకొని ఇంటికి మంచి చేకూర్చుకోవాలనేది ముఖ్యం.

## భూమి నివాస యోగ్యత

ప్రతి పంచభూతానికి తనదైన ప్రత్యేకత ఉంటుంది. అన్ని పంచభూతాలకు స్పర్శ, శబ్దం, రూపములు ఉంటాయి. వాయువు కనిపించదు. అయితే స్పర్శ వలన తెలుస్తుంది. గాలి ఎక్కువగా వీచే సందర్భంలో శబ్దం వస్తుంది. రూపం తెలియదు. అయితే వాయువు గుణాలు తెలుస్తున్నాయి. అదే విధంగా పంచ భూతాలన్నింటికీ స్పర్శ, శబ్దం, రూపములతో పాటుగా గుణ, గణాలను అర్థం చేసికోవాలి. భూమి ఇల్లు వేసికోటానికి అనుకూలంగా ఉందా లేదా అనే విషయం పలు విధాలుగా తెలిసికోవచ్చు.

**శబ్దం :** మన చెవిని భూమిపై ఉంచినపుడు భూమిలోపలి నీటి శబ్దమును తెలిసికోవచ్చు. అలా శబ్దం వచ్చినపుడు భూగర్భంలో నీరు పైనే ఉన్నదని, ఆ ప్రాంతం నివాసానికి పనికిరాదని గమనించాలి.

ఒక చదరపు గజం మట్టిని తీసి ప్రక్కన ఉంచి, కొంత సమయం తరువాత ఆ గుంటను అదే మట్టితో పూడ్చాలి. ఈ సందర్భంలో మట్టి మిగిలితే.. అది జీవం ఉన్న స్థలంగా పరిగణించాలని సిద్ధాంతం చెబుతోంది. కొన్ని ప్రాంతాలలో తీసిన మట్టి అంతా వేసినా గుంట నిండదు. అటువంటి సందర్భాలలో ఆ ప్రాంతాన్ని జీవం లేనిదిగా గమనించాలి. ఆ ప్రాంతం నివాసానికి అనుకూలం కాదు.

నాలుగు ప్రమిదలలో నూనె సమంగా పోసి స్థలానికి నలుదిక్కులా వెలిగించాలి. ఏదిక్కున ఉన్న ప్రమిద అన్నిటికంటే ఎక్కువ సమయం వెలుగుతుందో అది శ్రేష్ఠమైన భూమిగా పూర్వీకులు భావించేవారు. అదే విధంగా నానబెట్టిన సెనగలను చల్లి, 24 గంటల తరువాత పరిశీలించాలి.

ముందుగా, బలంగా మొలకరావటాన్ని బట్టి భూమి శ్రేష్ఠతను నిర్ణయించాలి. ఏవైపు ముందుగా మొలక వస్తుందో అది ఉత్తమ భూమిగా భావించాలి. మన ప్రక్క స్థలాలు ఎత్తు పల్లాలను కూడా పరిశీలించాలి. మట్టి వాసన, రుచిని కూడా పరిగణించాలి. దుర్వాసన రుచికరంగా మట్టిలేకపోవటం

భూమి నాసితనాన్ని చెబుతున్నట్లు పరిగణించాలి.

కొండలు, చరియలు, గృహ సముదాయం ఉన్న ప్రదేశములో ఇల్లు నిర్మిస్తే.. ఇంటి వాతావరణం దెబ్బతింటుంది అనే విషయమును పరిశీలించాలి. బావి, బోరింగ్‌ల నీటి రుచిని పరిశీలించాలి. ఆకాశం నుంచి వచ్చే సూర్యకాంతి, చంద్రకాంతి తగినంతగా వస్తున్నదా? లేదా అని గమనించాలి. కొన్ని ఇళ్లకు అటువంటి అవకాశం లభించదు. ఆ పరిస్థితులలో లైట్, క్రిస్టల్ బాల్‌ల ఆధారంగా వెలుగు నింపుకోవాలి.

గాలిలో తేమ ఉంటుంది. అదే నీరు, దానినే డబ్బును ఇచ్చేదిగా పరిగణించాలి. పూర్వకాలం గృహాలలో పంచ పాళను గర్భం అనగా రెండవ గదిలో చూపుడు అద్దం, బీరువాలను ఏర్పాటు చేసేవారు. అద్దం బయట ప్రాంతం గాలిని, గాలిలోని తేమను ఆకర్షిస్తుంది. అందువలన ఆ ఇంటికి మంచి జరుగుతుంది. కాంతిని కూడా పెంచుతుంది. ఇంటిలోకి ప్రవేశించే గాలికి అద్దం తగిలితే పరవశిస్తాయి. అది గృహానికి మంచి చేసే గాలిగా మారుతుంది. బీమ్స్, పిల్లర్స్‌కు తగిలిన గాలి కర్కశంగా మారుతుంది. ఇంటికి చెడు చేస్తుంది. అలాగే గాలి సంగీతానికి పరవశిస్తుంది. టి.వి., రేడియో తరంగాలకు గాలి పరవశమవుతుంది. రెండింటి ద్వారా వచ్చే శ్రవణ నాదాలు ప్రతి ఇంటా ఉండదగినవి.

అదే విధంగా సంగీతం తదితర లయబద్ధమైన శబ్దాల వలన గాలిలో మంచి వాతావరణం ఏర్పడుతుంది. గాలి తగ్గినపుడు ఇంటిలోని గోడలకు ఫ్యాన్‌లు బిగించటం ద్వారా ఆ గదిలో, ఇంటిలలో శక్తిని పెంచుకోవచ్చును.

భూమి శుద్ధి: గృహము నిర్మించే స్థలాన్ని తొలుత శుద్ధి చేయాలి. 5నుంచి 7 అడుగు లోతున మట్టి తీసి జల్లించి మరలా నింపాలి. పాత మట్టిని తవ్వి, కొంతమంది కొత్త మట్టితో నింపుతారు.ఒక ఆవును, దూడను ఆ స్తలంలో 48 గంటల పాటు ఉంచితే అవి పోసే పంచితం, పేడ వలన వాతావరణం బాగుపడుతుంది. అది శుద్ధి అయినట్లుగా పరిగణించాలి.

గృహశుద్ధి : కొత్త ఇంటిలో కొంతమంది గుమ్మడి కాయను తెప్పి వేలాడతీస్తున్నారు. మరి కొంతమంది ఆవును ఇంటిలో తిప్పి శుద్ధి జరిగిందని సంతోషిస్తున్నారు. ఆవును, దూడను కనీసం ఒక రోజు అయినా ఇంటిలో ఉంచాలి. అప్పుడు మాత్రమే ఆశించిన ఫలితం లభిస్తుంది. ఆవు పంచితం, పేడ యాంటి బయాటిక్‌గా పనిచేస్తుందని పలు శాస్త్ర పరిశోధనలు స్పష్టం చేశాయి. ఆవు, దూడలను ఇంటిలో ఉంచటం ద్వారా గృహ శుద్ధి సంపూర్ణంగా జరిగినట్లవుతుంది.

సెమిట్రీ ప్రధానమే వాస్తు! నిర్మించుకొనే సమయమే జాగరూకతకి జీవం!

## వాస్తు సూక్తులు

★ సింహద్వారానికి ఎదురుగా మెట్లు దురదృష్టాన్ని పెంచుతాయి. దీనికి విరుగుడుగా తొలి లాండింగ్ గోడకు అద్దం ఏర్పాటు చేయాలి.

★ సింహద్వారానికి ఎదురుగా లెట్రిన్ తలుపు ఉండ తగదు. అది వెనక్కు పంపిస్తుంది.

★ సింహ ద్వారానికి ఎదురుగా వంటగది తలుపు ఉంటే... ఆ ఇంటికి తిండి ఖర్చు పెరుగుతుంది.

★ సింహద్వారానికి ఎదరుగా బెడ్‌రూమ్ తలుపును ఏర్పాటు చేయుట వలన ఎక్కువ భాగం పడకగది కైంకర్యం చేయాలి విరుగుడుగా మధ్యలో తెరను ఏర్పాటు చేయాలి.

★ సింహద్వారం ఎదురింటి ద్వారమునకు ఎదురుగా ఉండకూడదు. ఈ పరిస్థితికి విరుగుడుగా క్రిస్టల్ బాల్ మధ్యలో ఏర్పాటు చేయాలి లేదా కుంభాకార కటకం (కాన్‌వెక్స్ మిర్రర్)ను ఏర్పాటు చేసికోవాలి.

★ ఇంటికి దర్వాజాలు, కిటికీలు 1:3 నిష్పత్తిలో ఉండటం మంచిది. కిటికీలు, తలుపులు సరిసంఖ్యలో ఉండాలి. సున్నా రాకూడదు. (ఉదా: 10, 20, 40, 50 ఇలా రాకూడదు.)

★ కిటికీ తలుపులు బయటకు తెరిచేట్లుగా ఏర్పాటు చేయుట పిల్లల భవిష్యత్‌కు మంచిది.

★ బీమ్స్ క్రింద కూర్చోవటం, పయనించటం, అనారోగ్యం కలిగిస్తుంది. నివారణకు రెండు మురళి గానలు (ఫ్లూట్స్) లేదా రెండు క్రిస్టల్ బాల్స్‌ను ఏర్పాటు చేయాలి.

★ గృహం మొత్తం ఒకే ఎత్తులో ఉండి నీరు ఈశాన్యము వైపుకు పయనించేటట్లుగా చూడాలి.

★ నైఋతి, దక్షిణం, పడమరల వైపున ఎత్తుగానూ, తూర్పు, ఉత్తరం, ఈశాన్యముల వైపున పల్లముగానూ ఎత్తుపల్లములను ఏర్పాటు చేసికొనుట మంచిది కాదు. ఇల్లు రెండు లెవిల్సుగా మంచిది కాదు.

★ ఉత్తర సింహద్వారము పైన కనకదుర్గమ్మ ఫోటోను ఏర్పాటు చేసికొనుట మంచిది.

★ తూర్పు సింహద్వారం మీద శయనించే విష్ణుమూర్తి చిత్రమును ఏర్పాటు చేయటం మంచిది.

★ దక్షిణ సింహద్వారపు ఇంటికి దక్షిణం వైపు దక్షిణామూర్తి ఫోటోను ఏర్పాటు చేయాలి.

★ ఈశాన్య సింహద్వారమును చూడాలని ఇంటిని ఈశాన్యమునకు తిప్పటం మంచిదికాదు. ఇల్లు తిప్పటం వలన సిమెట్రీ పెరిగి ఈస్థటిక్ ఇన్ బాలెన్స్ ఏర్పడుంది. స్థలం పశ్చిమ నైఋతి, ఉత్తర వాయవ్యం, దక్షిణ ఆగ్నేయం పెరగటం వలన చెడు ఫలితాలు వస్తాయి.

★ కట్టిన ఇంటిని వాస్తు పేరుతో పగలగొట్టవద్దు. మామూలుగా ప్రసవించే మహిళకు, ఆపరేషన్ ద్వారా ప్రసవించే మహిళకు తేడా ఏవిధంగా ఉంటుందో అదే విధంగా ఆ ఇల్లు కూడా ఆపరేషన్ చేసిన అనంతరము ఆ స్త్రీ రీతిగా మారుతుంది.

★ పడమర, వాయవ్య, ఉత్తరం, తూర్పు, ఈశాన్య గదులలో ఎరుపు బల్బులు, ఎరుపు పెయింట్ వాడకండి. ఇంటి గర్భంలో ఎర్రటి బల్బ్, ఎర్రటి తివాచి సైతం నిషేధం.

★ ఒక గోడకు లేదా ఒకే వరుసగా మూడు తలుపులు ఉండరాదు.

ఈ పరిస్థితులలో ఒక తలుపుకు క్రిస్టల్ బాల్‌ను ఏర్పాటు చేయాలి. ఒక గోడకు మూడు తలుపులు ఉంటే నాలుగుగా కనిపించే విధంగా ఒక వాల్ డెకేరేటర్ (తలుపు) ఏర్పాటు చేయాలి.

★ ఏ తలుపు ఎదురుగా అయినా కాండము ఉన్న చెట్టు లేదా బావి ఏర్పాటు మంచిది కాదు.

★ ఇంటి మూల మొత్త బావిని కొట్టకుండా ఉండాలి.

★ తూర్పు గోడ టి.వి. కుటుంబానికి మేలు చేస్తుంది.

★ ఉత్తరపు గోడకు టి.వి. పిల్లలకు మంచి చేస్తుంది.

★ దక్షిణపు గోడకు టి.వి. పేరు ప్రతిష్ఠలను వృద్ధి లోకి తెస్తుంది.

★ ఈశాన్యం గోడకు టి.వి. నాలెడ్జ్‌ని పెంచుతుంది. మంచి ఆలోచనా పరిధిని పెంచుతుంది.

★ వాయవ్య గోడకు టి.వి. ప్రయాణాలను పెంచుతుంది. విదేశీయాన అవకాశం ఉంటుంది.

★ నైఋతి గోడకు టి.వి. శుభకార్యాలను ప్రోత్సహిస్తుంది.

★ ఆగ్నేయ గోడకు టి.వి. ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తుంది.

★ పడకగదిలో మంచాల ఏర్పాటు కూడా పై స్థానాలను బట్టి ప్రభావం చూపుతుంది.

★ డ్రాయింగ్ రూమ్ కంటే పడకగది పెద్దది అయితే పెద్దపిల్ల వానిపైన చెడు ప్రభావం పడుతుంది.

★ దంపతులు శయనించే మంచం అద్దంలో కనిపించకుండా జాగ్రత్త

వహించండి. స్పర్థలు నివారించవచ్చు.

★ ఇంటి ముందు సింహద్వారం ఉన్నట్లే వెనుక భాగములో మరో తలుపు తప్పక ఉండాలి.

★ బెడ్‌రూమ్‌లోని మంచాలు గోడలకు ఆనకుండా చూచుకోవాలి. మంచాల చుట్టూ ఖాళీ ఉంచడం మంచిది.

★ ఆఫీస్‌లో టేబుల్, కుర్చీల ఏర్పాటు ఏదైనా ఒక మూలకు ఉంచి తలుపు కనిపించే రీతిలో ఏర్పాటు చేయటం మంచిది. కుర్చీ వెనుక కిటికీ తలుపు లేకుండా చూచుకోవాలి. గోడ ఉంటే చాల మంచిది.

★ ఆఫీస్‌లో కుర్చీ, టేబుల్ లేదా పడక గదిలో మంచాలుతలుపుకు ఎదురుగా రాకుండా చూచుకోవాలి. దోష నివారణకు స్క్రీన్ ఏర్పాటు చేసికోవాలి.

★ గృహానికి ఎటాచ్‌డ్ బాత్‌రూం ఏ దిశలో ఉన్నా ఎనర్జీ తగ్గిస్తుంది.

★ సింహద్వారం లేదా ఏ గది తలుపు అయినా గోడవైపుకు తెరిచే ఏర్పాటు చేయటం మంచిది. ప్రవేశం విశాల భాగంలోకి ఉండాలి. లేదా వృద్ధి అవకాశాలను తగ్గిస్తుంది.

★ వ్యాపార స్థలంలో నగదు, రికార్డ్‌లు, పెట్టెలను ఆగ్నేయం లేదా వాయువ్యంలో ఉంచండి.

★ గృహంలో భయంకర వాతావరణం కల ఫోటోలు తగదు. క్రూర జంతువుల ఫోటోలు గల వాల్ డెకరేటర్స్ మంచిది కాదు. క్రూర జంతువుల ఫోటోలూ మంచి చేయవు.

★ ఇంటి మధ్యలో లెట్రిన్, బాత్‌రూమ్, వంటగది, బోరింగ్ ఉండటం మంచిది కాదు. ఒక వేళ ఉండక తప్పని పరిస్థితి ఏర్పడితే తలుపు నిండా అద్దమును ఏర్పాటు చేయాలి.

★ మెట్ల క్రింద లెట్రిన్ స్త్రీలకు అనారోగ్యమును కలుగజేస్తుంది.

★ గృహంలో నీరు ఈశాన్యం, ఉత్తరం లేదా తూర్పు వైపుకు పారేట్లు చూచుకోవాలి.

★ గృహ ఆవరణలో దక్షిణం, ఆగ్నేయాలలో ఎక్కువ స్థలం ఉండకూడదు.

★ **నివారణ** - స్క్రీట్ వాల్ ఏర్పాటు లేదా లక్ష్మీ తులసి, కృష్ణ తులసి కలిపిన తులసికోటను నిర్మించుకోవాలి.

★ వంటగది వెంబడి లెట్రిన్ మంచిది కాదు.

★ సింహద్వారం ఎదురుగా చెట్లు, ఎలక్ట్రికల్ పోల్, టెలిఫోన్ పోల్ లేదా ఎదురింటి మొత్త ఉండకూడదు.

★ **నివారణ** - కాన్‌వెక్స్ లేదా ఆరుకోణాల అద్దమును ఏర్పాటు చేయండి.

- ★ ఇంటికి తూర్పు, ఈశాన్య, ఉత్తర దిశల వైపున్న గృహాలకంటే మీ ఇల్లు ఎత్తుగా ఉండాలి. పడమర, దక్షిణ, నైఋతి దిశల వైపున ఎత్తు గృహాలు మంచిది.
- ★ గృహ ఆవరణలో గాని, గృహములో గాని కాక్టస్ ముళ్ళచెట్లు ఉండకూడదు. గేట్ బయట ఉండటం మంచిది.
- ★ సింహద్వారం, కాంపౌండ్ గేట్‌ల మధ్యలోని నడిచే దారి సింహద్వారం కంటే వెడల్పుగా ఉండాలి.
- ★ ఈశాన్యం, వాయువ్య దిశలను తెరిపిగా ఉంచండి.
- ★ నలుచదరం లేదా రెక్టాంగిల్ స్థలములను నిర్మాణానికి ఎంచుకోండి. ఇల్లు అలానే నిర్మించుకోండి.

**ఇప్పటి సమయం ఆలోచించండి.**
**గతం గతః మర్చిపాండి.**

# ఫెంగ్ షూయీ

పంచభూతములను పరిగణనలోకి తీసుకొని ఇన్ (-స్త్రీ) యాంగ్ (పురుషుడు) కలయిక విశ్వమని **"ఫెంగ్ షూయీ"** మూల సూత్రం. అలాగ ఇన్ - యాంగ్ బ్యాలన్సు (సిమిట్రీ) ప్రధానమంటారు. **"ఫెంగ్ షూయీ"** లో వారు కొన్ని చిట్కాలు చెబుతారు. **"ఫెంగ్ షూయీ"** లో 'చీ' ప్రధానంగా చూస్తారు. చైనీయులు 'చీ' అనే పదం జపనీయులు 'కీ' అంటారు. మన దేశంలో దాని భావం 'ప్రాణ'. అంటే జీవ శ్వాశ, నిశ్వాశలు ఉన్న వాతావరణం పెంపొందించాలి. వారు మంచి 'చీ' అంటే మంచి ఎనర్జీ అని చెడు 'చీ' అంటే చెడు ఎనర్జీగా తీసుకోవాలి. ఈ 'చీ' సమమయినదిగా ఉండాలంటారు. అందుకు చైనీయులు గృహంలో లేదా రూములో కోణాలున్న పిల్లర్స్, బీములు మరియు పొడుగు కారిడార్లు మంచివి కాదంటారు. పొడుగు కారిడార్లలో 'చీ' వేగంగా ప్రవహిస్తుందంటారు. కోణాలున్న బీములు, పిల్లర్స్, అలమారలోని చెక్కలు విషవాయువులను సృష్టిస్తుందంటారు.

అద్దాలు తలుపులు లేని అలమర




పై చిత్రంలో లాగా మూలన్నున పిల్లర్స్ కోణాలనుంచి విషవాయువులు ఉద్భవించి రూములో చెడు 'చీ' ఏర్పడుతుంది.



పై చిత్రంలో రూములో బీము నుండి కూడా విషవాయువుల ప్రభావం ఉంటుంది. వీటివల్ల అనారోగ్యం, తలనొప్పులు కలిగించటం, వారు ఆశించే పనులకు ఆటంకం ఏర్పడటం జరుగుతుంది. వంటగదిలో స్టౌవ్‌పై బీములున్నట్లయితే ఆర్థిక నష్టాలు చవి చూడాలని అంటారు. ఇరువురు నిద్రించే లేదా కూర్చొనే ప్రాంతంలో బీము ఉన్న యెడల ఇరువురి మధ్య విభేదాలు ఏర్పడతాయి. ఇంటి మధ్యలో లేదా డ్రాయింగ్ రూములో పెద్ద బీము వల్ల ఆర్థిక ఇబ్బందులు, గుండెపై చెడు ప్రభావం ఏర్పడుతుంది. ఇటువంటి వాటికి వారు చిట్కాలు చెబుతారు.




పై విధంగా రెండు ఎరుపు రిబ్బన్లు కట్టిన మురళిలు ఏర్పాటు చేస్తే చెడు పోయిందంటారు.




ఎరుపురంగు కుచ్చులు బీము క్రింద కోణాకి ఏర్పాటు చేయాలంటారు. అలాగే గోడదాటి ముందుకు వచ్చిన పిల్లర్స్ కోణాల ముందు చెట్టు ఏర్పాటు లేదా ఆకు పచ్చని ప్లాస్టిక్ లేదా పేపర్ క్రీపర్ ఏర్పాటు ద్వారా చెడు ప్రభావం తగ్గించుకోవాలి.



పై విధం క్రీపర్ ఏర్పాటు చేయాలి.

నాలుగు వైపులా కోణాలున్న పిల్లర్ గృహంలో గానీ ఆఫీసులో గాని ఉన్నట్లయితే నిండుగా చూపుడు అద్దాలు ఏర్పాటు చేయుట మంచిది. గుండ్రని బీము నుండి చెడు ఉండదు.




గదిలోగానీ, ఇంటిలో గానీ, ఏమూల అయినా పై విధంగా కోత ఉన్నట్లయితే పై విధంగా అద్దాల ఏర్పాటు ద్వారా దోషాన్ని తగ్గించుకోవాలి.

గృహం లోపల ఏ ప్రాంతంలో మెట్లు నిర్మించినా **ఫెంగ్ షూయీ** ప్రకారం చెడు ప్రభావం ఉంటుంది. ఒక అంతస్తు నుంచి, పై అంతస్తుకి వెళ్ళే మెట్లు 'చీ' (ప్రాణ) ప్రవాహంగా భావించాలి. అందువల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కువ వంకరులున్న (స్పైయరల్) మెట్లు చెడు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల స్పైయరల్ వద్దంటారు. అట్లాగే ఇంటి నడి భాగాన ఏర్పాటు తగదు. మెట్లకి ఒక ఒంపు మాత్రం తప్పక వుండాలి. మెట్లు నేరుగా ఏర్పాటు మంచిది కాదు. మెట్ల క్రింద భాగాన నివశించే ప్రాంతం లేదా వంటగది ఏర్పాటు చేయకూడదు. అలా ఉన్నట్లయితే మెట్ల క్రింద క్రీపర్ లేదా చెట్ల ఏర్పాటు ద్వారా చెడు తొలగించుకోవాలి. మెట్లు వెడల్పుగా ఉండాలి. సింహద్వారం లేదా ఏగదికయినా తలుపు ఎదురుగా మెట్లు ఉండకూడదు.

పడకగది - ఆఫీసు రూములలో మంచాలు, కుర్చీ, టేబుల్‌కి కూడా **"ఫెంగ్ షూయీ"** మార్గదర్శక సూత్రాలను సూచిస్తుంది.



ద్వారం ఎదురుగా మంచంగాని, ఆఫీసులో కుర్చీ, టేబుల్ ఉండకూడదు. పడుకొనే మనిషికి తలుపు కనిపిస్తుండాలి.



పై విధంగా మంచంపై పడుకొన్న వారికి తలుపు కనిపించాలి.

రెండవ నెంబరు ఉన్న మంచం ఏర్పాటుకు తలుపు కన్పించనందున ఎదురు గోడకి అద్దం ఏర్పాటు ద్వారా తలుపు కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. ఇలాగే వంట చేసే వారికి ఆఫీసులో కూర్చొనే వారికి తలుపు కనిపించాలి. అలా లేని యెడల అద్దం ఏర్పాటు ద్వారా తలుపు కనిపించే ఏర్పాటు చేసుకోవాలి.







ఒకటవ నెంబరులో లాగా గదిలో బాత్‌రూం ఏర్పాటు మంచిది కాదు రెండవ నెంబరులో లాగా ఒక ప్రక్క మొత్తం బాత్‌రూం ఏర్పాటు మంచిది. పడక గదిలో మంచాలు అద్దంలో కన్పించకుండా చూచుకోవాలి. లేదా స్పర్థలు ఏర్పడతాయి. అలాగే తలుపుకి ఎదురుగా గోడ ఏర్పాటు ఉన్నట్లయితే ఆ గోడ ఎక్కువ దూరం లేనట్లయితే అద్దం ఏర్పాటు మంచిది.

ఏ గదిలోనయినా రెండు గోడల కలిసే మూల ప్రాంతంలో చెడు ఎనర్జీ నిలబడిపోతుంది. ఆ ప్రాంతంలోన కప్ బోర్డు పర్నీచర్ లేనట్లయితే ఆ ప్రాంతాలలో ఒక కుండీలో చెట్లు ఏర్పాటు ద్వారా చెడు ఎనర్జీని తొలగించుకోవచ్చును. మంచాలు బాత్‌రూం తలుపు లేదా బెడ్ రూం తలుపుకు ఎదురుగా ఉండకూడదు. ఒక వేళ తప్పని పరిస్థితి అయితే తలుపుకి మంచాల మధ్య స్క్రీన్ గాని ఒక క్రిష్టల్ బాల్ ఏర్పాటు చేసుకోవాలి.

పై విధంగా ఏర్పాటు చేయాలి.







ఇది మంచి ఏర్పాటు





ఆఫీసులో మేనేజర్ రూ[illegible]ంగ్ పైవిధంగా ఉండాలంటారు "ఫెంగ్ షూయియా" మాస్టర్స్. ఏ ఆఫీసులకు [illegible] ప్రధాన ద్వారానికి దూరంగా మేనేజర్ రూం ఉండాలి. అలాగే ఆ రూమ్‌లో తలుపుకి దూరంగా ఒక మూల కుర్చీ, టేబుల్ ఉండాలి. ఇలా ఉంటే కమాండింగ్ ఉంటుందని, ఆ ఆఫీసు భవితవ్యం బాగా ఉంటుందన్నది వారి నమ్మకం.

ఒక స్థలంలో ఇల్లు నిర్మించేందుకు కొన్ని సలహాలు చెబుతారు.




స్థలంలో 1వ నెంబరు స్థలంలో లాగా బాగా ఇల్లు నిర్మించాలంటారు. 2వ విధంగా ఇల్లు బ్యాలన్సు లేదంటారు. దానికి రెమిడీగా వెనుక ఒక మూల లైట్ ద్వారా బ్యాలన్సు చేయవచ్చు.

ఉత్తరం, తూర్పు ప్రధాన ద్వారం ఉన్న గృహాలకి రోడ్డు వైపు ఇంటి ముందు భాగం ఎక్కువ స్థలం లేట్లయితే ఒక ఫౌంటెన్ ఏర్పాటు చేయ మంటారు. అయితే ఇది సింహ ద్వారం ఎదురుగా ఉండరాదు. సింహ ద్వారం నుంచి ప్రహరిగోడ

వరకు నడిచే దానికి ఏర్పాటు చేసుకొనే సిమెంటు లేదా రాళ్ళతో ఏర్పాటు దారి సింహద్వారం కంటే వెడల్పుగా ఉండాలంటారు. ఏ దిక్కులోనైనా రోడ్డు పోటు మంచిది కాదంటారు. ఇల్లు కట్టే ఏ స్థలమైనా చతురస్రము లేదా దీర్ఘ చతురస్రము మంచిదంటారు.

గృహంలో నడిచే నేల అయినా పైన స్లాబ్ అయినా ఒకే ఎత్తులో ఉండాలి. రెండు భాగాలు, మూడు బాగాలుగా ఎత్తు పల్లాలు మంచిది కాదు. చెడు 'చీ' ని మంచి 'చీ'గా మార్చుకొనేందుకు క్రిష్టల్ బాల్స్ కాన్‌వెక్స్ మిర్రర్స్ విండ్ చైన్స్ గాలిమరలు, అద్దాలు, లైట్లు ఏర్పాటు ద్వారా మంచి వాతావరణం ఏర్పాటు చేయవచ్చంటారు.

ఉదాహరణకి సింహద్వారం ఎదురుగా మెట్లు ఉన్నట్లయితే చెడు ఫలితాలుంటాయి. మధ్యలో విండ్‌చైన్ లేదా క్రిష్టల్ బాల్ ఏర్పాటు చేయటం మంచిది.

## ఇల్లు - ఆరోగ్యం

ఇల్లు అందులో నిర్మించిన పరికరాలకి మానవుని శరీరానికి సంబంధాలుంటాయన్నది **"ఫెంగ్ షూయీ"** సూత్రాలో ఒకటి.

**"ఫెంగ్ షూయీ"** లోని 'బ్లాక్ హాట్' ప్రకారం సింహద్వారం నోరుగా వర్ణించారు. ఇంటి తలుపులు కిటికీలలో ఒకటి మూత పడిన, ఆటంకాలేర్పడిన ఆ ఇంట్లో నివశించేవారు మలబద్దానికి గురవుతారు. ఒక కిటికి తలుపు విరిగి పోయి ఉన్నట్లయితే కళ్ళు, చెవులు లేదా ముక్కుకి సంబంధించిన రోగాలు వస్తాయి.

నీటి కుళాయిలు, గ్యాస్ మరియు విద్యుత్ పరికరాలు యజమాని సర్క్యులేషన్ మరియు తరుగుదలకి సంబంధించినవిగా తీసుకోవాలి. గ్యాస్ లీకేజీ, దెబ్బతిన్న విద్యుత్ ఫ్లూక్ ఇంటి వాతావరణాన్ని మారుస్తుంది. తద్వారా నివశించేవార్ల సుఖం దెబ్బ తింటుంది. క్షేమంగా ఉండే వాతావరణం దెబ్బతింటుంది. దాని వల్ల వారు బాధలు పడాలి. అందువలన ఆలోచన లేకుండా ఇంట్లోను, గార్డెన్‌లో మార్పులు పలు ఇబ్బందులకి గురి చేస్తుందని **"ఫెంగ్ షూయీ"** చెబుతుంది. ఒక ఎయిర్ కండిషన్ మార్పు లేదా ఒక బాత్ రూమ్ మార్పు సమయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

ఒక చెట్టుని నరికివేసే సమయంలో లాన్, చెట్లు మార్చిడి సమయంలో గుంటలు చేస్తే లేదా ఒక గృహం నాలుగు దిక్కులలో తలుపు, కిటికీల ఏర్పాటు సమయంలో తగు జాగ్రత్తలు లేనట్లయితే నివసించే వారిలో కాళ్ళు, చేతులకి ప్రమాదం సంభవిస్తుందని, అలాంటి సంఘటనలు చాలా ఉన్నవంటారు. **"ఫెంగ్ షూయీ"** రచయితలు సింహద్వారం ముందు స్పైయరల్ మెట్లు క్యాన్సర్‌కి గురి అయిన సంఘటనలను వారు ఉదహరిస్తారు. ఇంటి ముఖద్వారం రహదారి

నుంచి క్లియర్‌గా కనిపించాలి. ప్రహరీ గేట్ నుంచి సింహద్వారం వరకు ఎటువంటి అడ్డంకులు ఉండకూడదు.

తలుపులకి తీసుకోవలసిన జాగ్రత్తలు :

1. తలుపులు సులువుగా తెరుచుకొనేటట్లు ఉన్నట్లయితే - ప్రాస్పెరిటీకి అనుకూలం.
2. తలుపు మూయటానికి శ్రమ పడవలసి వస్తే - జీవితంలో కష్టాలు మిగులుతాయి.
3. తలుపులు తీయటం సులువుగా లేనట్లయితే - జీవనం సుఖంగా ఉండదు.
4. తలుపు ఫ్రేములో సరిగ్గా ఇమడకపోయినా, తలుపు ఫ్రేములు గోడలో సరిగ్గా ఉండక కదులుతూ ఉన్నా, తలుపు పిడి వదులుగా ఉన్నా, తలుపు వేగంగా తెరుచుకోవటం, మూసుకోవటం జరుగుతున్నా, జీవితంలో పట్టు ఉండదు, నిలకడ ఉండదు.
5. తలుపుకి వేసిన రంగు ఊడిపోతూ, చెక్కులు లేస్తూ ఉన్నట్లయితే - ఉత్సాహం ఉండదు. డిప్రెషన్ ఏర్పడుతుంది.
6. **"ఫెంగ్ షూయీ"** రచయితల వివరణ ప్రకారం ఒక గృహం ప్రక్కనే నూతన గృహాలు నిర్మితమైనా, ఉన్న గృహంపై అంతస్తులు వెలిసినా, కొత్తగా విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు వచ్చినా లేదా ఓవర్ బ్రిడ్జి నిర్మితమయినా ఆ ఇంటి వాతావరణం మార్పు చెందుతుంది. అప్పుడు **"ఫెంగ్ షూయీ"** అవసరం.

**"ఫెంగ్ షూయీ"** చేయించుకొన్నవారికి ఒక్కొక్క ఇంటిని బట్టి ఫలితాలు పలు అంశాలపై ఆధారపడుతుంది. కొందరికి రోజులలో మరికొంత మందికి కొన్ని మాసాలలో ఫలితాలు వస్తాయి.

హైదరాబాద్ సిటీలో కొత్తగా నిర్మితమయిన ఫ్లై ఓవర్ బ్రిడ్జిల క్రింద చెట్లు, నీటి ఫౌంటెన్ ఏర్పాటు చేశారు. దీని వల్ల మెటల్ తత్వానికి చెందిన కొత్త ఫ్లై ఓవర్ వల్ల ఏర్పడే చెడు ప్రభావం తగ్గిస్తుంది. ఇది ఎదేశీ అనుకరణ. మంచి ఆలోచన. దీనినే **"ఫెంగ్ షూయీ"** అంటారు.

# చైనావాస్తులో ఉపయోగించే వస్తువుల ఎనర్జీ

**లైట్ ఎనర్జీ :** లైట్, అద్దాలు, క్రిస్టల్ బాల్స్ తదితర వస్తువుల ద్వారా గృహాలలో కాంతిని వక్రీభవనము చేయుటకు, ఫెంగ్ షూయిలో ప్రధానమైన ప్రాణ, జీవశ్వాసలను పెంపొందించేందుకు ఉపయోగించవచ్చు.

లైట్, అద్దాల ద్వారా ఆకర్షణ పెంచుకొనుటకు, చెడును తరిమి కొట్టుటకు, పెద్దదిగా చేయుటకు, పెంచుటకు, విశ్రాంతి వాతావరణము కలుగజేయుటకు, రక్షణ కల్పించుటకు ఉపయోగపడతాయి. క్రిస్టల్ బాల్స్ కాంతిని వెదజల్లుటకు, విస్తరించే విధంగా చేయుటకు ఉపయోగిస్తారు.

గంటలు, విండ్ చైన్స్ మ్యూజికల్ హార్న్‌ల ద్వారా ఉత్సాహము, ప్రోత్సాహము కల్పించుటకు వీలవుతుంది.

**జీవశక్తి :** చెట్లు, పూలు, చేపల తొట్లు ఏర్పాటు చేయటం ద్వారా గృహములోని ఒక్కొక్క ప్రాంతపు 'చీ', (ప్రాణ)ని పెంచుటకు బాగుచేయుటకు తోడ్పడతాయి.

**హైడ్రాలిక్ :** జల పాతములు, నీటి ఫౌంటెన్ తదితరాలను ఏర్పాటు చేయటం ద్వారా ఇంట్లో అభివృద్ధి వేగం పెరుగుతుంది.

**కదిలే వస్తువులు :** గాలి మరలు, జెండాలు, గాలికి కదిలే వస్తువులు లేదా కరెంట్‌తో తిరిగే వస్తువుల ఏర్పాటు ద్వారా ఇంటి వాతావరణం మెరుగవుతుంది. ఇంటి వాతావరణము తగిన విధంగా ఉండేందుకు ఈ చర్యలు దోహదం చేస్తాయి.

**బరువు శక్తి :** ఇంటి మొత్తానికి లేదా ఒక గదిలో ఒక భాగాన బొమ్మలను ఏర్పాటు చేయటం ద్వారా ఆయా భాగములను చురుగ్గా రూపొందించవచ్చును.

**శక్తి కలిగిన వస్తువులు :** టి.వి., వాషింగ్ మెషిన్, ఎయిర్ కండిషనర్, స్టీరియో, టేప్ రికార్డర్, కంప్యూటర్, దీపావళి మందుల నమూనాలను ఏర్పాటు చేయటం ద్వారా ఇంట్లో లేదా గదిలో సంబంధిత ప్రాంతము యొక్క చురుకుదనాన్ని పెంచవచ్చును.

**వేణువులు :** వేణువులు లేదా మురళులను ఏర్పాటు చేయటం ద్వార ఆగృహ వాతావరణం మెరుగవుతుంది. ఇంటి బీమ్స్ ఉన్నపుడు వాటి క్రింద కూర్చున్నా పడుకున్నా నడిచినా విషవాయువుల బారిన పడవచ్చును. బీమ్‌పైన రెండు వేణువులను ఒకదానికి ఒకటి 45 డిగ్రీలు వంగేట్లు ఏర్పాటు చేసికొన్నచో చెడు వాతావరణం తొలగుతుంది. తద్వారా మంచి చీ ఏర్పడుతుంది. క్రిస్టల్స్ ఫ్లూట్స్ దుష్టశక్తులను ఇంటి ఆవరణలోనికి కూడా చేరనీయవు. ఉండనీయవు. నైతికంగా గృహ నివాసులకు బలాన్ని చేకూరుస్తాయి.

చెక్కలతో లేదా పూసలతో తయారు చేసిన దండలతో కర్టెన్స్‌ను గదిలో

వెలిగిన భాగానికి ఏర్పాటు చేయటం లేదా తప్పగా ఉన్న భాగానికి అడ్డంగా ఉంచటం ద్వారా దోషాన్ని నివారించవచ్చు.

**రంగులు :** తగిన రంగులను ఉపయోగించటం ద్వారా వివిధ ప్రాంతాలను చైతన్య పఱచవచ్చును.

**నీరు :** నీటిని రెండు రకాలుగా భావించాలి. నిలచి ఉండు నీరు, కదలే నీరు. ఫౌంటిన్ కదలే నీరు విభాగానికి చెందుతుంది. ఫౌంటిన్‌ను ఇంటి సింహద్వారము లేదా ఇంటిలోని తూర్పు, ఉత్తర ప్రాంతాలలో ఏర్పాటు చేయటం ద్వారా ధన ప్రవాహము (మనీ సర్క్యులేషన్)ను పెంచవచ్చు.

ఈత కొలను లేదా తోటనందలి ఒక చిన్న తొట్టిలో నీరు ఉంటే దానిని నిలచి ఉండు నీటి విభాగానికి చెందినదిగా పరిగణించాలి. నీరు నిలిచినట్లే ఆ ఇంటిలో ధనం స్థిరంగా ఉంటుందని శాస్త్రం ఘోషిస్తున్నది. నీటి ఫౌంటిన్ ధన ప్రవాహాన్ని పెంచుతుంది. దానికి శక్తి ఎక్కువ. నిలిచి ఉండు నీటిలో ప్లాస్టిక్ బొమ్మలను, పూలను ఉంచితే అవి తేలుతుంటాయి. గాలికి కదలు తుంటాయి. దీనితో నిలిచి ఉండు నీరు కదలే నీరుగా మారుతుంది. ఈ విధమైన మార్పులను చైనా వాస్తు సూచిస్తుంది. ఇటువంటి ప్రక్రియలను చైనా వాస్తులో కాల్పనిక కళలు (క్రియేటివ్ ఆర్ట్స్) అని అంటారు. ఈ ప్రకియ ధన ప్రవాహమును పెంచుతుంది.

**క్రిస్టల్ బాల్స్ :** బహుముఖ గోళాకృతి గల క్రిస్టల్ బాల్స్ ద్వారా జీవ శ్వాస మార్గాలను సరిచేసే అవకాశం ఉంటుంది. వెలుపలి కాంతిని వివిధ కోణాల ద్వారా గది నిండా ప్రసరింపజేస్తూ చీ నింపుతుంది. విషపూరిత గాలుల నుంచి ఆ ఇంటిని కాపాడుతుంది. వెడల్పు తక్కువగా ఉండే గదులలోను, గొందులుగా ఉండే దారులలోను, వరండాలలో క్రిస్టల్ బాల్స్ వాడటం ద్వారా సత్ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది. కూర్చునే ప్రాంతాలలోనూ, మంచాల వద్ద చెడు ప్రభావం ఉన్న యెడల క్రిస్టల్ బాల్ అటువంటి ప్రాంతాలలో వాడటానికి సిఫార్సు చేయదగినది. ఎదురెదురుగా ఉన్న గదుల మధ్య, మంచము, స్నానాల గది మధ్య, మంచము, స్నానాల గది మధ్య ఉంచిన మంచిది. అలాగే లైట్లు దృష్టి దోషాలని సరిచేస్తాయి. ఫెంగ్‌షూయిలో లైట్ల ప్రభావం ఎక్కువ. పంచేంద్రియాలలో దృష్టి ప్రధానం. దృష్టి దోష నివారణకు లైట్లను వాడవచ్చు. లైట్లు ద్వారా కాంతిని మరింత పెంచవచ్చు. పరిసర ప్రాంతాలని తేజోవంతంగా ఉంచవచ్చును.

ఇంటికి ఒక భాగం తగ్గితే 9 స్పాట్ లైట్లు ఇంటి పై కప్పకు తగిలేట్లు ఉంచి రోజుకి కొన్ని గంటలు వెలిగిస్తే ఆ దోషం పోతుంది. ఇంటికి ముందు పై భాగాన లైట్ ఉంచితే అది ఆ ఇంటికి రక్షణగా ఉంటుంది సింహ ద్వారం పైన, ఇంటి నడిబొడ్డున క్రిస్టల్ లైట్ ఉంచితే ఆ ఇంటికి మంచి ప్రభావం వస్తుంది. స్థలంలోగాని, ఇంటిలోగాని లైట్ల ద్వారా ఎగుడు దిగుడులను సరిచేయవచ్చును.

గోడ్కు కంటే ఇల్లు పల్లంగా ఉన్నట్లయితే దిగువ నుంచి స్లాట్ వైపు స్పాట్ లైట్లను ఫోకస్ చేయటం ద్వారా ఆ ఇంటి దోషం నివారించవచ్చును. లైటు ఆలోచనా శక్తిని పెంచుతుంది.

అలాగే అద్దాలు తక్కువ విశాలం కల్గిన గదులలో ఉంచితే విశాలమైన అనుభూతి కల్గిస్తుంది. తలనొప్పులను రానీయదు. వ్యతిరేక ప్రభావాన్ని తగ్గిస్తుంది. అద్దం మంచిని ఆకర్షిస్తుంది. వ్యాపార స్థలంలో క్యాష్ కౌంటర్ అద్దంలో కన్పించేలా ఏర్పాటు చేయడం ద్వారా వ్యాపారం గణనీయంగా పెరుగుతుంది. పిల్లలు చదివే టేబుల్ పైన నాలెడ్జ్ కార్నర్‌లో చిన్న అద్దం ఏర్పాటు వలన బ్రైన్ చురుగ్గా పనిచేస్తుంది. ఇరుకుగా ఉండే ప్రాంతంలో అద్దాల మధ్యలో ఏర్పాటు చేయటం వలన పని ఒత్తిడి తగ్గుతుంది. ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుంది. పెద్ద ఆఫీసులో యజమాని లేదా మేనేజింగ్ డైరెక్టర్ కుర్చీ వెనుక బాత్ రూం చాల చోట్ల ఉన్నాయి. అక్కడ లెట్రిన్ తలుపుకు నిలువెత్తు అద్దం ఏర్పాటు చేయాలి. అద్దం కండ్ల దృష్టి ప్రభావం, నిశిత దృష్టిని పెంచుతుంది. ఇంట్లోగాని ఆఫీసులో గాని ఎల్లవేళలా మూసి వుంచే తలుపుపై చిన్న అద్దం ఏర్పాటు చేయటం ద్వారా చెడు ప్రభావం నివారిస్తుంది. ఇళ్లకి తూర్పు, ఈశాన్యం, ఉత్తరం వైపు ఎత్తుగా ఉన్న ఇళ్ల వల్ల వచ్చే చెడుని కాన్‌వెక్స్ మిర్రర్ ద్వారా సరిచేయాలి.

మెటల్ విండ్ చైన్ ఆహ్లాదకరమైన శబ్దం ఇస్తుంది. ఫెంగ్‌షూయిలో శబ్ద ప్రభావం ఎక్కువ. ఏదైనా ఒక కార్నర్‌లో మెటల్ విండ్ చైన్ ఉంచిన ఆ ప్రదేశము యాక్టివేట్ అవుతుంది. ఇలా ఒక ఇల్లు లేదా గది వెల్త్, పిల్లలు, ప్రయాణాల సహాయ సహకారాలు, కెరీర్, నాలెడ్జ్, కుటుంబం, వివాహం, ఫేం కార్నర్‌లను యాక్టివేట్ చేయాలి.




చైనా వాస్తులో పాక్వా ముఖ్యం. ఒక ఇంటిని ఎనిమిది భాగాలు చేయాలి. దిక్సూచి ప్రకారం ఆ ఇంటిని విభజించి ఏరియాలని అవసరం బట్టి యాక్టివేట్ చేయాలి. దాని కొరకు ఫెంగ్‌షూయి అవసరమైన టూల్స్‌ని వాడాలి. ఇలా దిక్కుల ప్రకారం చేసే సమయంలో ఇంటి యజమాని.

పుట్టినతేదీ సంవత్సరంను ముఖ్యంగా గమనించి చేయాలి. అలాగే ఏ గదికి ఆ గదిలో పాక్వా ఏర్పాటు చేసుకొని చేయవచ్చును. దిక్సూచి వాడే సమయంలో డిగ్రీలను ముఖ్యంగా జాగరూకతతో చూసుకోవాలి.

సింహద్వారం ప్రకారం పాక్వాను, అలాగే ఉపయోగించవచ్చు. దీనికి సింహద్వారం ప్రధానం. ఏ ఇంటికయినా సింహద్వారం నోరు లాంటిది. అభివృద్ధి సింహద్వారం నుంచి ప్రవేశిస్తుంది.



ఒక ఇంటికి పెద్ద స్కెచ్ ప్రకారం పాక్వా ఏర్పాటు చేసుకోగా, లోపల గదికి ఆ గది తలుపు ప్రకారం పాక్వా ఏర్పాటు చేసుకోవాలి. పంచభూతాలు ఇలా ఉంటాయి.

| | |
|---|---|
| తూర్పు | - ఉడ్ (స్మాల్) |
| ఆగ్నేయం | - ఉడ్ (బిగ్) |
| దక్షిణం | - అగ్ని |
| నైఋతి | - భూమి |
| పడమర | - లోహం (స్మాల్) |
| వాయువ్యం | - లోహం (బిగ్) |
| ఉత్తరం | - నీరు |
| ఈశాన్యం | - భూమి |
| మధ్య | - భూమి |

ఈ ఎలిమెంట్లని దృష్టిలో ఉంచుకోవాలి.

అవసరాన్ని బట్టి ఒక్కొక్క ఏరియాని చురుకుగా ఉండేలా చేసే ...మయంలో ఆయా వస్తువుల శక్తిని ఇన్ - యాంగ్ సమతుల్యతను ...రిచూసుకోవాలి. ఉదాహరణకు పడకగదిలో వెల్త్ కార్నర్‌లో ఒక అద్దం ఏర్పాటు ...స్తే, వెల్త్ ఏరియా చురుకుగా ఉంటుంది.

ఇంటి మొత్తానికి వెల్త్ ఏరియాని ఒక గాలి గొలుసు ద్వారా శక్తివంత చేయవచ్చు. ఈ విధమైన ఏర్పాటు ద్వారా సంబంధికుల అదృష్టాన్ని సంతోషాన్ని పెంచుకోవచ్చు. ఈ ఫెంగ్‌షూయీ ద్వారా మీ వాంఛలు, కలలు కావాలనుకునే వాటిపై పట్టు పెంచుకోవచ్చు. ఫెంగ్‌షూయి ప్రధానంగా మనిషికి సహజ వాతావరణమునకు మధ్య సఖ్యత పెంచేందుకు తోడ్పడుతుంది. జీవితంపై పట్టు సంపాదిస్తుంది. మానసిక స్థితిని మెరుగు పరచేందుకు, ఆరోగ్యం కాపాడటంలోను ప్రధాన పాత్ర పోషిస్తుంది.

తొలుత ప్రస్తావించిన వస్తువుల సహాయంతో మంచి వాతావరణాన్ని సృష్టించుకోవచ్చును. చైనీయులు 'చీ' అనే పదాన్ని జపనీయులు 'కీ' అని పిలుస్తారు. భారతీయులు 'ప్రాణ' అని పిలవటంలో అదే విషయం దాగుంది. చెడు ఉన్నపుడు దానిని మంచి 'చీ' గా మార్చుకునేందుకు ఈ వస్తువులను అవసరాన్ని బట్టి వివిధ ప్రాంతాలలో అలంకరించికోవాలి.

గృహ వాస్తులో అనేక భావాలున్నాయి. వాతావరణ కాలుష్య బారి నుండి రక్షించుకోవటమే వాస్తుగా భావించండి.

గృహ నిర్మాణం దరిమిలా ఫలితాలకి కాల నియమ నిబంధన లేదు.

వాస్తు పూర్తిగా అవపోశన చేశామన్నవాడు సముద్రం ఆకాశం కలిసిన ప్రదేశం చూసినవాడు మాత్రమే - ఓ మహా రచయిత భావం.

# వంటగది

మహిళలకి ప్రధానమైనది వంటగది. నలుచదరంగా, విశాలంగా, కాంతివంతంగా మరియు గాలి వచ్చేదిగా వంటగది ఉండాలి. కేవలం వంటలే కదా అని చిన్నదిగాను లేదా నలు చదరం లేకుండా ఉండే విధంగా ఏర్పాటు చేయటం వలన చెడు ఫలితాలిస్తాయి. వంటగదిని చిన్న చూపు చూడతగదు. ఇంటిల్లపాది, అతిథులకు కూడ తినుబండారాలు తయారయ్యే వంటగది గృహంలో ముఖ్యమైనదిగా భావిచాలి. వంటగది తలుపు సింహద్వారానికి ఎదరుగా ఉండకూడదు. అలా ఉంటే ఆ గృహంలో తిండి ఖర్చు పెరుగుతుంది. ఇంటి వెనుక తలుపు గాని, పడక గది తలుపుగాని వంటగది కెదురుగా ఉండకూడదు. తినుబండారాలు తయారీలో వెలువడే వాసనలు వంటగది తలుపు గుండా నేరుగా సింహద్వారానికి గాని, వెనుక ద్వారానికి గానీ తగిలితే ఇంటిలోకి వచ్చే అదృష్టం కాలదన్నుకున్నట్లే వంటగదిలోని వాసనలు పడకగదిలోకి ప్రయాణిస్తే, ఆ గదిలోకి పయనించే వారు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది. అలాగే వంట ఇంటి కెదురుగా లెట్రిన్ తలుపు ఉంటే కలుషిత వాయువులు వంట ఇంట్లో జొరబడి అచట తయారయ్యే తినుబండారాల వల్ల గృహస్తులు అనారోగ్యానికి గురవుతారు. వంటగది తలుపు డ్రాయింగ్ రూమ్‌లోకి ఉంటే, ఆ ఇంట్లో కలతలు, అనారోగ్యం

కలిగే అవకాశం ఉంటుంది. తూర్పుకి తిరిగి వంట చేయాలి. అయితే వంట చేసేవారికి వంటగది తలుపు వారి కంటికి కనిపిస్తూ ఉండాలి. వంట ప్రయత్నంలో ఉండే వారు తలుపు కంటికి కన్పించకపోతే ఎవరు గదిలోకి వచ్చేది, వెళ్లేది తెలియదు.

అలా ఉంటే ఆ ఇంటికి చెడు. అందువల్ల అలా లేని పరిస్థితిలో 2X3 చూపుడు అద్దం వంట చేసే వారి ముందు ఏర్పాటు చేయాలి. ఆ అద్దంలో తలుపు కనిపించే విధంగా ఉండాలి. ఉదాహరణకు తూర్పు ఇంటికి ఆగ్నేయం వంటగది ఉంటే ఉచ్ఛ స్థానంగా భావించే ఉత్తర ఈశాన్యంలో తలుపులు ఏర్పాటు చేయరు. పశ్చిమ వాయవ్యంలో ఉంచుతారు. అప్పుడు అద్దం ఏర్పాటు చేయటం ద్వారా దోషం నివారించుకోవచ్చు. ఉత్తరం ఇల్లుకు కూడా ఈ దోషం ఉంటుంది. నైఋతి వంటగది అయిన సందర్భంలో తూర్పు, ఈశాన్యంలో తలుపు ఏర్పాటు వలన వంట చేసేవారికి తలుపు కనిపిస్తుంది. కొంతమందికి ఉత్తర వాయవ్యంలో తలుపు ఏర్పాటు చేసుకోక తప్పదు. ఆ పరిస్థితులలో ఆగ్నేయం మూలగా అద్దం ఏర్పాటు చేస్తే తలుపు ఉత్తర ఈశాన్య దిశలో ఉన్నట్లు భ్రమ కలుగుతుంది. పగలగొట్టడానికి బదులుగా ఇలా అద్దం ఏర్పాటు మంచిది. దీనినే తాంత్రిక వాస్తుగా కూడా పేర్కొనవచ్చు. చైనా వాస్తులో దీనిని ప్రత్యేకతగా పేర్కొన్నారు. వంటగదిలో సామాను పెట్టేందుకు ఏర్పాటు చేసే సిమెంటు లేదా చెక్క బల్ల అరలపై అద్దం లేదా తలుపు మూతలు ఉండాలి. అలా లేని పక్షంలో గదిలోకి ప్రవేశించే గాలులు ఆ అరల కొనల వలన కరకుగా మారి ఇంటిలో సంచరించే వారికి అనారోగ్యం కల్గిస్తుంది. వంటగదికి తప్పనిసరిగా తలుపులు ఉండాలి. విరిగినవి ఉంచకూడదు. వంకర తిరగనివిగా ఉండాలి. అలాగే వంట చేసే కుక్కర్ సైతం రిపేరులకు నోచుకోకుండా ఉండాలి. కుక్కర్ గానీ ఇతరత్రా సామాను వంట చేసేవారికి విసుగురాని విధంగా ఉండాలి.

తూర్పుకు తిరిగి వంట చేయాలని శాస్త్రం చెబుతుంది. సహజంగానే వంట తూర్పుకు తిరిగి చేస్తుంటారు. కొన్ని గృహాలలో అన్ని దిక్కుల నుంచి చేయడం జరుగుతుంది. దాని కొరకు వంటగదిలో పడగొట్టడాలు చేస్తూ, తూర్పుకి తిరిగి ఉండేటట్లు కొందరు చేస్తుండగా, పగల గొట్టలేక మనస్సు నిండా ఆందోళన ఉంచుకొని వంట చేయడం కొన్ని ఇళ్లల్లో జరుగుతున్నది.

పడమటకు తిరిగి వంట చేసేవారికి ఎదరుగా అద్దం ఏర్పాటు చేసుకోగలిగితే, ఆ అద్దంలో వంట చేసేవారు తూర్పుకి తిరిగి వంట చేస్తున్నట్లుగా కన్పిస్తుంది. ఒక వేళ ఉత్తరం వైపు నుంచోవటం జరిగితే, వంట చేసేవారికి ఎడమ చేతి మూల అనగా వాయవ్య మూలలో 3' x 1 1/2' సైజులో అద్దం ఏర్పాటు చేస్తే తూర్పుకు తిరిగి నుంచున్నట్లు ఉంటుంది. అంటే ఉత్తరం, పడమర ఉండే రెండు గోడలకు మధ్య అద్దం ఏర్పాటు చేయాలి. అప్పుడు సరైన ఫలితం వస్తుంది. ఇలా చేయటం వలన ఆ దోషం నివారణ అవుతుంది.

సింహద్వారానికి వంటగది వీలైనంత దూరంగా ఉండటం శ్రేయస్కరం. వంట గదులు ఆగ్నేయం. నైరుతి, వాయువ్య దిశలలో ఏర్పాటు చేసుకోవటం ఉత్తమం. గదికి తగినంతగా గాలి రావాలి. ఆ వసతి లోపించినపుడు ఫ్యాన్ ఏర్పాటు చేసుకోవటం మేలు. వంటగది గోడలకు తెలుపు లేదా పింక్ రంగు వేయటం శ్రేయస్కరం. ఎరుపు, నలుపు రంగులు వాడకూడదు. ఈ రంగులు వంట ఇంటిలో వాడే టైల్స్‌కు కూడా వర్తిస్తాయి. చైనా శాస్త్రం ప్రకారం తూర్పు, దక్షిణంలో వంటగది ఏర్పాటు మంచిది. తూర్పు, ఆగ్నేయం ఉడ్‌కార్నర్స్. ఉడ్ నిప్పుకి అనుకూలం. అలాగే దక్షిణం నిప్పు ఏరియా వంటకి అనుకూలంగా వారు చెబుతారు.

మన శాస్త్రం ప్రకారం చూసినా, చైనా వాస్తు ప్రకారం పరిశీలించినా ఇంటి నడిబొడ్డున వంట, స్నానాలగది, మెట్లు నిషిద్ధం. ఇంటి గర్భంలో వాటిని ఏర్పాటు చేయటాన్ని నిషేధించారు. అన్ని విధాలా అనుకూలమైన వంట గదిలో అన్నం ఉడికే శబ్దం వలన గాలి, వాతావరణం పరిశుభ్రమవుతుంది. తద్వారా ఆ కుటుంబం సుఖసంతోషాలతో ఉంటుంది. ఆ గృహంలో ఉండేవారు తినే తినుబండారాలు తయారయ్యే వంట గది తలుపులు డైనింగ్‌హాలులోకి ఉండటం శ్రేయస్కరం. ఎక్కువ వెడల్పులేని వంటగదికి ఒక వైపు అద్దం ఏర్పాటు చేయటం మంచిది.

అలా చేయని పక్షంలో లైటు రంగు వేసుకుని కాంతివంతమైన లైట్ ఏర్పాటు చేసుకోవటం మేలు.

## ఎటాచ్‌డ్ బాత్‌రూం

ఇంటిలో స్నానాల గది నిర్మాణ స్థలం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి అటాచ్‌డ్ బాత్‌రూం ఉంటే ఆ ప్రాంతం శక్తిని తగ్గిస్తుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. బాత్‌రూం గోడ వెడల్పున ఎదురుగా గోడ వరకూ చెడు విసర్జన ఏర్పడుతుంది. పెండలం ద్వారా తనిఖీ చేస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. బాత్‌రూం తలుపుకు ఒకవైపు క్రిస్టల్ బాల్ ఏర్పాటు చేసిన బాత్‌రూం నుంచి వచ్చే దుష్టశక్తిని రూంలోకి రానివ్వదు. తూర్పున బాత్‌రూం వల్ల కుటుంబ పరిస్థితి బాగా ఉండదు. ఉత్తరం బాత్‌రూం వలన జీవనం తగ్గుతుంది. వాయువ్యబాత్ రూం వలన ప్రయాణాలు అశుభంగా పరిణమించే అవకాశం అధికం.

ఇతరుల సహాయ సహకారాలు లభించవు. పడమర బాత్‌రూం పిల్లల భవిష్యత్‌కు మేలు చేయజాలదు. నైరుతి బాత్ రూం ఉన్న ఇంటిలో శుభకార్యాలు ఆలశ్యం అయ్యే అవకాశం మెండు.

దక్షణం బాత్ రూం కీర్తి ప్రతిష్ఠలను క్షీణింపజేస్తుంది. ఆగ్నేయ బాత్‌రూం ఆర్థిక ఇబ్బందులు ఇస్తుంది. బాత్ రూం తలుపు ఒక వైపున క్రిస్టల్ బాల్ ఏర్పాటు

చేయటం తలుపులపైన అందమైన చిన్నపిల్లల వాల్ పోస్టర్లు ఏర్పాటు చేయటం, బాత్ రూంలో కమోడ్‌పైన శ్లాబ్‌కి గుండ్రంగా ఉండే చిన్న అద్దం ఏర్పాటు చేయటం మంచిది. బాత్ రూంలోని చెడువాయువులు రూంలోకి ప్రవేశించటం వలన దుష్ట శక్తి ఆవరిస్తుంది. దీంతో అనారోగ్యం కలుగుతుంది. బాత్ రూం బయట స్విచ్ ఏర్పాటు చేసుకుని, కాంతివంతమైన లైటును బాత్ రూంలో తొలుత వెలిగించాలి. అనంతరం బాత్ రూంలోకి వెళ్ళాలి. ఈ విధంగా చేయటం వలన రూంలో వేడి వాతావరణానికి చెడు వాయువులు, దుష్టశక్తి తగ్గే అవకాశం ఉంటుంది. ఇది ఒక సైన్స్‌గా భావించాలి. మంచం మీద పడుకునేవారు బాత్ రూం గోడవైపు తల ఉంటే తలనొప్పులు రావడం, చెడు ఆలోచనలకు దారితీయటం లాంటివి ఏర్పడతాయి. తల వెనుక గోడకు అద్దం ఏర్పాటు చేస్తే, చెడు ప్రభావం తగ్గుతుంది.

## డైనింగ్ హాలు

గృహంలోని సభ్యులు అందరూ నిత్యం విందు ఆరగించే డైనింగ్ రూం మరీ అంత పెద్దదిగానూ, మరీ చిన్నదిగానూ ఉండకూడదు. రూంకి తగ్గ డైనింగ్ టేబుల్ ఉండాలి. డైనింగ్ రూం మూసి ఉంచకూడదు. పెద్ద గదిని సగం డైనింగ్ హాలుగానూ సగం డ్రాయింగ్ రూంగానూ విడగొట్టుకోవటం మేలు.

చతురస్రం, దీర్ఘ చతురస్రం లేదా గుండ్రని డైనింగ్ టేబుల్ ఏర్పాటు చేసుకోవాలి. డైనింగ్ టేబుల్ సన్నగా పొడవుగా ఉండకూడదు. ఎనిమిది ముఖాల డైనింగ్ టేబుల్ ఏర్పాటు చేసుకోవచ్చు. దీనిని చైనావారు బాగ్వా పాక్వా అని పిలుస్తారు. డైనింగ్ టేబుల్ అద్దంలో కన్పించే విధంగా పక్క గోడకి ఆరు అడుగుల అద్దం ఏర్పాటు చేయటం మంచిది. వంటగది ప్రక్కన డైనింగ్ హాలు ఉండాలి. డైనింగ్ హాలులోకి పింక్, గ్రీన్, బ్లూ లాంటి లైట్ కలర్స్ వాడటం మంచిది.

## బెడ్‌రూం

గృహంలో మాస్టర్ బెడ్ రూం సింహద్వారానికి వీలయినంత దూరంగా ఏర్పాటు చేసుకోవటం మంచిది. దక్షిణం, నైరుతి, పశ్చిమం వైపు పడక గదులు ఏర్పాటు వాంఛనీయం. దక్షిణం మొదటి తరగతి గదిగా పరిగణించాలి. బెడ్‌రూము ద్వారానికి ఎదురుగా బాత్ రూం తలుపు రాకుండా జాగ్రత్తపడాలి. ఇంటికి ఒక మూలలో పడకగది ఏర్పాటు వలన రెండు వైపులా కిటికీలు ఏర్పడి గాలి లోపలికి రావటం, బయటకు పోవటం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుంది. బెడ్ రూం, అందులో ఫర్నిచర్ ఏర్పాటు ఆ ఇంటి యజమానికి శుభం కలుగజేస్తుంది. బెడ్ రూంలో మంచాలు నైరుతి మూలలో ఉండటం శ్రేష్టం. మంచాల చుట్టూ కొంత ఖాళీ వదలాలి. ఉత్తరం వైపు తల ఉంచి నిద్రించరాదు. పడుకునే వారికి తలుపు కన్పించే విధంగా ఉండాలి. అలా లేనిపక్షంలో గోడకి అద్దం ఏర్పాటు చేసి

తలుపు కన్పించే విధంగా చూసుకోవాలి. బెడ్ రూం నలుచదరం లేదా దీర్ఘ చతురస్రంగా ఉండే విధంగా తీర్చిదిద్దుకోవటం మేలు.

బెడ్ రూం తలుపుకు బాత్‌రూం తలుపు ఎదురుగా ఉండే విధంగా మంచాలు ఏర్పాటు చేసుకోతగదు. బెడ్ రూం కిటికీని ప్రక్క గృహం మొత్తలుగాని, ప్రహరీగోడ మొత్తలు గానీ, ఇతర రకాల ఇనుప రాడ్‌లుగానీ కొట్టకుండా చూసుకోవాలి. మంచాలు అద్దంలో కన్పించకుండా ఉండాలి. బొమ్మలు లేకుండా ఉండాలి. మాస్టర్ బెడ్ రూం సింహద్వారానికి దూరంగా ఉండాలి. లేపెట్రీ గోడ వైపు మంచాలు ఉన్నా గోడవైపు తలపెట్ట తగదు. తప్పని పరిస్థితి అయితే తలవైపు గోడ మీద అద్దం ఏర్పాటు చేయాలి.

**బయట నుంచి వచ్చే గాలులతో వాతావరణం ఇల్లంతా పాకుతుంది**






**బాత్ రూంలోని చెడుగాలులు ఇల్లంతా పాకుతాయి.**

# చతురస్త్ర స్థల ఫలాలు

శాస్త్ర ప్రకారం దీర్ఘ చతురస్రం లేదా చతురస్రంగా ఉన్న ఇల్లు నిర్మించుకోవాలి. నాలుగు భుజాలు సమానంగా లేదా రెండువైపులా సమంగా భుజాలు కల్గి ఉండాలి. అప్పుడే చతురస్రం అని చెప్పవచ్చు.

1. నలుచదరంగా ఇంటిని నిర్మిస్తే (చరురశ్రేధ నాగమః) ధనలాభం కలుగుతుంది.
2. దీర్ఘ చతురస్తంగా అనగా వెడల్పు కంటే పొడవు ఎక్కువగా ఉన్న స్థలంలో ఇంటిని నిర్మిస్తే (సిద్ధయి స్వర్వః) సర్వ కార్యములు సిద్ధించునని శాస్త్రం చెబుతుంది. ఇటువంటి స్థలం ఎంపిక చేసుకుని చతురస్రంగా లేదా దీర్ఘచతురస్రంగా ఇంటిని నిర్మించుకోవాలి.
3. వెడల్పు కంటే తక్కువ లోతుగా ఉన్న స్థలం (భద్రాసనే కృతార్థత్వం) వలన కృతార్థములు, శుభములు కలుగును.

ఈ విధంగా శాస్త్రం చెబుతుండగా స్థలంలో ఒక భాగాన్ని వేరు చేస్తే అది చతురస్రం కాదు గదా!

మనిషికి రెండు కాళ్ళు, రెండు చేతులు ఉన్నప్పుడు ఏదో ఒకటి అనారోగ్యం వలన తీసివేసినట్లయితే మనిషికి స్వన్తత చేకూరినట్లుగా ఎలా భావిస్తాం అవిటివాడు అనక తప్పదు కదా! చతురస్రాన్ని చెడగొట్టకూడదు. ఉచ్చం నీచమంటూ ఉచ్చము బరువు లేకుండా నీచంలో బరువు పెట్టడంలా మానవుని కుడి భాగం ఉచ్చమంటూ కుడి చేయి లేదా కాలు భగవంతుడు కొన్ని అంగుళాలు పొడవు పెడితే ఎలా ఉంటుంది! అందుకే చైనా వాస్తు ఏ ఒక్క రూంలోనూ మిగిలిన రూముల కంటే అధికంగా సామాను పెట్టరాదని స్పష్టం చేస్తున్నది.

## స్థలాలు - లక్షణాలు

పేరులోనే ఉంది పెన్నిధి అన్నట్లు స్థలంలోనే వాస్తుకు పునాదులు ఉంటాయని గమనించాలి. ఒక్కొక్క విధమైన స్థలం వలన కలిగే పరిణామాలను పరిశీలిద్దాం.

ఈశాన్యం తగ్గిన స్థలం వలన సరైన ఆలోచనా పరిధి లోపిస్తుంది

ఆగ్నేయం తగ్గిన స్థలం ఆర్థికంగా ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఆగ్నేయం, ఈశాన్యం రెండూ తగ్గిన స్థలం అనుభవించే యజమానికి ఆలోచనా పరిధి లోపింపజేస్తుంది. ఆర్థిక ఇబ్బందులకు అవకాశం ఇస్తుంది.

నైరుతి తగ్గిన స్థలం వైవాహిక జీవితం అస్తవ్యస్తం చేస్తుంది. శుభకార్యాలు

ఆలశ్యం అవుతాయి. వాయువ్యం తగ్గిన స్థలం సహాయ, సహకారాలు ఆశించిన రీతిలో లభించవు.

ఉత్తరం తగ్గిన స్థలం వలన జీవన విధానం సక్రమంగా ఉండదు.

పడమర తగ్గిన స్థలం పిల్లలకు కీడు చేస్తుంది.

తూర్పు తగ్గిన స్థలంవలన కుటుంబ పరిస్థితులు సవ్యంగా ఉండవు.

దక్షిణం తగ్గిన స్థలం రాజకీయ నాయకులకు అననుకూలం. వారి కీర్తి ప్రతిష్ఠలను దెబ్బతీస్తుంది.

★ ★ ★

శాస్త్ర ప్రకారం 106 గృహ వేదలు ఉన్నాయి. వీటినే గృహలోపాలుగా భావించాలి. వాటిలో ముఖ్యమైన వాటిని పరిశీలిద్దాం.

1. ఇంటి ఎదురుగా నీటి ప్రవాహం ఉన్న అంబుని స్రవణ వేధ కలుగుతుంది. దీని వలన అధిక వ్యయం, వెండి, బంగారం నష్టపోవటం జరుగుతుంది. పుటాకార కటకం (కాన్‌వెక్స్) మిర్రర్‌ను ఏర్పాటు చేయటం ద్వారా ఈ వేధను నివారించవచ్చు.

2. సింహద్వారానికి ఇరుపైపులా కిటికీలు లేని యెడల అంధక వేధ కలుగుతుంది. తలుపులు, కిటికీలు వ్యత్యాసం ఉన్నా కీణ వేదకి గురవుతారు. రోగ బాధలు, సంతాన నష్టం, కంటి జబ్బులు, అంగవైకల్యం గల సంతానం వలన బాధలు పొందుతారు. కలర్ తెలిపి అద్దాలు ఏర్పాటు చేయాలి.

3. గృహంలో నలుదిశల లేదా లోపలి ద్వారము ఎదురుగా ద్వారం లేదా కిటికీ లేకున్నను, ఒకే వరుస లేకున్నను అది గృహవేదనకు గురవుతుంది. ఆ ఇంట గర్భస్రావములు జరుగును నివారణకు తేడా వరకు అద్దాలు ఏర్పాటుచేయాలి.

4. గృహాన్ని చూసినపుడు నాలుగు భాగాలలో ఏదో ఒక పక్క ఆకృతి మార్పు చేసినట్లయితే వ్యంగ వేధకి గురయి అంగవైకల్యం గల సంతానం, చిత్త భ్రమణం సంభవిస్తుంది.

5. స్థంబాలు లేకుండా గృహం నిర్మిస్తే, పంచపాలక వేదకు గురై సంతానం కురూపులవుతారు.

6. సింహద్వారం వికటముగా, విశాలంగా లేదా భయంకరంగా ఉన్నచో వికట వేద కలిగి సంతానంపై చెడు ప్రభావం చూపుతుంది.

7. గృహావరణలో దక్షిణం, పడమర స్థలం కంటే తూర్పు స్థలం, ఉత్తరం స్థలం ఎత్తుగా ఉన్నా దక్షిణం, పడమరవైపు ఇల్లు పల్లంగా ఉండి తూర్పు, ఉత్తరం వైపు ఎత్తుగా ఉన్న దోషం. ఈ దోషాన్ని అగ్రభూమిక వేధ అంటారు.

ఇందువలన అనారోగ్యం, దుఃఖం, దారిద్ర్యం తదితర అరిష్టాలు కలుగుతాయి. నివారణకు చూపుడు అద్దం, లైటు ఏర్పాటు చేయాలి.

8. గృహంలో దక్షణాన అనగా యమస్థానం లేకుండా ఇంటిని నిర్మిస్తే అంగనావేధ వల్ల భార్య, పుత్రులకు నష్టం కలుగుతుంది. నివారణకు దక్షణాన గాలి మర, అద్దం, పడమర లైట్, క్రిస్టల్ బాల్స్ ఏర్పాటు చేయాలి.

9. గృహద్వారం ఎదురుగా బావి ఉన్న యెడల కూప వేధ కలుగుతుంది. తద్వారా నరముల రోగములు, అపస్మారకం, మూర్చలు ఇత్యాధి రోగాలు సోకే అవకాశం పెరుగుతుంది. బారుగా చెట్లు ఏర్పాటు చేయటం అవసరం.

10. గృహ ఆవరణయందు నేల మునగ, పులి చింతచెట్టు, తేనె పట్టు ఉన్నా క్షుద్రవేధకి గురై పశు సంపదకి నష్టం కలుగుతుంది.

11. గృహంలో తలుపులు పాడైపోవటం, శిథిలావస్థకి చేరుకొని ఉన్నా, ద్వారములు ఊడి తలుపులు లేకున్నా కవాటవేధ ఏర్పడుతుంది. తద్వారా దీర్ఘ వ్యాధులకు ఆస్కారం ఉంటుంది.

12. ఆగ్నేయం, నైరుతి, దక్షణం, పశ్చిమ, వాయువ్య దిశలలో గుంటలు ఉన్నయెడల ఘాత వేధ కలుగుతుంది. తద్వారా పశునష్టం సంభవిస్తుంది. ధన హాని, ఋణబాధలు, అనారోగ్యం సంభవిస్తాయి. గుంట పూడ్చటం లేదా గుంటపై రేకు పరచి ఎర్ర రంగు పూయటం ద్వారా ఈ వేధను నివారించవచ్చు.

13. గృహంలో 12' కు మించి గర్భం కలిగి ఉన్నయెడల గర్భాధికావేధ కలుగుతుంది.

గర్భాధిక వేధవలన అధిక వ్యయం అవుతుంది. పశు, శిశు హాని జరిగే అవకాశం ఉంది. పెరిగిన గర్భానికి వేరే రంగు లైట్స్ ఏర్పాటు చేయడం ద్వారా దోషం నివారించవచ్చు.

14. గృహద్వారము దిశను చూడకుండా ప్రక్కలకు లేదా ఒకవైపు చూసిన యెడల దిగ్భ్రాంతి కలుగుతుంది. ఇందువలన చోర భయం, రోగ భయం వెన్నంటి ఉంటాయి. క్రిస్టల్ బాల్ ఏర్పాటు ద్వారా దోషాన్ని సవరించవచ్చు.

15. ఒక ఇంటి వెన్నుగాడి దూలమునకు ఎదురుగా ఉన్న ఇంకొక ఇంటి ద్వారము ఉన్న ద్వారవేధ కలుగుతుంది. ఐశ్వర్యానికి హాని, రాజభయం, సోదరుల మధ్యకలహాలు ఈ ఇంటిలోని వారికి కలుగుతాయి. మిర్రర్ ఏర్పాటు చేయాలి.

16. గృహంలో పగలు సూర్యకాంతి, రాత్రులు చంద్రకాంతి ప్రసరించటం శ్రేయస్కరం. ఈ విషయంలో లోపం తలెత్తితే నిశాచర వేధ కలుగుతుంది. దీర్ఘవ్యాధులు, అసౌఖ్యం ఇందు వలన తలెత్తుతుంది. క్రిస్టల్ బాల్ ఏర్పాటు ద్వారా లోపం సరి చేయవచ్చు.

17. ప్రక్క ఇంటి ఆవరణ నుంచి నీరు వస్తే పరజల వేధ కలుగుతుంది. తద్వారా కలహం, విషజంతువుల భయం, అనారోగ్యం, శత్రుభయం కలుగుతుంది.

18. ఇంటిపైకి స్మశానం వైపు నుంచి దహన ధూమం వస్తే ప్రేత ధూమ వేధ కలుగుతుంది. తద్వారా అనారోగ్యం, అపమృత్యువు దోషం కలుగుతుంది.

19. ఇంటి సింహద్వారం ఎదురుగా వీధి ఉన్నయెడల రధ్యావేధ కలుగుతుంది. తద్వారా పలు విధాలా కీడు గృహంలో నివశించేవారికి కలుగుతుంది.

20. గృహమున రక్తం ప్రవహించినను, రక్తపు రంగు కాంతితో ఇల్లు కన్పించిననూ రుధిరాకాంతి వేధ కలుగుతుంది. తద్వారా పైశాచిక బాధలు కన్పించే అవకాశం ఉంది.

21. ఇంటి ద్వారం ఎదురుగా వృక్షం, కొబ్బరి, మామిడి ఇత్యాది పెద్ద కాండము ఉన్న వృక్షములు ఉన్న యెడల్ల పుత్రుని నాశనానికి దారి తీస్తుంది. ఇది వృక్షవేధగా చెప్పబడుతుంది.

నివారణ : మొక్కను తొలగించాలి.

22. అన్న దమ్ముల, జ్ఞాతుల ఇల్లు ఒకే వారులో లేకున్నా దక్షిణం, పడమర చిన్నవారున్న .. వంశవేధ. . వల్ల ఐశ్వర్య నష్టము, కుటుంబ నాశనం అవుతుంది.

నివారణ : పెరిగిన భాగం వరకు లైట్లు ఏర్పాటు చేయాలి.

23. కాలిన, ఎండిపోయిన చెట్లున్నా, పక్షుల గూడున్నా, వృక్షములు ఉన్నా . . వృక్షవేధ .. వల్ల శత్రుభీతి కల్గుతుంది.

24. ఆగ్నేయం, దక్షిణం, నైరుతి, పశ్చిమం, వాయువ్యంల నుండి గృహావాడుక నీరు బయటికి పోతున్న యెడల . . స్వజల వేధ . . వల్ల అనారోగ్యాలు కలుగుతాయి.

ఇలా 106 వేధల వల్ల దోషములు సూచిస్తున్నాయి.

**ముందు తలరాత దరిమిలా అదృష్టం వాస్తు మూడవదన్నది సత్యం**
**అయినా గృహబలం జీవితానికి సోపానం.**

# గృహం - దిశల ప్రభావం

గృహం ఉన్న దిశకు విశేష ప్రాముఖ్యత ఉంది గృహ నిర్మాణ దిశను బట్టే ఆ ఇంటికి కలిగే జయాపజయాలు ముఖ్యంగా నిర్ణయించబడతాయి. ఒక్కొక్క తరహా ఇంటి వాస్తు ప్రాముఖ్యతను పరిశీలిద్దాం.

ఉత్తర దిశ ఇల్లు

ఉత్తర దిశను భారతీయ వాస్తు శాస్త్ర కుబేర స్థానంగా చెబుతుంది. ఉత్తరం గృహానికి ఖచ్చితమైన ఉత్తరంలో సింహద్వారం ఏర్పాటు చేసుకోవాలి. పిల్లలు, పశు సంపద అభివృద్ధికి ఉత్తర సింహద్వారం ఇల్లు నిర్మించుకోవాలని ప్రముఖ వాస్తు శాస్త్ర పండితుడు తారా పద భట్టాచార్య రచించిన ఏ స్టీడ్ ఆఫ్ - వాస్తు విద్యలో పేర్కొన్నారు. ఉత్తర సింహద్వారం ఇంటికి దక్షిణ ద్వారం వెనుకవైపు ఏర్పాటు చేయవలెను. దక్షిణాన, పడమరవైపున తక్కువ స్థలం ఉంచి తూర్పు, ఉత్తరం వైపున ఎక్కువ ఖాళీ ఉంచాలి. ఉత్తర దిశన ఇల్లు ఆరోగ్యం కలిగించి ఆర్థికంగా పరిపుష్టిని చేకూరుస్తుంది. పడమర, దక్షణానవాలు వరండా ఉండకూడదు. ఉత్తరం వైపు స్థలం ఉంచి వాలు వరండా నిర్మించుకోవటం మేలు.

ఈశాన్యం 90 డిగ్రీలు ఉన్నా, కొంత పెరిగినా మంచిది. ఉత్తర దిశ లేకుండా ఎగుడు దిగుడుగా ఉండకూడదు. పగుళ్ళు ఏర్పడినా వెంటనే సరిచేయాలి. ఉత్తరాన ఎక్కువ స్థలం (ఉంటే) ఆర్థిక లాభం, స్త్రీ ప్రాభల్యం ఉంటుంది. ఉత్తర ప్రహారీ గోడ సింహద్వారం కంటే ఎత్తు ఉండకూడదు. దక్షిణం గదుల కంటే ఉత్తరం గదులు కొంచెం తక్కువగా ఉండాలి.

ఉత్తర వాయువ్యం లేదా ఆగ్నేయ నైరుతి వాలులో భవనం ఏర్పాటు చేసుకోవాలి. ఆగ్నేయంలో వంట గది, ఈశాన్యంలో బావి ఉండాలి. ఉత్తరం వైపు గోడపై ఎటువంటి బరువు వేయరాదు. ఉత్తరం గోడపై శ్లాబ్ వేయరాదు. ఖాళీ ఉంచి నిర్మించుకోవాలి. ఉత్తర ప్రధాన ద్వారపు ఇంటిని గజాయముగా వాస్తు శాస్త్రం పేర్కొంది, ఉత్తరం వైపు స్థలం శుచిగా, ఎటువంటి బరువులేకుండా ఉంచాలి. చెత్త పాత సామాను వేయుటం కూడదు. ఉత్తరం కుబేర స్థానం, బుధ గ్రహం శాస్త్ర ప్రకారం నీటి స్థానం.



ఉత్తరం వైపు ఇల్లు



ఈశాన్యం బ్లాక్

## దక్షణ సింహద్వారం

దక్షణం సింహద్వారం ఇంటిని సింహాయంగా శాస్త్రం పేర్కొంటున్నది. ఖచ్చాతమైన సింహద్వారం ఇల్లు అన్ని విధాలుగా మేలైనదని భావించాలి. అంగుళంలో 32వ వంతు కూడా తేడా లేకుండా ఇంటిని ఈశాన్యం తిప్పకుండా నిర్మించాలి. దక్షణపు ఇల్లు సక్రమంగా నిర్మించుకున్నచో యజమాని వేగంగా దాని సత్ఫలితం పొందగలుగుతాడు.

వాస్తు దోషాలు ఉన్నాకూడా అంతే వేగంగా దుష్ఫలితాలు తాకుతాయి. ఖచ్చితమైన దక్షిణ సింహద్వారం ఇల్లు అన్ని విధాలా సత్ఫలితాలను ఇస్తుంది. దక్షిణపు ఇంటికి నాలుగువైపులా ఖాళీగా ఉంచి, ఉత్తరం, తూర్పున ఎక్కువ స్థలం ఉంచుకొని ఇల్లు నిర్మించుకోవాలి. దక్షిణం, పడమరలు వదిలేసి నిర్మించుకొన్న ఇల్లు దోషాలనిలయం అవుతుంది. అటువంటి ఇంటికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకోవటం వాంఛనీయం. దక్షిణాన సింహద్వారం ఏర్పాటు చేసుకుని ఉత్తర, తూర్పుల దిశలలో తలుపులు పెట్టుకోవాలి.

దక్షిణం గదుల కంటే ఉత్తరం గదులు, పడమర గదుల కంటే తూర్పు గదులు తక్కువ విస్తీర్ణం కలిగి ఉండాలి. గృహంలోని నీరు దక్షిణానికి పారకూడదు. దక్షిణం వైపు ఎటువంటి నీటి కుళాయిలు, పైపులు ఉండకూడదు. అలా ఉన్న యెడల అనారోగ్యాలు, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడతాయి. సింహద్వారం నైఋతి వైపు చూసిన శత్రుభయం, వంశనష్టం జరుగును. ఆగ్నేయం వైపు చూసిన దొంగలు, అగ్నివలన భయం కలుగును. వంశక్షీణత జరుగును.

దక్షిణాన మాత్రమే రోడ్డు ఉన్న యెడల దక్షిణపు బ్లాక్‌గా తీసుకోవాలి. దక్షిణ, పడమర రోడ్డు ఉన్న చెడల నైఋతి బ్లాక్‌గా తీసుకోవాలి. దక్షిణం, తూర్పు రోడ్లు ఉన్న యెడల ఆగ్నేయ బ్లాక్‌గా నిర్ణయించాలి. దక్షిణం, ఆగ్నేయం దోషాలున్న

యెడల గురు, లఘు స్థానములు మార్పు చెంది వాయువ్య దిశలో ఉన్న ఇల్లు లబ్ధి పొందుతుంది. తూర్పు, ఆగ్నేయం దోషాలున్న యెడల గురు, లఘు స్థానములు మార్పు చెంది తూర్పు వైపున ఉండే ఇల్లు పొంగి వస్తుంది.

## పడమర స్థల ఇల్లు

పడమర దిక్కుకు దిక్పాలకుడు శనిగ్రహం. పడమర ఇంటిని వృషభంగా పిలవాలి. పడమర ఇళ్లకు పడమర, దక్షిణం రోడ్డు ఉండి పడమర సింహద్వారం అయినా నైఋతి బ్లాక్‌గా పరిగణించాలి. పడమర రోడ్డు మాత్రమే ఉండి, పడమర సింహద్వారం ఉన్న యెడల పడమర బ్లాక్‌గా పరిగణించబడుతుంది. పడమర - ఉత్తరం రోడ్డు ఉండి పడమర సింహద్వారం ఉన్నా వాయవ్య బ్లాక్‌గా పరిగణించాలి. పడమర దిక్కు ఇళ్లకి అంగుళంలో 32వ వంతు కూడా కొలతను తీసుకొని ఖచ్చితమైన పడమర దిక్కుతో గృహాన్ని నిర్మించుకోవాలి. పడమర ఇళ్లకి ఈశాన్యం తెప్పటం చాలా తప్పిదం.

పడమర ఇళ్లకి వాస్తు దోషమున్న యెడల త్వరగతిన ప్రభావం ఇంటి నివాసితులపై చూపుతుంది. పడమర ఇల్లు ఖచ్చితంగా కుదిరితే, సిరి సంపదలు, పాడి పంటలు కురిపిస్తుందని శాస్త్రీయంగా తెలుస్తుంది. పడమర సింహద్వారం నైఋతిని చూసినా, నైఋతి నడక అయినా దోషపూరితమైనదిగా పరిగణించాలి.

వాయవ్య దిశ చూసినా, వాయవ్యం వైపు సింహద్వారం చూచినా దోషపూరితమైన పలు కష్టములు, లిటిగేషన్స్‌కి దారి తీస్తుంది. పడమర, దక్షిణం తక్కువ స్థలం ఉంచి, తూర్పు ఉత్తరంలో ఎక్కువ స్థలాన్ని ఉంచి కాంపౌండ్ నిర్మించి గృహాన్ని నిర్మించుకోవాలి. పడమర దిక్కు కంటే తూర్పు వైపు గదులు, దక్షిణం దిక్కు కంటే ఉత్తరం వైపు గదుల విస్తీర్ణం కొంత తగ్గించి ఉంచి నిర్మించుకోవాలి. పడమర దిక్కన నీటిని ఉంచే టాంకర్లు, బావులు ఉండరాదు. పడమరన పాయిఖానా నిర్మించకూడదు. వాయవ్యాన ఉత్తరం గోడ అనకుండా పాయిఖానా నిర్మించుకోవాలి. ఆగ్నేయాన వంట ఇల్లు ఏర్పాటు చేయవలెను. ఇంటిలో వాడుక నీరు, కాంపౌండ్‌లో వాడుక నీరు తూర్పు ఈశాన్యం లేదా ఉత్తరం వైపు పారుదల జరిగే విధంగా చేసుకోవాలి. ఆ దిక్కుల నుంచే వెలుపలికి నీరు వెళ్ళాలి. ఇంటికి వాయవ్య, ఈశాన్యాలు తెరిపిగా ఉంచాలి. ఇంటిని అనుకొని పడమర, దక్షిణం వైపు వాలు వరండాలు నిర్మించరాదు. పడమర ఇళ్లకి ఉత్తరం స్థలం కలుపుకొన్నా, సింహద్వారం నడవ అయి చెడు ఫలితాలనిస్తుంది.

పడమర దిశన ఎత్తు వృక్షములు ఉండటం మంచిది. తూర్పు, ఉత్తరం దిక్కులలో పూలచెట్లు ఏర్పాటు చేసుకోవాలి. పడమర దిశ పిల్లలకి మంచిదిగా చైనా శాస్త్రం చెబుతుంది. పడమర దిశ దోషములు ఉన్న యెడల మగ సంతానంపై చెడు ప్రభావం చూపుతుంది. గృహంలో, స్థలంలో నైఋతి కంటే ఆగ్నేయం, ఆగ్నేయం కంటే వాయవ్యం, వాయవ్యం కంటూ ఈశాన్యం పల్లంగా ఉంచి ఖచ్చితమైన పడమర దిక్కుగా సింహద్వారం దోషాలు లేకుండా నిర్మించుకోవాలి.

పడమర, నైఋతి నడవ ఏర్పడినా అనారోగ్యం, ఆర్థిక బాధలు పెరుగుతాయి. పడమర, నైఋతి పెరిగినా పెద్ద కుమారునిపై చెడు ప్రభావం చూపుతుంది. దక్షిణం, నైఋతి పెరిగినా ఆడవారిపై చెడు ఫలితాలిస్తాయి. నైఋతి, ఆగ్నేయం, వాయవ్యాలను 90 డిగ్రీలుగా ఉంచి ప్రహరీని నిర్మించవలెను.

ఈశాన్యం భాగం 90 డిగ్రీలు ఉన్నా కొంత పెరిగినా మంచిది. ఎక్కువగా పెంచరాదు.

## తూర్పు భాగం

తూర్పు మాత్రం రోడ్డు కలిగిన ఇంటిని తూర్పు ఇల్లుగా భావించాలి. తూర్పు, ఈశాన్యం రహదారులు కలిగిన ఇల్లు ఈశాన్య బ్లాకుగా పరిగణించాలి. తూర్పు, దక్షిణం రహదారులు గల ఇల్లుని ఆగ్నేయం బ్లాకుగా పరిగణించాలి. ఆగ్నేయపు బ్లాకు గృహాలను ఉపయోగిస్తే చెడు ఫలితాలొస్తాయి. తూర్పు దిక్పాలకుడు ఇంద్రుడు కాగా గ్రహం రవి. తూర్పు ఇళ్లను అయాది గృహంగా పిలవబడుతుంది.

తూర్పు సింహద్వారపు ఇళ్లకి ఖచ్చితమైన తూర్పు దిశలోనే సింహద్వారం అమర్చుకోవాలి. ఆగ్నేయం వైపు సింహద్వారం ఉన్న ఆగ్నేయంలో గేటు ఉండి నడవ ఉన్నా చోరభయాలు, భార్యాభర్తల అనుబంధం పై చెడు ప్రభావం చూపూ అవకాశం మెండుగా ఉంటుంది. అదనంగా ఋణాలు చేయడం వంటి దుష్ఫలితాలను పొందుతారు. ఈశాన్యపు సింహద్వారం వల్ల సమతుల్యత దెబ్బతింటుంది. సింహద్వారానికి రెండు వైపులా కిటికీలు లేకపోయినా కాకి చూపుగా పరిగణిస్తారు. ఇది అరిష్టమని శాస్త్రం పేర్కొంది.

ఇది నేత్రాలపై ప్రభావం చూపుతుంది. దిశలలో తప్ప ఏ దిక్కులో కూడా విడి దిశలలో సింహద్వారం ఏర్పాటు చేయకూడదు. తూర్పు సింహద్వారం పేరు ప్రతిష్ఠలను పెంచుతుంది. తూర్పు, ఉత్తరాలలో ఎక్కువ స్థలం ఉంచి దక్షిణం పడమర తక్కువ స్థలం ఉంచితే ఆ ఇంట పసిడి పంటలు, పుత్రపౌత్ర, ధనాభివృద్ధి, ఆరోగ్యపు వాతావరణం ఏర్పడుతుంది. తూర్పున స్థలం లేకుండా ఎత్తున ఇల్లు నిర్మించిన ఆ ఇంటికి ఆడపెత్తనం వస్తుంది. అనగా యజమానికి ప్రాణ నష్టం కలుగుతుంది.

## హెచ్చుతగ్గుల స్థలాలు

గృహం నిర్మించే ఏ స్థలమైనా నలుచదరంగా గానీ, దీర్ఘ చతురస్రంగా గానీ ఉండాలి. ఆ స్థలం గృహం నిర్మించటానికి అనుకూలం. అదే విధంగా గృహం చతురస్రంగా నిర్మించుకోవటం ఉత్తమం. ఏ దిక్కూ పెరగకూడదు. తరగరాదు.



1. ఈ బొమ్మలో ఈశాన్యం తగ్గింది. ఈశాన్యం తగ్గిన స్థలాల వలన ఆలోచనా పరిధి సరిగ్గా ఉండదు.



2. నైరుతి తగ్గిన స్థలాల వలన వైవాహిక జీవితంలో సమస్యలు ఎదురయ్యే అవకాశం మెండు. ఇంటి యజమానికి స్థిరత్వం తప్పుతుంది.



3. ఆగ్నేయం. నైరుతి రెండు వైపులా తగ్గిన స్థలాలు వలన వైవాహిక జీవితానికి సంబంధించిన ఆటంకాలతో పాటుగా ఆర్థిక ఇబ్బందులు కూడా తలెత్తు అవకాశం ఉంటుంది.



4. వెడల్పు ఎక్కువగా ఉన్న స్థలంలో నిర్మించిన (భద్రాసన్ కృతార్థత్వం0 కృతార్థత్వం శుభములు కలుగజేయును.



5. వాయువ్యం తగ్గిన స్థలాల వలన ప్రయాణాలు అనుకూలించవు. సహాయ సమకారాలు ఆశించిన రీతిలో లభించవు.



6. ఆగ్నేయం తగ్గిన స్థలం ఆర్థికంగా అనుకూలంగా ఉండదు.



7. ఉత్తరం తగ్గిన స్థలం వలన జీవనం సరైన రీతిలో ఉండదు.



8. తూర్పు తగ్గిన స్థలం వలన కుటుంబ పరిస్థితులు బాగుండవు. కలతలు కలిగే అవకాశం ఉంటుంది.



9. దక్షిణం తగ్గిన స్థలం వలన రాజకీయ నాయకులకు ప్రతికూల ఫలాలు ఎదురవుతాయి. ఈ స్థలంలో నివశించేవారి కీర్తి ప్రతిష్టలు తగ్గుతుంది.




పైన కనిపించే విజయవాడ పట్టణంలోది. దక్షిణం నైరుతి పోటు ఉండం
ై ఒక వాస్తు ప్రముఖుని సలహా మేరకు నై.. ..ని విడగొడుతూ ఒక ప్రహరీ

నిర్మించి ఒకగది నిర్మించారు. విచారించగా ఆ ఇంటి యజమాని, అతని భార్య అస్వస్థత వల్ల అలా చేశారని అయినా వారి బాధలు పోక ఆంజనేయస్వామి పూజలు చేశారని తెలిసింది.

శాస్త్ర ప్రకారం దీర్ఘ, చతురస్రముగా ఉన్న స్థలము ఎంచుకొని దీర్ఘ లేదా చతురస్రముగా ఇల్లు నిర్మించుకోవాలి. నాలుగు భుజాలు సమంగా లేదా రెండువైపులా సమంగా భుజాలు కల్గి ఉండాలి. అప్పడే చతురస్రము అని అనవచ్చు

1. నలు చదరం నందు ఇంటిని నిర్మిస్తే (చతురస్రే ధనాగమః) ధన లాభము కలుగుతుంది.
2. దీర్ఘ చతురస్రముగా అనగా వెడల్పు కంటే పొడుగు ఎక్కువగా ఉన్న స్థలంలో ఇంటిని నిర్మించిన (ఆయతే సిద్ధయ స్సర్వాః) సర్వ కార్యముల సిద్ధించునని శాస్త్రం చెబుతున్నది. ఇటువంటి స్థలము ఎంచుకొని చదరంగ ఆలేక దీర్ఘ చతురస్రమంగా ఇంటిని నిర్మించుకోవాలి.
3. వెడల్పు కంటే తక్కువలోతుగా ఉన్న స్థలం (భద్రాననే కృతార్థత్వం) కృతార్థములు, శుభములు కలుగును.

అలా శాస్త్రం చెబుతుండగా స్థలంలో ఒక భాగాన్ని వేరుచేస్తే చతురస్రము అవదుకదా?

మానవునికి రెండు కాళ్ళు రెండుచేతులు ఉన్నప్పుడు ఏదో ఒకటి అనారోగ్యము వల్ల తీసివేసినట్లయితే మనిషికి స్వస్తత చేకూరినట్లుగా ఎలా భావిస్తాము. అవిటివాడు అవక తప్పదు. చతురస్రాన్ని చెడగొట్టకూడదు. ఉచ్ఛం నీచంటూ ఉచ్ఛము బరువు లేకుండా నీచంలో బరువు పెట్టడంలో మానవుని కుడిభాగం ఉచ్ఛమంటూ కుడిచేయి లేదా కాలు భగవంతుడు కొన్ని అంగుళాలు పొడవు పెడితే ఎలా ఉంటుంది అన్నది ఆలోచించాలి. అందుకే చైనా శాస్త్రంలో ఒక్కరూములో సామాను మిగిలిన రూములకంటే అతిగా సామాను పెట్టకూడదని చెబుతున్నది. అలాగే ఈశాన్యం పెంచటమంటూ అడుగులు పెంచితే చతురస్రము అవదు కదా?






అలాగే ఈశాన్యం ఇంటిని తిప్పితే ఉత్తర వాయవ్యం, పశ్చిమ నైరుతి, దక్షిణ ఁగ్నేయం పెరుగుతాయి. అది దోషం కదా?

పై యిల్లు రోడ్డుపోటుకి ముందుగా గోడ దరిమిలా చెట్లు దరిమిలా డవటానికి దారి చివరలో చుట్టూ గుడిసె దరిమిలా మరలా చెట్లు ఏర్పాటు వేశారు. జీవం ఉన్న చెట్లు రెండు పర్యాయాలు అడ్డం వచ్చినట్లయింది. ఇంటిచుట్టూ చతురస్రము చెడలేదు. నెల్లూరు జిల్లాలో ఓ సిద్ధాంతి ఏర్పాటు వేసిన ఏర్పాటు పైది. అలా వాస్తు చేయటం అభినందించక తప్పదు. అలా లోచించి వాస్తు చేసి దోషం పోగొట్టాలి.

# కంపాస్ స్కూల్ (పాఠాలు)

చైనా శాస్త్రంలో ముఖ్యంగా కంపాస్ స్కూలు (పాఠ్యా) ఒకటి. చైనా వాస్తు సిద్ధాంతులు ఎక్కువగా దీనిని ఉపయోగిస్తారు.




ఇలా ఇంటిని ఎనిమిది భాగాలు చేయాలి. ఎనిమిది భాగాలు ఐచింగ్ ప్రకారం ఎనిమిది టిగ్రాముంటారు.

పుట్టిన సంవత్సరం నుంచి క్వానెంబరు తీసికొని ఏ ఇల్లు అనుకూలం ఏ భాగంలో సరిచేయాలని నిర్ణయిస్తారు. పుట్టిన సంవత్సరం చివరి రెండు అంకెలు కలిపి వచ్చిన దానిని 10 నుంచి తీసివేస్తే వచ్చేదే క్వానెంబరు.

మగవారు - 1977 ఫిబ్రవరి 5 నుంచి 1978 ఫిబ్రవరి 4 వరకు 7 + 7 = 14 = 5, 10 - 5 = 5. క్వానెంబరు 5 గా తీసుకోవాలి.

ఆడవారు 7 + 7 + 5 = 19 = 1 + 9 = 10

క్వానెంబరు ఒకటిగా తీసుకోవాలి. ఇందులో రెండు గ్రూపులుగా విభజించాలి.

తూర్పుగ్రూపు - పడమర గ్రూపు

1 - 3 - 4 - 9 - 2 - 5 - 6 - 7 - 8

ఈ పై నెంర్ల వారు ఆయా గ్రూపులుగా నిర్ణయించాలి.

| తూర్పు గ్రూపు దిక్కులు | - | పడమర గ్రూపు దిక్కులు |
|---|---|---|
| తూర్పు | | ఈశాన్యం |
| దక్షిణం | | పడమర |
| ఉత్తరం | | నైఋతి |
| ఆగ్నేయం | | వాయవ్యం |

ఆయా క్వానెంబర్ల వారికి పై విధంగా దిక్కులు అనుకూలం.

ఏ ఇల్లు ఏ నెంబరుకు అనుకూలంగా ఉంటాయి.

ఏ దిక్కు సింహద్వారం ఎలా విభజించాలి తెల్సుకుందాము.

| క్వా నెంబర్ | బాగా అనుకూలం | ఆరోగ్యం | పిల్లలు ఇబ్బందులు | కీ నెంబర్ |
|---|---|---|---|---|
| 1. | ఆగ్నేయం | తూర్పు | దక్షిణం | ఉత్తరం |
| 2 | ఈశాన్యం | పడమర | వాయవ్యం | నైరుతి |
| 3. | దక్షిణం | ఉత్తరం | ఆగ్నేయం | తూర్పు |
| 4. | ఉత్తరం | దక్షిణం | తూర్పు | ఆగ్నేయం |
| 5. | ఈశాన్యం | పడమర | వాయవ్యం | నైరుతి |
| 6. | పడమర | ఈశాన్యం | నైరుతి | వాయవ్యం |
| 7. | వాయువ్యం | నైరుతి | ఈశాన్యం | పడమర |
| 8. | నైరుతి | ఈశాన్యం | పడమర | ఈశాన్యం |
| 9. | తూర్పు | ఆగ్నేయం | ఉత్తరం | దక్షిణం |

క్వా నెంబరు ప్రకారం ఏ దిక్కులు అనుకూలమో, ఏ దిక్కులలో సింహద్వారం, పడకగది, ముఖ్యమైన గదులు ఉండాలి. ఆయా ముఖ్యమైన దిక్కులలో భాగాలలో బాత్‌రూం లావెట్రీ. రాకుండా చేసుకోవాలి. ఉదాహరణకి : తూర్పుగ్రూపు వారు, పడమర గ్రూపు ఇళ్లలో నివసిస్తూ అన్నదానికి పెద్దకుమారుడు, భార్య పుట్టిన సంవత్సరం కూడా ప్రధానంగా చూచుకోవాలి. ఇంటి యజమానికి అనుకూలం కానట్లయితే మిగిలిన ఇరువురిని ముఖ్యంగా తీసుకొని చైనా వాస్తు ప్రకారం చేయవచ్చును. దోషపరిహారం లేదా ఆయా దిక్కులను యాక్టివేట్ చేయటానికి విండ్ చైన్, క్రిస్టల్‌బాల్స్ ఇత్యాదివి అమర్చుకోవాలి. ఆగ్నేయం అనుకూలంగా ఉన్నవారికి ఆగ్నేయభాగంలో ఒక తొట్లోచెట్టు ఏర్పాటు చేస్తే అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఉత్తరం అనుకూలంగా ఉన్నవారికి ఉత్తరాన ఒక మెటల్ విండ్ చైన్ ఏర్పాటు కలిసి వస్తుంది. సంబంధిత గృహస్తుల అవసరాలను బట్టి ఆయా దిక్కుల్లో సామాను ఏర్పాటు చేయాలి.

ఏ ఏ నెంబర్ల వారికి ఏయే దిక్కులు వ్యతిరేకమో తెలుసుకోవాలి. (టేబుల్ ప్రక్క పేజీలో)

అలా కంపాస్ ద్వారా పరిశీలిస్తే ఐచింగ్ ప్రకారం ఎనిమిది టి గ్రాములు ఇలా ఉంటాయి. వీటి ప్రకారం సింహద్వారం బట్టి ఎనిమిది రకాల గృహాలు పరిశీలిద్దాం. చైనీయుల పాక్యాలో ఈ ఎనిమిది టి గ్రాములు ఉంటాయి. వాటి ద్వారా జీవిత మనుగడ ముడిబడి ఉంటుంది. ప్రధానంగా నాలుగు రకాల గుర్తులు ఆధారంగా ఇన్ మరియు యాంగ్‌లను బట్టి చూసుకోవాలి.

| నెం. | మరణం | విపత్తు | చెడు | బాగా చెడు |
|---|---|---|---|---|
| 1. | మరణం | వాయవ్యం | నైరుతి | ఈశాన్యం |
| 2. | ఆగ్నేయం | దక్షిణం | ఉత్తరం | తూర్పు |
| 3. | వాయవ్యం | ఈశాన్యం | పడమర | నైరుతి |
| 4. | నైరుతి | పడమర | ఈశాన్యం | వాయవ్యం |
| 5. | ఆగ్నేయం | దక్షిణం | ఉత్తరం | తూర్పు |
| 6. | తూర్పు | ఉత్తరం | దక్షిణం | ఆగ్నేయం |
| 7. | దక్షిణం | ఆగ్నేయం | తూర్పు | ఉత్తరం |
| 8. | ఉత్తరం | తూర్పు | ఆగ్నేయం | దక్షిణం |
| 9. | పడమర | ఈశాన్యం | నైరుతి | వాయవ్యం |

కోత ఏర్పడే రెండు గీతలు దీనినే డబల్ ఇన్ అంటారు.

___ ___

___ ___

కోత లేని రెండు లైన్లు దీనినే డబల్ యాంగ్ అంటారు.

________

________

ఇన్ నుంచి యాంగ్‌గా మారటం, దీనిలో ఇన్ తక్కువ.

________

___ ___

దీనిలో యాంగ్ తక్కువ యాంగ్ నుంచి ఇన్‌గా మారటం

___ ___

________

చైన్ వాయవ్యం

________

________

________

సన్ (ఆగ్నేయం)

________

________

___ ___

టుయ్(పడమర)



కాన్ (ఉత్తరం)



లీ (దక్షిణం)



కెన్ (ఈశాన్యం)



చెన్ (తూర్పు)



కన్ (నైరుతి)



ఇది పాక్వాకి ప్రధాన ఐచింగ్ గ్రాములు. ఇలా ఎనిమిది రకాల గృహాలను విడగొట్టాలి. పాక్వాకి ప్రధానంగా ఎనిమిది ముఖాల సింబల్ ఉంటుంది. దీనికి పై భాగాన్ని దక్షిణం దిక్కుగా సింబల్‌ను గృహంపైన లేదా ఒక గదిపైన ఉపయోగించి ఏభాగం పుట్టిన సంవత్సరం ప్రకారం ఎవరికి మంచిది అనే విషయం నిర్ణయించాలి. ఇలా ఉపయోగించటం ద్వారా ఫెంగ్ షూయి చేసి ఆ ఇంటిలో శాంతి హర్మ్యాలను పెంపొందించుకొనవచ్చును.

అన్నింటి కంటే ప్రధానమైనది 'ఊషింగ్'లోని ఏదు పదార్థాలు. అవి నిప్పు, భూమి, ఉడ్, నీరు, మెటల్. ఈ ఐదు పదార్థాలు ఐదు రకాల 'ఛీ' (ప్రాణ) ని పెంచుతుంది. ఫెంగ్ షూయి చేసే ముందుగా వారి నక్షత్రాల దిశలు పరిశీలించాల్సిన అవసరం ఉంటుంది.

**ఉడ్ :** ఉడ్ ది సృష్టించే తత్వం. మార్పులు చేస్తుంది. ఎక్కువగా ఉడ్ ఉన్నవారు ఏదో ఒక విధమైన కాల్పనిక శక్తి అంటే ఆర్టులో ప్రావీణ్యత కలిగి ఉంటారు. ఉడ్‌లో పలు రకాలు ఉంటాయి.

అందులో సులభంగా వంగేవి, మెత్తగా ఉండేవి, గట్టిగా ఉండేవి ఉంటాయి. అదే విధంగా మనుష్యుల తత్వం కూడా వివిధ విధానాలుగా ఉంటాయి. సంఘంలో తిరిగేవారిలో జనసామాన్యతత్వం ఉంటుంది. ఉడ్ ఆకుపచ్చ రంగును ప్రతిబింభిస్తుంది. తూర్పు దిక్కు, పుట్టుక, పసితనాన్ని చూపిస్తుంది

నిప్పు : ఇది శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. అయితే నిప్పుతో చెలగాటం కూడదు. అతిగా నిప్పుఉండటం వలన అనర్థం కలుగవచ్చు . ఇది వెచ్చదనాన్ని, ఉల్లాసాన్ని ఇస్తుంది. అయినా తగలబెట్టటం, వినాశనం కల్గించటం నిప్పు వలన కలుగుతుంది. నిప్పు సహజ సిద్ధమైన నాయకత్వ లక్షణాలు కల్గిస్తుంది. ఎండాకాలం, ఎరుపు, దక్షిణం మరియు పక్షిస్థితి నిప్పుప్రభావం కలిగి ఉంటాయి.

యర్తు : ఇది ధృఢత్వం ఇస్తుంది. రియల్ ఎస్టేట్‌కి, విధికి, ఓర్పు, నిజాయితీ, న్యాయాన్ని ప్రతిబింభిస్తుంది. దేనినైనా ధైర్యంగా ఎదుర్కొనేతత్వం ఉంటుంది. పసుపురంగు, గృహం నడిబొడ్డు, యవ్వనదశ యర్తును ప్రతిబింభిస్తాయని శాస్త్రం చెబుతున్నది.

మెటల్ : మెటల్ ఫలాన్ని ఇస్తుంది. వ్యాపారం, విజయానికి మారుపేరు. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది. మెటల్‌తోనే కత్తి, కొడవలి వంటి సాధనాలు ఉంటాయి. అవి వినాశనానికి హేతువులు. తెలుపు, బంగారం రంగు మెటల్‌కు గుర్తులు. వసంతకాలం, పడమర దిక్కు, మధ్య వయస్సును ఇది ప్రతిబింభిస్తుంది.

నీరు : ఇది సమాచారం, గ్రంధ పరిశోధన, వివిధ విషయాల గురించి కూలంకషంగా తెలుసుకోవటానికిని గుర్తు. నీటి వలన వర్షం కురిసి మేలు చేస్తుంది. కొన్ని సందర్భాలలో కుంభవృష్టిగా మారి వినాశనానికి హేతువు అవుతుంది. నీరు స్వతహాసిద్ధంగా పోషక వస్తువు. నలుపు రంగు, చలికాలం, ఉత్తరం నీటికి గుర్తులు. జీవితంలో వృద్ధ దశ నీటిని ప్రతిబింబిస్తుంది.

పంచభూతాల ప్రభాంవంపై చైనీయులకు అపారమైన నమ్మకం ఉంది. బ్యాలెన్స్, మ్యూరెస్‌మెంట్ ప్రధానంగా చూసుకుంటారు. మెటల్ కాలంలో, ఉడ్ సంవత్సరంలో పుట్టినవారి గురించి పరిశీలిద్దాం. మెటల్ ఉడ్‌కు హాని కల్గిస్తుంది. కనుక ఉడ్‌ను పెంచే నీరు ఉపయోగించాలి. నల్లరంగు, ఫౌంటైన్ వంటి వస్తువులు వాడటం ద్వారా బ్యాలెన్స్ చేసుకోవచ్చు. అదే విధంగా నీటి స్థానమైన ఉత్తరం తప్పకుండా ఉండాలి. టైమ్, నెల రెండూ మెటల్ అయిన సందర్భంలో రోజు, నెలను చూసుకుని ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేసుకోవాలి.

వివిధ దిక్కులలో ఉండే ఉడ్ ఎలిమెంట్స్ మనిషి ఎలిమెంట్స్ గమనించి

గృహంలో తగ్గినవాటిని పెంచాలి. అదే విధంగా ఎక్కువగా ఉన్నవాటిని తగ్గేవిధంగా చర్యలు చేపట్టి సమతుల్యత పొందాల్సిఉంటుంది. ఇందుకోసం తగిన వస్తువులను ఏర్పాటు చేయాల్సిఉంటుంది. ఫైర్ సంవత్సరంలో పుట్టినవారికి ఇంటిలో తగిన మొక్కలు ఏర్పాటు చేసుకోవటం మేలు కలుగజేస్తుంది. ఉడ్-ఫైర్‌కు ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఈ విధంగా మనిషికి, గృహంతో సమతుల్యత సాధించాలి. అదే విధంగా ఎక్కువ నీటి వాతావరణం కల్గించే వస్తువులను తగ్గించాలి. నలుపు రంగు ఉపయోగించతగదు. ఇలా ఫెంగ్‌షూయి చేయటం ద్వారా సమతుల్యత, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకునేందుకు గృహస్తులకు వీలు కలుగుతుంది.

టి గ్రామ్స్

ఛైన్-క్రియేటివిటి

సింబల్-స్వర్గం

ప్రధానాంశం-బలం, శక్తి

ఎలిమెంట్-ఆకాశం

కోతలేని మూడు గీతలను ఛైన్ అంటారు. ఇది వాయవ్యభాగాన ఉంటుంది. ఈ భాగం సంబంధిత ఇంటి యజమానికి చెందినది. ఈ భాగంలో యజమాని పడకగది, ఆఫీసు లేదా ముఖ్యగది ఉండాలి. ఇంటిలో ఈ భాగం బలమైనది. శక్తి, భద్రత గలది. ఇది గుర్రపుభాగంగా పేరు.

కన్

గుర్తు-భూమి

ముఖ్యమైనది-విధేయత

ఎలిమెంట్-యర్తు

తెంపులు ఉండే మూడు గీతలు కన్. ఇది నైరుతి భాగం. భార్యాభర్తల అనుబంధం, వివాహసంబంధిత అంశాలను ప్రభావితం చేస్తుంది. ఇది గృహ యజమానిరాలుకు సంబంధించిన స్థానం-మహిళల స్థానం. అందువలన వంటగది మహిళలు వాడే పరికరాలు ఉంచేందుకు ఇది అనువైన స్థానం. ఇది యర్తుస్థానం. వృషభస్థానం కూడాను. అందువలన ఇది బలమైనది.

ఛెన్

గుర్తు-పిడుగు

ముఖ్యమైనది-అభివృద్ధి

ఎలిమెంట్-ఉడ్

పైభాగాన రెండు తెంపులు, క్రింది భాగాన తెంపులేని గీతలు గుర్తు. ఇది తూర్పు భాగం, పెద్దకుమారుని స్థానం. పడకగది ఉండాల్సిన ప్రదేశం కూడాను. చెడు, దృఢమైన నిర్ణయాలు అందించే స్థానం ఇది. డ్రాగన్ స్థానం.

సన్

సింబల్-గాలి

ముఖ్యమైనది-సులభంగా గ్రహించటం

ఎలిమెంట్-ఉడ్

పై భాగాన తెంపులేని రెండు గీతలు, క్రింది భాగాన తెంపు ఉండే ఒక గీత ఛైన్ సింబల్. ఇది ఆగ్నేయ భాగం, పెద్ద కుమార్తె స్థానం. పెద్ద కుమార్తె పడకగది ఇక్కడ ఏర్పాటు చేయటం వాంఛనీయం. మేధాశక్తి, అంతర్గత శక్తి కలిగి ఉండేస్థానం. కోడి స్థానం ఇదే.

కన్

సింబల్-నీరు

ముఖ్యమైనది-చిక్కులలో పెట్టడం

ఎలిమంట్-నీరు

పైన, క్రింద తెంపులు ఉన్నగీతల మధ్య తెంపులేని గీత ఉండటం కన్‌కిగుర్తు. ఇది ఉత్తర భాగం. మధ్య కుమారుని స్థానం. పడకగది ఉత్తరం వైపున ఉండాలి. నీటి స్థానం. కోరికలు, జీవిత గమనాన్ని సూచిస్తుంది. గట్టిపని చూపటమేగాక వృత్తి, వంచనకు గుర్తు.

లీ

సింబల్-నిప్పు

ముఖ్యమెనది-అపారమైన

ఎలిమెంట్-నిప్పు

రెండు తెంపులేని గీతల మధ్య ఉన్న ఒక తెంపుఉన్న గీత లీకి గుర్తు. ఇది దక్షిణ భాగాన ఉంటుంది. మధ్య కుమార్తె స్థానం. ఆమె పడక గదికి ఈ దిశ అనుకూలం. అందం-వేడి-ఎండినసవ్వును సూచిస్తుంది. ప్రకాశానికి, విజయానికి చిహ్నం.

కెన్

సింబల్-పర్వతాలు

ముఖ్యమైనది-విశ్రాంతి

ఎలిమెంట్-నిప్పు

పై భాగాన తెంపులేని గీత, క్రింది భాగాన రెండు తెంపులు ఉన్నగీతలు గుర్తు. ఈశాన్య భాగం. చివరి కుమారుడు స్థానం. కనిష్టపుత్రుడు ఈ స్థానంలో ఉండాలి. ఏకాంత స్థలం. సహజత్వంను సూచిస్తుంది.

టుయ్

సింబల్-నీరు

ముఖ్యమైనది-ఆనందం

ఎలిమెంట్-ఎండిన చెరువు

పైభాగాన తెంపు ఉన్న గీత, క్రింద రెండు తెంపులు లేని గీతలు గుర్తు. పడమర దిశ చిన్న కుమార్తె స్థానం. సంతోషం, ఆనందం, ఆహ్లాదం, సంతృప్తిని సూచిస్తుంది.

ఫాక్వాను ఫాక్వా నెంబరు ద్వారా సరిచేసుకోవటం ద్వారా అన్ని విధాలా అనుకూలమైన వాతావరణం పొందవచ్చును. వివిధ సంవత్సరాల పుట్టుకను బట్టి ఆయా సంవత్సరాలు పుట్టుక ప్రకారం బాగుంటుంది.

| ఇల్లు | వెనుకతలుపు | ముందుతలుపు |
|---|---|---|
| లీ | దక్షిణం | ఉత్తరం |
| కున్ | నైరుతి | ఈశాన్యం |
| టూయ్ | పడమర | తూర్పు |
| ఛైన్ | వాయువ్యం | ఆగ్నేయం |
| కన్ | ఉత్తరం | దక్షిణం |
| వెన్ | ఈశాన్యం | నైరుతి |
| చెన్ | తూర్పు | పడమర |
| సన్ | ఆగ్నేయం | వాయువ్యం |

వెనుక తలుపు ముందు తలుపులను బట్టి ఏవిధమైన ఇల్లో కనుగొనాలి.

పుట్టినకాలం

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటలు : ఉడ్

మధ్యాహ్నం 1నుండి 3 గంటలు : ఉడ్

మధ్యాహ్నం 3 నుండి ఉదయం 5 గంటలు : నిప్పు

ఉదయం 7 నుంచి ఉదయం 9 గంటలు : యర్తు

ఉదయం 9 నుంచి ఉదయం 11 గంటలు: యర్తు

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటలు : మెటల్

మధ్యాహ్నం 1 నుంచి మధ్యాహ్నం 3 గంటలు : మెటల్

మధ్యాహ్నం 3 నుంచి మధ్యాహ్నం 5 గంటలు : వాటర్

సాయంత్రం 5 నుంచి రాత్రి 7గంటలు : వాటర్

రాత్రి 7 గంటలు నుంచి రాత్రి 9 గంటలు : వాటర్

రాత్రి 9 గంటల నుంచి రాత్రి 11 గంటలు : వాటర్

పుట్టిన టైమ్‌ను ఈ పట్టికను బట్టి తెలుపుకొని చూడాలి.

పుట్టిన సంవత్సరాన్ని బట్టి ఏఇల్లు అనుకూలమో తొలుత తెలుసుకోవాలి.

| ఇల్లు | గ్రూపు | వెనుకతలుపు | క్వానెంబర్ |
|---|---|---|---|
| లీ | తూర్పు | దక్షిణం | 9 |
| కన్ | తూర్పు | ఉత్తరం | 1 |
| కెన్ | పడమర | ఈశాన్యం | 8 |
| కున్ | పడమర | నైరుతి | 5.2 |
| సన్ | తూర్పు | ఆగ్నేయం | 4 |
| చెన్ | తూర్పు | తూర్పు | 3 |
| టాయ్ | పడమర | పడమర | 7 |
| ఛైన్ | పడమర | వాయువ్యం | 6 |

మగ- 1946 వ సంవత్సరం - క్వానెంబర్ : 9

ఆడ- 1946 వ సంవత్సరం - క్వానెంబర్ : 6

ఈ విషయాలు పరిగణలోకి తీసుకొని గృహయజమాని పుట్టిన సంవత్సరాన్ని బట్టి సర్కిల్ పరిశీలించాలి. వినాశనకరమైన సర్కిల్ ఉన్నదేమో తెలుసుకోవాల్సిఉంటుంది. ఒక వేళ ఇంటి యజమాని పుట్టిన సంవత్సరాన్ని బట్టి ఇల్లు సరైనది కానట్లైతే గృహిణి పెద్ద కుమారుని సంవత్సరం ఆధారంగా తోసుకోవాలి. లేదా తగిన ఫెంగ్ షూయి వస్తువులను ఎంచుకొని ఏర్పాటు చేయటం ద్వారా దుష్టశక్తులను తగ్గించాల్సి ఉంటుంది.

లీ- ఇంటిలో 1946 లో పుట్టినవారైతే అగ్ని సఖ్యంగా ఉంటాం. అతని

భార్య 1949 వ సంవత్సరంలో పుట్టినట్లయితే వారి దాంపత్యం అనుకూలంగా, ఆదర్శప్రాయంగా ఉటుంది. అదే విధంగా వివిధ గదుల ఫాక్వాను ఉపయోగించి ఆ గదిలో ఉండేవారి పుట్టిన సంవత్సరాన్ని బట్టి ఆ రూమ్‌లు చేయాలి.

**లోషు**

లోషూలో ఒరిజినల్ స్థానాలు ఈ పట్టికలో చూపినట్లు

| | | |
|---|---|---|
| 4 | 9 | 2 |
| 3 | 5 | 7 |
| 8 | 1 | 6 |

ఆయా క్వొనెంబర్లకి పై సూచికలో ఉన్నట్లుగా లోషూ పరికరంలో ఉంటాయి. ఆ నెంబర్ల వాలికి పై విధంగా కీ స్థానాలంటారు. ఈ లోషులో నక్షత్రాలు ప్రతి ఇరువది సంవత్సరాలకి. ప్రతి సంవత్సరానికి, ప్రతినెల, ప్రతి రోజు స్థానాలు మారుతూ ఉంటాయి. ప్రధానంగా సంవత్సరం, నెల స్టార్ చూచుకోవాలి. ఆయా నక్షత్రాల కదలికల ప్రభావాలు ఇంటిపై పడతాయి. మంచి నక్షత్రాలు అనుకూల వాతావరణం, చెడు నక్షత్రాలు చెడు ఫలితాలు ఇస్తాయి. ఇలా రాబోయే కాలం గురించి తెల్సుకొని ఆ నక్షత్ర ప్రభావం పెంచుకోవటం, తగ్గించుకోవటం చేయాలి.

1984 సంవత్సరం నుండి 2003 వరకు నక్షత్రాలు ఇలా ఉంటాయి.

| | | |
|---|---|---|
| 6 | 2 | 4 |
| 5 | 7 | 9 |
| 1 | 3 | 8 |

1999వ సంవత్సరంలో నక్షత్రాలు ఇలా ప్రక్క పేజీలో చూపిన టేబుల్ ప్రకారం ఉంటాయి. ఇలా ఏ నెలకైనా ఆ సంవత్సరంలో పరిశీలించి సరిపోల్చుకోవచ్చును. ఉదాహరణకు సెప్టెంబరు మాసాన్ని తీసుకోండి. ఆ నెలలో నక్షత్రాలు ఈ క్రింది టేబుల్‌లో చూపిన విధంగా ఉంటాయి.

| | | |
|---|---|---|
| $9_9$ | $5_5$ | $7_7$ |
| $8_8$ | $1_1$ | $3_3$ |
| $4_4$ | $6_6$ | $2_2$ |

నక్షత్రాలలో భూమి కేటగిర ఇది 5 తీవ్ర సంక్షోభం తెస్తుంది. కాగా 2 అనారోగ్యాన్ని కల్గిస్తుంది. ఈ టేబుల్ ప్రకారం పరిశీలిస్తే దక్షిణం వైపు రూంలో నిద్రించేవారు, దక్షిణం సింహద్వారం ఉన్నవారు ఇబ్బందులకు గురవుతారు. అదే

విధంగా వాయువ్యభాగం కూడా అనారోగ్యాన్ని కలుగజేస్తుంది.

మార్చి మాసాన్ని పరిశీలిస్తే నక్షత్రాలు ఈ టేబుల్‌లో చూపిన విధంగా అమరి ఉంటాయి.

| | | |
|---|---|---|
| $9^6$ | $5^2$ | $7^4$ |
| $8^5$ | $1^7$ | $3^9$ |
| $4^1$ | $6^3$ | $2^8$ |

ఈ టేబుల్ ప్రకారం దక్షిణం, తూర్పు భాగాలలో పడకగది, సింహద్వారం ఉన్నట్లయితే దుష్ఫలితాలు ఎదురవుతాయి. అందువలన భూమితత్వం నక్షత్రాలు అయిన 2, 5 ప్రభావం తగ్గించేందుకు ఆయా సంవత్సరం లేదా నెలలో భూమి తత్వ నక్షత్రాలను బలహీన పరచే మెటల్ బొమ్మలు లేదా వస్తువులను ఏర్పాటు చేయాలి. అదే విధంగా ఎరుపు, పసుపు రంగుల బొమ్మలు ఉన్నట్లయితే వాటిని తొలగించటం మేలు.

అదే విధంగా మీ క్వా - నంబరు ప్రకారం పడక గది, మీరు ఎక్కువగా గడిపే లివింగ్ రూం. సింహద్వారం ఉండే నెంబర్ల వలన మీకు ఇబ్బంది కలుగకుండా వస్తువులు ఏర్పాటు చేయాలి.

అదే విధంగా మీ క్వా - నంబరు సంవత్సరం ఎలిమెంట్‌ను మీరు ఉండే గదిలో నక్షత్రాలలో చెడా మంచా అన్నది ఆలోచించాలి. మీకు ఇబ్బందికరంగా ఉంటే సదరు నక్షత్రాలను బలహీనపరిచే వస్తువులను ఏర్పాటుచేసుకోవాలి. ఉదాహరణకి మీ క్వానెంబరు, ఎలిమెంట్, మెటల్ ఉంటే ఫైర అదికంగా ఏర్పడేట్లయితే ఆ నక్షత్రంను పంచబూతాల వినాశన, సరైన సర్కిల్ ఆధారంగా వస్తువులని ఏర్పాటుచేసుకొని ఇబ్బందులు తొలగించాలి. అలాగే 3 ఇరిటేషన్ ఇస్తుంది. 9 ఫైర నక్షత్రం ఈ రెండూ కలయిక ఫైర్ యాక్సిడెంట్‌ని సూచిస్తుంది. జాగ్రత్తలు తీసుకోవాలి.

ఉదాహరణకు - మీ క్వా నెంబర్‌కు మెటల్ స్వభావం ఉంటే అక్కడ నిప్పు ప్రభావం అధికంగా ఉండే నెంబర్లున్నవా అన్నది గమనించాలి. ఈ విషయం గమనించి అలా ఉంటే ఉడ్ వస్తువులు తొలగించి, నీరు లేదా భూతత్వం కలిగిన వస్తువులు ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమానికి పంచ భూతాల సరైన, వినాశన చక్రాలను ఆధారంగా తీసుకోవాలి.

## శాస్త్ర పూర్వాపరాలు

మన భారతీయ శాస్త్రం పరిశీలిస్తే మూడు రకాలైన ఆలోచనలు ఉన్నాయి. 1 అలంకార రూపు 2. స్టెల్లార్ వ్యవస్థ (నక్షత్రాలు) 3. వాస్తు పురుష మండల వ్యవస్థ.

2000 సంవత్సరాల క్రితం ఈ మూడింటికి కలిపి మయ మతం అనే పేరుతో ఉండేది. 2, 3 శతాబ్దంలో బృహ సంహిత, వరాహమీరుడు, వాస్తు శాస్త్రాలు వెలువడ్డాయి. 4, 5 శతాబ్దాలలో గుప్తా పిరియడ్, సన్నత కుమార వాస్తు, విశ్వకర్మ, నారద మతాలు వచ్చాయి.

5, 6 శతాబ్దములలో రత్నశిల్ప శాస్త్రం ఏర్పడింది. 9వ శతాబ్దంలో ఆగమ శాస్త్రం వెలువడింది. 10వ శతాబ్దంలో చాలా కాలం తరువాత ఈశాన్య గురుదేవ శాస్త్రం వెలువడింది. 11వ శతాబ్దంలో ధారాబొజదారు వ్రాసిన సమరాంగ సూత్రధార వెలుగులోకి వచ్చింది.

ఈ శాస్త్రం బెర్లిన్ (జర్మన్) దేశంలో జర్మన్ భాషలో ముద్రించబడి అక్కడ ప్రచారంలోకి వచ్చింది. 12, 13వ శతాబ్దాలలో అపరాజిత పృత్స ప్రశ్నలలో వెలువడింది. 14, 15 శతాబ్దములో ప్రసాద మండలి మరియు వాస్తు రాజా వల్లభం వెలువడ్డాయి. 16వ శతాబ్దంలో మనుష్యాలయ చంద్రిక (మళయాళం) వెలువడింది. 17వ శతాబ్దంలో వాస్తు ఉపనిషత్ (వరియా స్కూల్) వెలువడింది. మిస్ ఎలిస్ బొర్నర్ (103) అనే ఆస్ట్రియా (హిట్లర్ స్వదేశము) దేశానికి చెందిన మహిళ ఈ పుస్తకాన్ని ఇంగ్లీష్, జర్మనీ భాషలలో అనువదించారు.

శాంతినికేతన్‌లో అధ్యాపకురాలుగా పనిచేసిన ఈమె భారతదేశంలో ఉండగా వాస్తు శాస్త్రం పట్ల ఆకర్షితులయ్యారు. 1830లో బి. రామరాజు ఇంగ్లీషు భాషలో వాస్తు శాస్త్రం పేరుతో ఒక గ్రంథం అందించారు.

1916లో తమిళనాడుకు చెందిన ప్రొఫెసర్ ఆనందకుమార స్వామి ఇండియన్ ఆర్కిటెక్చర్ అనే పేరున 20 భాగాలను అందించారు. ఈయన రచనలలో డాన్స్ ఆఫ్ శివ, విత్ కాస్మిక్ రేసెస్‌గా బహు ప్రచారం పొందింది. 1949లో తారపథ భట్టాచార్య కానెన్స్ ఆఫ్ ఇండియన్ ఆర్కిట్రక్చర్ అనే పేరుతో వాస్తు గ్రంథాన్ని అందించారు. 1946లో పంకాట్ యూనివర్సల్ అనే గ్రంథాన్ని డి. ఎన్ శుక్లా వ్రాశారు.

కాప్రికాన్ అమెరికా తావో ఫిజిక్స్ వెలువడింది. 1917లో రిటైర్డ్ ఇంజనీరు ఎ.వి. త్యాగరాజఅయ్యర్, 'ఇండియన్ ఆర్కిటెక్చర్' అనే గ్రంథాన్ని, 1947లో శ్రీ అరవిందయోగి సిగ్నిఫికెన్స్ ఆఫ్ ఇండియా' అని, 1946లో జి.కె. పిళ్లై 'ది వే ఆఫ్ శిల్పిస్' అనే గ్రంథాలు పరిశీలనాత్మకంగా వెలువరించారు.

16వ శతాబ్దంలో 'మనుస్యాలయ చంద్రిక' వెలువడే వరకు గ్రామాలకి రాజ ప్రచారాలకి దేవాలయాలకి మాత్రమే వాస్తు పరిమితి అయింది. రాజు గారి గృహం, గ్రామ దేవాలయం వాస్తు ప్రకారం ఉన్నట్లయితే ప్రజలందరికీ మేలు కలుగుతుంది అనే భావము ఉండేది. అయితే 'మనుష్యా లయ చంద్రిక' వెలువడిన దరిమిలా సామాన్య మానవులకు కూడ వాస్తు అనేది ప్రారంభమైనది.

ఆర్థియన్ స్నాడ్ గ్రాస్ అనే విదేశీయుడు ఆస్ట్రేలియాలో సిడ్నీ యూనివర్సిటీలో భారతీయ వాస్తుపై డాక్టరేట్ చేశారు.

భారతీయ వాస్త పూర్వాపరాలు ఇలా ఉన్నా డాక్టరేట్ చేసే వారు చోళ, కాకతీయ ఆర్కిటెక్చర్ అనుసరిస్తున్నామని చెప్పడం తప్ప, భారత వాస్తు సాహిత్యం మరచి, విదేశీ సాహిత్యం అవుపోసన పడుతున్నట్లు అర్థమవుతోంది. ఆరోథ ఆర్కిటెక్చర్, నగర, ద్రవిడా ఆర్కిటెక్చర్‌ను అనుసరించకుండా ఉత్తర, దక్షిణ దేవాలయాలు నిర్మితమయ్యాయని కూడా ఉంది.

భారతీయ వాస్తు శాస్త్రం ప్రకారం సుమారు 75 రచనలు వెలుగులోకి వచ్చాయి. భారతీయ వాస్తుతో పోలికలు ఉన్న చైనా దేశ వాస్తు - ఫెంగ్ షూయిలో

నాలుగు స్కూల్స్ ఉన్నది.

1. బ్లాక్ హట్ ఫెంగ్ షూయి
2. ఫారమ్ స్టైల్ (అలంకార రూపు)
3. అంతర్భాగము పాకాలు. (కాంపస్)
4. స్టార్ సిస్టమ్

చైనా వాస్తు పురాతన వాస్తు శాస్త్రం ఫెంగ్‌షూయి. ఫెంగ్ అనగా గాలి, షూయి అనగా నీరు. పంచ భూతములను పరిగణనలోకి తీసుకొని యన్ (రాత్రి, స్త్రీ నలుపు, మానవులలో కన్పించని భాగం), యాంగ్ (పగలు, పురుషుడు, తెలుపు, మనిషిలో కన్పించే ఆకారం)ల కలయికతో విశ్వం ఏర్పడుతుందని ఫెంగ్ షూయి మూల సూత్రం. అలాగే స్థలాలు, భవనాలు, ఇన్‌యాంగ్‌లుగా రెండు రకాలు. భూమిలో ఉన్న గుప్త శక్తి వినియోగించుకోవటమే ఫెంగ్‌షూయిలో ప్రధానము.

ది ఎలిమెంట్స్ ఆఫ్ ఫెంగ్‌షూయి సమగ్రంథకర్త జాన్ యో బ్రెయిన్ చైనా మరియు ఆసియా ఖండ దేశముల మత, సాంస్కృతిక మరియు వేదాంత విషయాలను, ఐచింగ్, చైనా సమైక్య లిజెండ్ లైన్స్ ఆఫ్ డిస్సినిగా రచనలు అందించారు.

ఎయితల్ యమ్మెస్ట్ 1978లో ఫెంగ్‌షూయి సమగ్ర చరిత్ర అందించారు. విలియం స్పేయర్ 2, మూన్ హకోక్ 2, స్టెపెన్ కిష్వర్ 2, సారారోజ్ బక్, వాల్టర్ డెల్లక్, రాఫిల్ సెమ్సెనన్స్, ఈవ్‌లిన్ లిప్, లిల్లియన్, టూ1 లిమాండ్‌లో తదితరులు ఫెంగ్‌షూయి గురించి పలు గ్రంథాలు రచించారు.

మాస్టర్ ఖాన్స్ హాంకాంగ్ యూనివర్సిటీలో ఫెంగ్‌షూయి పై సమగ్ర పరిశోధన జరిపి డాక్టరేట్ పొందారు. చైనా వాస్తు ఫెంగ్‌షూయి ప్రధానంగా సిమెట్రీకి ప్రాధాన్యత ఇచ్చారు. క్రిస్టల్ బాల్స్, గాలిమరలు, కాంతి దీపాల ద్వారా దోషాల నివారణ, రంగులతో దోష నివారణలో ఫెంగ్‌షూయి చాలా ప్రాముఖ్యత నోచుకుంది. వాస్తు శాస్త్రీయమైనది. చైనా వాస్తు ఫెంగ్‌షూయి శాస్త్రీయమైన ఒక కళగా చెప్పకోవటం మరింత సబబుగా ఉంటుంది.

# పంచభూతాలు, వాటి చిహ్నాలు
## 1900 - 2000

| తత్వం | చిహ్నం | సంవత్సరం |
|---|---|---|
| మెటల్ | మూషికం | జనవరి 31, 1900 - ఫిబ్రవరి 18, 1901 |
| మెటల్ | వృషభం | ఫిబ్రవరి 19, 1901 - ఫిబ్రవరి 7, 1902 |
| వాటర్ | పులి | ఫిబ్రవరి 8, 1902 - జనవరి 28, 1903 |
| వాటర్ | కుందేలు | జనవరి 29, 1903 - ఫిబ్రవరి 15, 1904 |
| ఉడ్ | డ్రాగన్ | ఫిబ్రవరి 16, 1904 - ఫిబ్రవరి 3, 1905 |
| ఉడ్ | సర్పం | ఫిబ్రవరి 4, 1905 - జనవరి 24, 1906 |
| ఫైర్ | అశ్వం | జనవరి 15, 1906 - ఫిబ్రవరి 12, 1907 |
| ఫైర్ | గొర్రె | ఫిబ్రవరి 13, 1907 - ఫిబవరి 1, 1907 |
| యర్తు | మర్కటం | ఫిబ్రవరి 2, 1908 - జనవరి 21, 1909 |
| యర్తు | రూస్టర్ | జనవరి 22, 1909 - ఫిబ్రవరి 9, 1910 |
| మెటల్ | శునకం | ఫిబ్రవరి 10, 1910 - జనవరి 29, 1911 |
| మెటల్ | బోర్ | జనవరి 30, 1911 - ఫిబ్రవరి 17, 1912 |
| వాటర్ | మూషికం | ఫిబ్రవరి 18, 1912 - ఫిబ్రవరి 5, 1913 |
| వాటర్ | వృషభం | ఫిబ్రవరి 6, 1913 - జనవరి 25, 1914 |
| ఉడ్ | పులి | జనవరి 26, 1914 - ఫిబ్రవరి 13, 1915 |
| ఉడ్ | కుందేలు | ఫిబ్రవరి 14, 1915 - ఫిబ్రవరి 2, 1916 |
| ఫైర్ | డ్రాగన్ | ఫిబ్రవరి 3, 1916 - జనవరి 22, 1917 |
| ఫైర్ | సర్పం | జనవరి 23, 1917 - ఫిబ్రవరి 10, 1918 |
| యర్తు | అశ్వం | ఫిబ్రవరి 11, 1918 - జనవరి 31, 1919 |
| యర్తు | గొర్రె | ఫిబ్రవరి 1, 1919 - ఫిబ్రవరి 19, 1920 |
| మెటల్ | మర్కటం | ఫిబ్రవరి 20, 1920 - ఫిబ్రవరి 7, 1921 |
| మెటల్ | రూస్టర్ | ఫిబ్రవరి 8, 1921 - జనవరి 27, 1922 |
| వాటర్ | శునకం | జనవరి 28, 1922 - ఫిబ్రవరి 15, 1923 |
| వాటర్ | బోర్ | ఫిబ్రవరి 16, 1923 - ఫిబ్రవరి 4, 1924 |
| ఉడ్ | మూషికం | ఫిబ్రవరి 5, 1924 - జనవరి 24, 1925 |
| ఉడ్ | వృషభం | జనవరి 25, 1925 - ఫిబ్రవరి 12, 1926 |

| తత్వం | చిహ్నం | సంవత్సరం |
|---|---|---|
| ఫైర్ | పులి | ఫిబ్రవరి 13, 1926 - ఫిబ్రవరి 1, 1927 |
| ఫైర్ | కుందేలు | ఫిబ్రవరి 2, 1927 - జనవరి 22, 1928 |
| యర్త్ | డ్రాగన్ | జనవరి 23, 1928 ఫిబ్రవరి 9, 1929 |
| యర్త్ | సర్పం | ఫిబ్రవరి 10, 1929 - జనవరి 29, 1930 |
| మెటల్ | అశ్వం | జనవరి 30, 1930 - ఫిబ్రవరి 16, 1931 |
| మెటల్ | గొర్రె | ఫిబ్రవరి 17, 1931 - ఫిబ్రవరి 5, 1932 |
| వాటర్ | మర్కటం | ఫిబ్రవరి 6, 1932 - జనవరి 25, 1933 |
| వాటర్ | రూస్టర్ | జనవరి 26, 1933 - ఫిబ్రవరి 13, 1934 |
2. **నీరు**: ప్రతి మానవునికి అత్యంత అవసరమైంది. సహజ సిద్ధమైన పోషక శక్తి నీటిలో ఉంటుంది. నీరు ఉన్నచోట సమతలంగా వుంటుంది.అదే వరదలు వస్తే ఉగ్రరూపం దాలుస్తుంది. ఈ తత్వం మనుష్యులను నీటి మనుష్యులుగా పరిగణించాలి. వారు స్థిరంగా, లోతుగా వుంటారు లేదా కలత చెందినపుడు ఏ వినాశానికో వచ్చిన వరదలా తయారవుతారు. నీరు స్థిరంగా ఉన్నా నిప్పు భూమి తత్వాలు వచ్చినపుడు స్థితిగతులు తారుమారవుతాయి. ఆనకట్ట వేసి నీటిని అదుపు చేయాలంటే మట్టిని ఉపయోగించాలి. అందుకే నీటి తత్వంపై భూతత్వానికి ఆధిపత్యం.

3. **వృక్షం**: ఇవి ప్రకృతిలో భాగం. ప్రాణులకి అవసరం. సౌందర్యాన్ని ఇస్తాయి. ఈ వృక్ష సంపదను తినుబండారాలకి అవసరమైన వస్తువులు వండటానికి వినియోగించుకుంటాము. వృక్షంలో వుండే కొయ్యని నరికి అవసరమైన రూపంలో మలుచుకోవటానికి లోహంతో తయారైన కొడవలి, కత్తి, రంపం వంటి పరికరాలు ద్వారా చేసుకొంటాము. తద్వారా వృక్షంపై లోహానికి ఆధిపత్యం స్పష్టం అవుతున్నది. ఈ తత్వంగల వారిని ఉడ్ మాన్‌గా పేర్కొనాలి. వీరు ఆనందంగా జీవించడంతో బాటుగా, ఇతరులకి ఆనందం కలిగించే పనులు చేస్తారు. కళాపోషణ గల వారుగా పరిస్థితులకు అనుగుణంగా మారేతత్వం ఉంటుంది.

4. **అగ్ని**: హోమాలకి అగ్ని అవసరం. ఇది పవిత్రతకి గుర్తు. ప్రతి మానవునికి నీరువలె నిప్పు కూడా అవసరం. అగ్ని అంటే మానవునికి తొలి దశలో తెలియదు. చెట్లు ఒకదానికొకటి రాపిడికి గురై అడవులలో నిప్పు రేగుతుంది. నిప్పు కనిపెట్టటానికి పూర్వం మానవులు తమ ఆహారాన్ని ఒండుకోవటం

ఎరుగరు. ఒక రోజు పిడుగుపడి రగులుకొని అడవి తగలబడింది. అందులో ఉండిపోయిన కుందేళ్లు, ఇతర జంతువులు, ధాన్యం, గిజలు, కాయలు వేగాయి. వాటిని ఆరగించిన మానవులు కాల్చిన పదార్థాల రుచిని ఇష్టపడ్డారు. అడవిలో ఏర్పడిన నిప్పును నిల్వ ఉంచి వృక్ష సంపద ద్వారా దానిని ఆరకుండా చేసి వండుకోవటం, నేర్చుకున్నారు. సూర్యరశ్మిలో ఉన్న అగ్ని వల్ల భూమిపై వెలుతురు, వేడితో బాటుగా ప్రాణులకు అవసరమైన జీవశక్తి లభిస్తున్నది. ఈ అగ్ని తత్వం వ్యక్తులు ముఖ్యమైన పదవులు పొందటం, సంఘసేవ చేయటానికి సుముఖంగా ఉంటారు. అగ్ని బారిన పడిన వస్తువులు భస్మీపటలము అయి రూపాన్ని కోల్పోతాయి. అదే విధంగా ఇటువంటి తత్వపు మనుషులు కూడా ఈ లక్షణాలతో ఉంటారు. అగ్ని తత్వపు మనుష్యులను ఫైర్ మాన్ అంటారు. నిప్పు ను నీరు ఆరుపుతుంది. అందువలన నిప్పు తత్వంపై నీటి తత్వం ఆధిపత్యం వహిస్తుంది.

5. **భూమి:** భూమి నుండి జీవరాసులకు అవసరమైన గాలి, నీరు, ఆహారం, వృక్షసంపద ఉత్పత్తి అవుతుంది. అయితే భూప్రకంపనాలు విధ్వంసం రేకెత్తిస్తాయి. భూమి తత్వం మనుష్యలను యర్తు మాన్‌గా పేర్కొనాలి. వీరు నిశ్చింతగాను, స్థిరతత్వంగల వ్యక్తులుగా ఉంటారు. భూతత్వంపై వృక్షతత్వానికి ఆధిపత్యం ఉంటుంది. వృక్షం వేళ్లుభూమిలో ఎంత దూరమైనా ప్రయాణం చేయగలవు. పెద్ద పెద్ద వృక్షాలు వేర్లు భూమిలో చొచ్చుకు పోవటం వలన స్థలం పాడవుతుంది. అందుకే భూతత్వంపై వృక్షతత్వానికి ఆదిపత్యం ఉంటుంది.

అదే విధంగా ఇటువంటి తత్వపు మనుష్యులలో కూడా ఈ లక్షణాలు ఉంటాయి.అగ్ని తత్వపు మనుష్యులను ఫైర్ మాన్ అంటారు. నిప్పును నీరు ఆర్పుతుంది. అందువలన నిప్పు తత్వంపై నీటి తత్వం ఆధిపత్యం వహిస్తుంది.

సరైన సర్కిల్




వినాశనకర సర్కిల్



# జంతువులు - వాటి స్వభావాలు



**ఎలుక(మూషికం):** చిన్న ప్రాణి అయినా పెద్ద బొరియ తీయగలదు. స్వేచ్ఛగా విహరించే చిన్న ప్రాణి. పెద్ద పెద్ద గృహాలు, చెట్లు ఎక్కగలదు.ప్రమాదాలను ఊహించి తెలివిగా ; వేగంగానూ తప్పుకోగలదు. మునిగే ఓడ నుంచి కూడా చాకచక్యంగా తప్పించుకునే ప్రాణిగా ఎలుకకు పేరుంది. ఇది రాత్రులందు సంచరించటానికి ఇష్టపడుతుంది. అవి స్థిరంగా ఏ ప్రాంతంలో నో ఉండవు. ఇష్టం వచ్చిన ప్రాంతానికి వెళ్ళి అనుకూలమైన ప్రాంతంలో విహరించటం, అనువైనంత వరకై నివశించటం చూస్తూంటాం. ఎలుక హద్దులు ఎరుగని స్వేఛ్ఛా విహారి. ఇవి ఆహారం తెచ్చుకోవాలన్నా బొరియలు తవ్వాలన్నా స్వతంత్ర్యంగా చేసు కుంటాయి. ఇతరుల ఆధిపత్యం ఉండదు. అయితే ఇతరుల సహాయం తీసుకోవటానికి సంకోచించవని గమనించాల్సి ఉంటుంది. ఎలుకలు సంఘ జీవనానికి ఎక్కువగా అలవాటు పడి ఉన్నాయి. ఈ స్వభావం గల వారు నవ్వించే వాని గానూ, ఆకర్షించే స్వభావంతో నిజాయితీగా ప్రతి విషయంలోనూ ఉంటారు. వీరికి అతి జాగ్రత్త, అతి శ్రద్ధ ఉంటుంది. అయితే స్వంత విషయాలలో వీరికి ఒక నిర్ణయానికి రావటం కష్టంగా వుంటుంది. ఎలుకకు వృషభం, డ్రాగన్, పాట్టేలు, మర్కటం, కోడి అనుకూలంగా ఉంటాయి. గుర్రం, శునకం, వరాహం వ్రపతి అనుకూలం అలాగే ఉత్తరం అనుకూలం. ఆ వ్యక్తి ఇంటిలో ఉత్తరం తగ్గికాన్, కోత ఏర్పడి గానీ ఉండకూడదు.



**వృషభ రాశి:** కష్టపడి పనిచేయుట వృషభం లక్షణం. ఇది ఎంతో ఓర్పుగల జంతువు. వృషభం తనకున్న ఎత్తు కొమ్ములు విసిరితే వినాశనమని భావిస్తారు.

మానవునికి సన్నిహితంగా, నమ్మ కంగా మెలిగే స్వభావం ఉంటుంది. వృషభంలో యాంగ్ వృషభం పొగరు బోతుగా ఉంటుంది. ఈ రాసిలో పుట్టినవారు కష్టపడి పనిచేసేవారుగానూ, శాంత స్వభావులుగానూ ఉంటారు. వీరు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయగల సమర్థులుగా ఉంటారు. ఈ రాశి వారు ఏ పనిని తలపెట్టినా తగిన ప్రణాళికతో ప్రారంభించి

విజయం సాధించేందుకు అవకాశం మెండుగా ఉంటుంది. వీరు ఇతరులకు సహాయం చేయ ఇష్టపడతారు. అయితే కొందరు ఇతరుల వల్ల సహాయం పొంది సంతోషపడేవారుంటారు. ఇటువంటి వారు˝చలికాలంలో పుట్టిన వారుగా భావించాలి. కొన్ని సందర్భాలలో వీరు పట్టువీడని వారుగానూ , నడతలో నిదానస్తులుగానూ ఉంటారు. అయితే మనసులోని విషయాన్ని బయటపెట్టకుండా జాగ్రత్త పడతారు.  నిర్మాణాత్మక ఆలోచన కలిగి ఉంటారు. సాధారణంగా పరిశీలిస్తే ఈ రాశివారు సామాజిక సేవాకార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగి ఉంటారు. ఎద్దుకి ఎలుక, సర్పం, మర్కటం, కోడి అనుకూలం. కాగా పులి, గుర్రం, అనుకూలత ఉండదు. ఈ రాశిలో పుట్టిన వారికి ఉత్తర ఈశాన్యం తగ్గి ఉండకూడదు.



**పులి:** పులి పేరు వింటే భయం వేయడం సహజం. ఆకలికి పులి వీర విహారం చేసి తనకి అవసరమైన ఏ జీవిని వదిలి పెట్టదు. రపులి బద్ధకస్తురాలు గాను అవసరమైనప్పుడు విధ్వంసం సృష్టించగల శక్తి దీనికి ఉంటుంది. తన జోలికి కోకని ప్రాణినికూడా వదిలి పెట్టదు. ఈ రాశిలో పుట్టిన స్త్రీలు భర్తలను వేధిస్తారనే భావం చైనీయులది. అందుకే కొందరు ఈ సంవత్సరంలో ప్రసవం రాకుండా జాగ్రత్త పడతారు. ఈ రాసులలో పుట్టిన వారు సమ్మోహితులు , కోపస్వభావం గలవారుగా ఉంటారు. కార్యదక్షత గల నాయకులుగోచ్చే అవకాశం ఉంది. ప్రతి విషయంలో కార్యదక్షత, అతి దూకుడు తనం కల కలవారు, స్వతంత్ర ప్రతి పత్తిగల వారు. రరాత్రి సమయంలో పుట్టిన వారు పనికి మాలిన వారు కుళ్ళు స్వభావం గలవారుగా తయారవుతారనేది చైనీయుల నమ్మకం. ఆడవారయితే పైకి కనపడని క్రూరస్వభావం గలవారు, ఉగ్రభావాలు గలవారుగా ఉంటారన్నదిగా చైనీయులు భావిస్తారు.

ఈ సంవత్సరం సహజసిద్ధమైన లేదా మనుష ప్రభావం వల్ల ఏదో విఘాతం జరిగే సంవత్సరంగా చైనీయులు భావిస్తారు. కుందేలు, గుర్రం, పొట్టేలు జంతువులు అనుకూలం కాగా మూషికం, వృషభం, డ్రాగన్, మర్కటం అనుకూలం కాదు. ఈ రాశిలో పుట్టిన వారి గృహాలు తూర్పు ఈశాన్యం తిరిగి ఉండటం వ్యతిరేక ఫలితాన్నిస్తాయి.

**కుందేలు:** సాధు జంతువు పిరికితనం ఎక్కువ. భూమిలోపల గుంటలలో ఉండి



ప్రశాంత జీవితం గడుపు తుందని ప్రకృతి చెప్పే రహస్యాలు వింటుందని చైనీయుల భావన. సున్నిత స్వభవం గలది.

అడవులలో వుండే ఈ కుందేలు ఇతరుల బారిన పడకుండా తప్పించుకునే స్వభావం గలది. శబ్దాలకు దూరంగా ఉండాలని కోరు కుంటయి. ఈ రాశివారు ఆలోచనాపరులుగా కర్తవ్య దీక్షాపరాయణులుగానూ, తెలివితేటలు గలిగి గొప్ప విషయాలు సాధించాలనే స్వభావం కలిగి ఉంటారు. అయితే తేలికగా దారి తప్పిపోతుంటారు. ఈ వ్యక్తులు సంఘంలో మెదలటానికి అత్యంత నైపుణ్యంగలిగి, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే స్వభావం కలిగి వుంటారు. ఇతరుల వలన ఇట్టే ప్రభావితం అవతారు. అయితే ఈ ప్రశాంతత, స్థబ్దత ఒంటరి తనానికి దారి తీసే ప్రమాదం ఉంది. తెలివితేటలతో చతురులుగా వన్నెకెక్కుతారు. సంఘంలోను, సాంఘిక విషయాలలోను మొద్దుబారిపోయే అవకాశం ఉంది. గుర్రం, పొట్టేలు, శునకం అనుకూలం కాగా వృషభం, పులి, కోడి వ్యతిరేకం. ఈ రాశి వారి ఇల్లు తూర్పు, తగ్గి ఉండరాదు.

**డ్రాగన్:** డ్రాగన్ పక్షి చైనీయులు పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ రాసిలోని వారికి విశిష్ట శక్తులు ఉంటాయని నమ్ముతారు. సముద్రంలోను, ఆకాశంలోనూ విహరించగల సమర్థులుగా ఉంటారు. విశేష శక్తులు, కళాత్మకత కలిగిన అదృష్టవంతులుగా పరిగణిస్తారు. చైనీయుల రాసి చక్రములో ఈ రాసి కలిగిన వారు పుణ్యాత్ములుగా భావిస్తారు. అయితే ఈ రాసి కలిగిన వారు జీవితంలో స్థిరపడటం కష్టతరమవుతుంది. అయిష్టత ఉన్నవారి నుంచి దూరంగా ఉంటారు. ఒకరి ఆధిపత్యానికిఇష్టపడరు.



ఆత్మ విశ్వసం మెండు. మరొకరి ఆధిపత్యం తమమీద ఉండటానికి సహించని మనస్తత్వం కలిగి ఉంటారు. లోతు మనస్తత్వం గలవారుగా ఉంటారు. ఈ రాశి గలవారు ఉన్నత అధికారం, సిరి సంపదలతో తులతూగే అవకాశం ఉంటుంది. శునకం వ్యతిరేకత కాగా మిగిలిన రాశులు అన్నిటిపై ఆధిపత్యం ఉంటుంది. ఈ రాసులలో పుట్టిన వారి గృహాలకు ఆగ్నేయం తరుగు ఉండకూడదు.



**సర్పం :** సర్పాలలో వివిధ రకాలు ఉంటాయి. పాము జోలికి ఎవరు రాకూడదు. పగబడితే వదలదని నమ్మకం. ఇది ఎవరికి కనిపించక మెసలుతుంది. తన జోలికి వస్తే వెంటపడుతుంది. పాము బుసకొడితేనే భయం. కాటు వేయటం క్షణాలలో జరుగుతుంది. అంత వేగంగా ఈ రాసులు అదృష్టవంతమైనవి. ఈ రాసుల వారు విజ్ఞత ఆలోచన కలిగిన శాంత స్వభావులు. ఆకర్షణీయమైన శరీరం వారి సొత్తు. వీరు సాధించే విజయాలు ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు ఆర్జించి పెడతాయి. పరిస్థితులు వక్రీకరిస్తే అతి స్వార్ధపరులగానూ, క్రూరమైన వారుగానూ మారవచ్చు. తేలికగా విజయం సాధించినా దాని వల్ల వారు సోమరులుగా, అతి

స్వార్థపరులుగా మారే అకాశం ఉంటుంది. చైనీయులు ఈ రాశి వారిని చిన్న డ్రాగన్‌లుగా పిలుస్తారు. సహజంగా ఈ రాసుల వారు జూదానికి దూరంగా ఉంటారు. ఆచితూచి పెట్టుబడులు పెడతారు. ఈ రాశిన పుట్టిన యువతులు చలాకీగా ఉండి అందమైన జీవితం అనుభవిస్తారు. కుందేలు, మర్కటం, కోడి, కుక్క, అనుకూలం. కాగా పులి, డ్రాగన్లు చుక్కెదురు.



**అశ్వం :** ఈ సంవత్సరంలో పుట్టినవారు ప్రతి విషయంలో వేగంగా ఉంటారు. వీరు సోమరులుగా ఉంటానికి ఇష్టపడలేరు. చురుకుగా ఉంటారు. ఆహ్లాదవంతులుగా ఉంటారు. అందరు ఇష్టపడేవారుగానూ, స్థిత ప్రజ్ఞత కలిగి ఉంటారు. వీరు త్వరలోనే అధికారం, సంపదలు, గౌరవాలను త్వరలోనే పొందగలుగుతారు. ప్రతి విషయంలోనూ బాహాటంగా వ్యవహరించటం వలన వీరిని కుయుక్తి హీనులుగా చేస్తుంది. అత్యాశ వీరిని కొన్ని సమయాలలో కఠిన నిర్ణయాలు తీసుకునే వారుగా మార్చవచ్చు. వీరు పట్టువీడని స్వభావం కలవారు. సహజంగా ఈ సంవత్సరాలలో పుట్టినవారు కొందరు చురుగ్గా మాట్లాడేవారుగానూ. మరి కొందరు చురుగ్గా ఆలోచించేవారుగానూ, కొందరు దూకుడుగా వ్యవహరించేవారుగానూ ఉంటారు.

**పొట్టేలు :** పొట్టేలు దయాగుణం గల సాధు స్వభావి. సాధారణంగా శాంతి స్వభావంతో ఉన్నా కొన్ని కలహానికి కాలు దువ్వుతాయి. సంఘటితంగా ఉంటాయి. ఒంటరితనాన్ని ఇష్టపడవు. ఈ రాశిలోని వారికి కోరికలు పరిమితంగా ఉంటాయి. తమ అవసరాలను కూడా గుర్తించరు. కళాత్మకతతో తేజస్సు కలిగి ఉంటారు.

ఎక్కువగా కుటుంబ సభ్యులతో కాలం గడుపుతూ ఇంటిలోనే ఉండిపోతారు. నిస్వార్థపరులు. ఊహాలలో తేలిపోతుంటారు. కుటుంబ సమస్యలతో సతమతమవుతూ దుఃఖితులయ్యే ప్రమాదం ఉంటుంది. మంచి



వ్యాపార వేత్తలుగా రాణించే అవకాశం ఉంటుంది. మూషికం, పాము, గుర్రం, కోతి, కోడి అనుకూలం. శునకం, పులి, డ్రాగన్, వరాహం ప్రతి కూలం. నైరుతి దిక్కు తగ్గి ఉండకూడదు.

**మర్కాటం(కోతి) :** జంతువులన్నింటిలోకి కోతి తెలివైన జంతువు. అలుపు ఎరగకుండా తిరుగుతుంది. ఈ దశలో ఉన్నవారు ఉల్లాసవంతులుగానూ. పదిమందిని ఆకట్టుకునేట్లు గానూ ఉంటారు. చతుర ప్రసంగాలతో ప్రజల మన్నన పొందుతారు. నిర్మాణాత్మక దృక్పథంతో ఉంటారు. దీంతో వార ఇనమ్మన్యలు వారే పరిష్కరించుకోగలుగుతారు. వారి బాగోగుల విషయంలో చురుకుగా అవకాశవాదులు అవుతారు. సోమరులు, స్వార్థపరులు అయ్యే అవకాశం ఎక్కువ. ఇతరులను ఆకర్షించే ఈ తరహావారిని తక్కువగా అంచనా వేయతగదు. ఎలుక, కుందేలు, డ్రాగన్, కోతి అనుకూల జంతువులు. పులి, కుక్క, వరాహం వ్యతిరేకం. ఈ రాసి వారి గృహాలలో పడమర, నైరుతి తగ్గి ఉండకూడదు.



**కోడి :** నెత్తిన కిరీటంతో ఆభరణంగా రాజఠీవితో తిరుగుతుంటుంది. కోడి ధైర్య సాహసాలకు ప్రతీక. పందాలలో వదిలినపుడు చావుకు కూడా భయపడకుండా పోటీపడతాయి. ఈ రాసి వారు ప్రత్యేకమైన స్థైర్యాన్ని కలిగి ఉంటారు.

ఉన్నా ఇతరులకు కనిపించని రీతిలో ఉంటారు. వీరు శ్రమించి పనిచేస్తారు. చతురులు. నూతన విషయాలు ఇట్టే పసిగడతారు. ప్రతి విషయంలోనూ నైపుణ్యం చూపిస్తారు. ధైర్య సాహసాలకు మారుపేరు. అందగాళ్ళు. హుషారుగా ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటారు.

అయితే ప్రతి విషయంలోను అతి నమ్మకం, గర్వం, ఆందోళన చెందటం వంటి లక్షణాలలు ఉంటాయి. దీంతో మిత్రులను కోల్పోతుంటారు. కొన్ని సమయాలలో నిరాశ, నిస్పృహలకు లోనవుతారు. హడావుడి ఎక్కువ. ఆశలు చూపించి ఎదుటివారిని వశపరుచుకుంటారు. దేనిని సీరియస్‌గా తీసుకోరు. ఆర్థిక పెట్టుబడుల విషయంలో పకడ్బందిగా ఉంటారు. అప్పుడప్పుడు విమర్శలకు గురవుతుంటారు. పులి, పాము, పొట్టేలు అనుకూలం. ఎలుక, గుర్రం ప్రతికూలం. ఈ రాశివారికి పడమర కోత ఉండకూడదు.



**శునకం :** విశ్వాసం గలది. గృహాలకు, యజమానులకు రక్షణ కల్పిస్తుంది. యజమానుల ప్రేమ కోసం తపిస్తుంది. తరచూ కుక్క అరుపులతో విసిగించినా, ఆ అరుపుల నిగూఢార్థం ఉంటుంది. ప్రమాదాన్ని సూచిస్తాయి. ఈ రాశి వారు

నిజాయితీ పరులుగాను, స్వామిభక్తి పరాయణులుగాను ఉంటారు.

ధైర్య సాహసాలు ప్రదర్శిస్తారు. వీరికి ఏ పని అయినా సరైన రీతిలో సరైన విధంగా చేయాలనే ఆకాంక్ష మెండు. సౌభాగ్యవంతుల లక్ష్యాలను త్వరగా చేరుకోగలుగుతారు. ఇతరులకు నమ్మకమైన వ్యక్తులుగా ఉంటారు. అయితే కొన్ని సమయాలలో అతి ఉదారులు అవుతారు. ఎలుక, పులి, పాము, గుర్రం అనుకూలం.



**వరాహం :** పుణ్యత్వం గలదిగా చైనా, భారత పురాణాలలో కనిపిస్తుంది. ఆత్మ విశ్వాసం గల జంతువు, ఇది మూర్ఖంగా ఉంటుంది. సాధారణంగా ఎంత ప్రశాంతంగా ఉంటుందో తనను అనవసరంగా కదిపినపుడు అంత రౌద్ర రూపం దాలుస్తుంది. ఈరాశివారు సున్నిత స్వబావం, దయకార్ద్ర హృదయం గలిగి ఇతరుల పట్ల అనుగ్రహం చూపుతారు. కొన్ని పరిస్థితులలో అనుగ్రహం చూపుతారు. కొన్ని పరిస్తితులలో అనుగ్రహం అతిగా మారే ప్రమాదం ఉంది. అది ఒక బలహీనతగా పరిణమించే అవకాశం ఉంది. అందరి పట్లా అనుగ్రహం చూపాలన్న వారి ఆకాంక్షను ఇతరులు ఆసరాగా తీసుకోవచ్చు. ఆ సమయాలలో నిస్పృహతో భద్రత లేని వారుగా తయారవుతారు. ఈ రాశివారు అదృష్ట జాతకులు. వంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. బద్ధకస్తులుగా తయారవుతుంటారు. అయితే కోపం వస్తూ అత్యంత వినాశనకారిగా మారుతారు. అధికారం, హోదా కోసం ఎటువంటి వత్తిడికైనా సిద్ధపడటం ఈ రాశి వారి నైజం. ఈ రాశివారికి వృషభం, డ్రాగన్, గుర్రం అనుకూలం. కాగా ఎలుక, పులి, కుక్క వ్యతిరేకం.

# 3. చైనీయుల జ్యోతిష్యం

చైనావారి జ్యోతిష్యం, వాస్తుకి పంచభూతాలు మరియూ రాశులు ఆధారం. చైనా వార ఇరాశులు మొత్తం 12. రోజును 12 భాగాలుగా విభజించాలి.

| నెం | జంతువు | తత్వం | కాలం |
|---|---|---|---|
| 1. | ఎలుక | యాంగ్ వాటర్ | 2300 - 0100 |
| 2. | ఎద్దు | ఇన్ యర్తు | 100 - 300 |
| 3. | పులి | యాంగ్ ఉడ్ | 300 - 500 |
| 4. | కుందేలు | ఇన్ ఉడ్ | 500 -700 |
| 5. | డ్రాగన్ | యాంగ్ యర్తు | 700 - 900 |
| 6. | పాము | ఇన్ ఫైర్ | 900 - 1100 |
| 7. | గుర్రం | యాంగ్ ఫైర్ | 1100 - 1300 |
| 8. | మేక | ఇన్ యర్తు | 1300 - 1500 |
| 9. | కోడి | యాంగ్ మెటల్ | 1500 - 1700 |
| 10. | కోడి | ఇన్ మెటల్ | 1700 - 1900 |
| 11. | శునకం | యాంగ్ యర్తు | 1900 - 2100 |
| 12. | వరాహం | ఇన్ వాటర్ | 2100 - 2300 |

## పన్నెండు మాసాలు ఇలా ఉంటాయి.

| నెం | నెలలు | జంతువు | తత్వం | కాలం |
|---|---|---|---|---|
| 1. | పులి | ఫిబ్రవరి 4, 5 | యాంగ్ | వర్షాకాలం |
| | | మార్చి 4, 5 | ఉడ్ | |
| 2. | కుందేలు | మార్చి 5, 6 | ఇన్ | వర్షాకాలం |
| | | ఏప్రిల్ 4, 5 | ఉడ్ | |
| 3. | డ్రాగన్ | ఏప్రిల్ 4, 5 | యాంగ్ | వర్షాకాలం |
| | | మే 4, 5 | ఫైర్ | |

| | | | | |
|---|---|---|---|---|
| 4. | సర్పం | మే 5, 6 | ఇన్ | వేసవి కాలం |
| | | జూన్ 4, 5 | ఫైర్ | |
| 5. | గుర్రం | జూన్ 5, 6 | యాంగ్ | వేసవి కాలం |
| | | జూలై 6, 7 | ఫైర్ | |
| 6. | మేక | జూలై 7, 8 | ఇన్ | వేసవి కాలం |
| | | ఆగస్టు 6, 7 | యర్తు | |
| 7. | కోతి | ఆగస్టు 7, 8 | యాంగ్ | వసంతం |
| | | సెప్టెంబరు 6, 7 | మెటల్ | |
| 8. | కోడి | సెప్టెంబరు 7, 8 | ఇన్ | వసంతం |
| 9. | శునకం | అక్టోబరు 8, 9 | యాంగ్ | వసంతం |
| | నవంబరు 6, 7 | యర్తు | | |
| 10. | వరాహం | నవంబరు 7, 8 | ఇన్ | చలికాలం |
| | డిసెంబరు 6, 78 | వాటర్ | | |
| 11. | ఎలుక | డిసెంబరు 7, 8 | యాంగ్ | చలికాలం |
| | | జనవరి 4, 5 | వాటర్ | |
| 12. | ఎద్దు | జనవరి 5, 6 | ఇన్ | చలికాలం |
| | | ఫిబ్రవరి 3, 4 | యర్తు | |

చైనావారి జ్యోతిష్యం, వాస్తుకు ప్రధానం పంచభూతాలు మరియూ రాశులు. చైనా వారి రాశల్లు 12. అదే విధంగా సంవత్సరానికి 12 నెలలుగా రాశులు, పంచభూతాలను విభజించారు. అదే విధంగా ప్రతి సంవత్సరం ఒక రాశిగా 12 రాశులను ఒక సర్కిల్‌గా పేర్కొన్నారు. 1900 సంవత్సరం నుంచి 2030 వరకూ వివిధ వివరాలను చైనా దేశానికి చెందిన సంవత్సరాల క్యాలెండరు ద్వార తెలునుకోవచ్చు. పంచభూతాలు ఐదులో గంటలు, రోజులు, నెలలు, సంవత్సరాలు, పది సంవత్సరాల అదృష్ట సర్కిల్స్, వివిధ వ్యక్తులపై రాశులు ఎలా ప్రభావం చూపుతాయో అర్థం చేసుకొని మానవుని భవిష్యం పూర్వాపరాలు తెలుసుకోవాలి.

పంచభూతాల సర్కిల్‌ను తెలుసుకోవటం ద్వారా ఇది సాధ్యమవుతుంది. మెటల్ వాటర్‌ను ఉత్పత్తి చేస్తుందని, వాటర్ ఉడ్‌ను పెంచుతుందని, ఉడ్ నిప్పును ప్రజ్వలింప జేస్తుందని, నిప్పు నుంచి యర్తు ఉత్పత్తి అవుతుందని వారు నమ్ముతారు. అదే విధంగా ఫైర్ మెటల్‌ను కరగదీస్తుందని, మెటల్ ఉడ్‌ను పాడు చేస్తుందని, ఉడ్ యర్తును పాడు చేస్తుందని, యర్తు నీటికి చెరుపు కల్గిస్తుందని, నీరు నిప్పును ఆర్పుతుందని చెబుతారు. దీనినే వినాశనకర చక్రంగా పరిగణించాలని చెబుతారు. వాటిలో హెవెన్లీ స్టెమ్స్, యర్తు శాఖలు రెండు రకాలు ఉంటాయి. హెవెన్లీ స్టెమ్స్ పది కాగా యర్తు శాఖలు 12.

అలాగే సంవత్సరాన్ని నాలుగు సీజన్లుగా విభజించి ఏఏ సీజన్లలో పంచభూత తత్వాలు వర్ధిల్లుతుంటాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

| వర్షాకాలం | మెటల్ | ఉడ్ | వాటర్ | ఫైర్ |
|---|---|---|---|---|
| స్ప్రింగ్ | నాశనం | వర్ధిల్లు | క్షీణత | వర్ధిల్లు |
| వేసవి | చిగుర్చు | క్షీణత | నాశనం | వర్ధిల్లు |
| వసంతం | వర్ధిల్లు | నాశనం | చిగుర్చు | బలహీనం |
| చలికాలం | బలహీనం | చిగుర్చు | ప్రొస్పర్ | నాశనం |

పై విధంగా పంచభూతాలు వృద్ధి చెందుతాయని గమనించాలి.

అలాగే ఒక మనిషి పుట్టిన టైమ్ లేదా నెల, సంవత్సరం ప్రకారం హెవెన్లీ స్టెమ్ యర్తు శాఖలుగా విభజించి తయారు చేసుకోవాలి. వాటి ఆధారంగా లక్ పిల్లర్స్‌ని ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకి - జనవరి, 20వ తారీఖు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4, 5 తేదీల నుంచి ప్రారంభమయి, తదుపరి సంవత్సరం ఫిబ్రవరి నెలకు ఒక సంవత్సరం. అంటే పై తారీఖు 1996 క్రింద తీసుకోవాలి.

| ఎలిమెంట్ | మనుష్యులు | సిగ్నిఫికెన్స్ |
|---|---|---|
| ఉడ్ | సెల్ఫ్ | కొల్లీగ్, కాంపిటేటర్స్ |
| వాటర్ | మదర్ | రిసోర్సు సపోర్టు, అథారిటీ |
| మెటల్ | కొడుకు | స్థితి, సంతోషం. శక్తి |
| యర్తు | భార్య, తండ్రి | ఆర్థికం |
| ఫైర్ | ---- | తెలివి, టాలెంట్, |

| | గంట | రోజు | మాసం | సంవత్సరం |
|---|---|---|---|---|
| హెవెన్లీ స్టెమ్ | ఫైర్ | ఉడ్ | ఫైర్ | ఉడ్ |
| యర్తు బ్రాంచి | ఉడ్ | మెటల్ | యర్తు | యర్తు |
| హెవన్లీ | పిల్లలు | సెల్ఫ్ | తండ్రి | తాత |
| యర్తీ | పిల్లలు | భార్య | తల్లి | నాయనమ్మ |

ఏ వ్యక్తి ఏరోజున పుట్టినా, ఆరోజున హెవెన్లీ స్టెమ్‌లో ఉన్న పంచభూతాలకు చెందిన వ్యక్తిగా పరిగణించాలి. పంచభూతం విషయంలో వివిధ పంచభూతాలతో కలయిక ప్రభావం తెలుసుకోవాలి.

గంట పిల్లల స్థితి, రోజులోనిది భార్య స్థితి, మాసం తల్లిదండ్రులకు, సంవత్సరం నాయనమ్మ, తాతయ్యల స్థితిని తెలియపరుస్తుంది.

అలాగే సంవత్సరం పిన్న వయస్సు మాసం యుక్త వయస్సు, రోజు మధ్య వయస్సు, గంట ముసలితనానికి సంబంధించిన పరిస్థితిని తెలియపరుస్తుంది.

ఇక సంవత్సరం అయితే ఆ తారీఖు నుంచి నెల వెనకకి మొదటి వరకు లెక్కించి మూడు పెట్టి భాగించాలి. ప్రతి పదవ సంవత్సరంలో 5 సంవత్సరాలు లక్ ఫిల్లర్స్‌లో ప్రవేశిస్తాడు, ఆ ప్రభావం పది సంవత్సరాలు ఉంటుంది.

**మాజీ ప్రధాని పి. వి. నరసింహారావు 29 - 6 - 1921**

| కాలం | రోజు | మాసం | సంవత్సరం |
|---|---|---|---|
| ? | యాంగ్ వాటర్ | యాంగ్ ఉడ్ | ఇన్ మెటల్ |
| ? | యాంగ్ యర్తు | యాంగ్ ఫైర్ | ఇన్ మెటల్ |

వీరిని వాటర్ మనిషిగా తీసుకోవాలి. పుట్టిన తేదీ నుంచి యాంగ్ సంవత్సరం అయితే ఆ నెల ఆఖరు వరకు తారీఖులు లెక్కవేసి మూడుతో భాగించాలి. భాగించగా వచ్చిన సంఖ్యను బట్టి లక్ పిల్లర్స్ ప్రారంభం అవుతాయి. ప్రతి పది సంవత్సరాలకి లక్‌పిల్లర్స్ మారతాయి. అలా జూన్ 5 నుంచి 29 వరకు లెక్క వేయగా భాగించినది 25/3 = 8 పి. వి ది 8వ స్వత్సరం నుంచి లక్ పిల్లర్స్ ప్రారంభం అవుతాయి.

| 8 | 18 | 28 | 38 | 48 | 58 | 68 | 78 |
|---|---|---|---|---|---|---|---|
| ఇన్ వాటర్ | యాంగ్ వాటర్ | ఇన్ మెటల్ | యాంగ్ మెటల్ | ఇన్ యర్తు | యాంగ్ యర్తు | ఇన్ ఫైర్ | యాంగ్ ఫైర్ |
| ఇన్ ఫైర్ | యాంగ్ యర్తు | ఇన్ ఉడ్ | యాంగ్ ఉడ్ | ఇన్ యర్తు | యాంగ్ వాటర్ | ఇన్ వాటర్ | యాంగ్ యర్తు |

జూన్ మాసంలో పుట్టిన వాటర్ మనిషిగా పరిగణనలోకి తీసుకోవాలి. జూన్ వేసవి అయినందున ఆ సమయంలో ఫైర్ అధికంగా ఉంటుంది. కావున ఆయన వీక్ వాటర్ మనిషి అయితే సంవత్సరం పూర్తి మెటల్ అయినందున కొంత అనుకూలం. ఆయనకిఫైర్ ఆర్థికం, యర్తు పవర్, మెటల్ రిసార్సెస్‌గా తీసుకోవాలి. ఉడ్ ఆయన మేదా సంపత్తికి నిదర్శనం.

1952వ సంవత్సరం వాటర్ యాన్ యర్తు.

లక్ ఫ్లిర్స్ 1949వ సంవత్సరం నుంచి 1969 వరకు మెటల్ యాన్ ఉడ్.

1952 లో శాసన సభ్యుడు.

1962 - ఉడ్ యాన్ వాటర్ - మత్రి

1967 - యర్తు సంవత్సరం - మత్రి.

1971- మెటల్ సంవత్సరం - ముఖ్యమంత్రి అయ్యారు.

1972 - స్ట్రాంగ్ వాటర్ సవవత్సరంలో తిరిగి ముఖ్య మంత్రి పదవి లభించింది. 1972 అత్యధిక నీరు. చలికాలంలో మరింత వాటర్ తోడవటంతో అత్యధికంగా ఏదీ ఉండకూడదన్నది ఫెంగ్ షూయి మూలం. పి.వి. రాజీనామా చేశారు.

1980 - స్ట్రాంగ్ మెటల్ - లక్ పిల్లర్ యర్తు ఉంది, మెటల్ రిసార్సెస్ వాటర్ మనిషికి ఆయన కేంద్రమంత్రి అయ్యారు.

1984 - యాంగ్ ఉడ్ ఇన్ వాటర్ లక్ ఫిల్లర్స్ యర్తు ఆన్ వాటర్. తిరిగి కేంద్రమంత్రి అయ్యారు.

1991 - స్ట్రాంగ్ మెటల్ సవంత్సరం. మెటల్ ఆన్ యర్తు ఉంది. దీంతో ఆయన ప్రధానమంత్రి అయ్యారు.

1996 - యాంగ్ వాటర్ ఆన్ ఫైర్ యాంగ్ అనగా అత్యధికమని అర్థం. నీరు నిప్పు కాన్‌ఫ్లిక్ట్. ఆయన ప్రధానమంత్రి కాలేదు.

**రంగులు** : బంగారం, రంగు, నలుపు, తెలుపు పి.వి. నరసింహారావుకు అనుకూలం. నీరు మెటల్ ప్రభావం పెంచే వస్తువులు ఏర్పాటు చేయమని సలహా ఇవ్వాలి.

# మర్రి చెన్నారెడ్డి 19 - 01 - 1919

| | | |
|---|---|---|
| యాంగ్ వాటర్ | యాంగ్ మెటల్ | ఇన్ యర్తు |
| యాంగ్ ఉడ్ | యాంగ్ ఫైర్ | ఇన్ యర్తు |

మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి 1919 జూన్ 19న జన్మించాడు. ఎండాలకాలం పుట్టిన చెన్నారెడ్డి వీక్ వాటర్ పర్సన్. వాటర్ బాన్:కి పవర్ సంవత్సరంలో ఉన్న రెండు యర్తులు ఆయన రాజకీయ నాయకత్వాని తెలియపరుస్తుంది. 1925 నుంచి అంటే ఆరవయేట నుంచి ఆయన లక్ పిల్లర్స్ ప్రారంభమయినాయి.

## లక్ పిల్లర్స్

| 1925 | 35 | 45 | 55 | 65 | 75 | 85 | 95 |
|---|---|---|---|---|---|---|---|
| ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ |
| మెటల్ | మెటల్ | యర్తు | యర్తు | ఫైర్ | ఫైర్ | ఉడ్ | ఉడ్ |
| ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ |
| యర్తు | వాటర్ | వాటర్ | యర్తు | మెటల్ | మెటల్ | యర్తు | ఫైర్ |

మెటల్ మరియు వాటర్ ఆయనకి అనుకూలం. యర్తు పవర్, ఫైర్, ఉడ్ ఆయనకి అనుకూలం కాదు. ఎలిమెంట్ మరీ తక్కువగాను, మరీ ఎక్కువగాను ఉండకూడదన్నది ఫెంగ్‌షుయి సిద్ధాంతం. 1945 నుంచి ఆయన డిస్టినీ లక్ పిల్లర్‌లో యర్తు ఆన్ వాటర్‌లో ప్రవేశముంది. వాటర్ ఆయనకి అనుకూలం కాగా యర్తు పవర్ వలన 1952లో ఆయన శాసనసభకి ఎంపిక అయ్యారు.

1952వ సంవత్సరం యాంగ్ వాటర్‌లో యాంగ్ యర్తు అనుకూలం. ఆయన మంత్రి వర్గంలో స్థానం సంపాదించారు. 1962 యాంగ్ వాటర్, ఇన్ ఉడ్ వలన తిరిగి ఆయన మంత్రి వర్గంలో స్థానం సంపాదించారు. 1967 లో ఫైర్ ఆన్ యర్తు ఉంది. అందులో ఫైర్ ఆయనకు వ్యతిరేకం కాగా యర్తు శక్తినిస్తుంది. అయితే ఫైర్ ఆయనకి వ్యతిరేకం అయినా కూడా రాష్ట్రమంత్రి, కేంద్రమంత్రి పదవులు సంపాదించారు. అయినా కూడా కాన్‌ఫ్లిక్ట్ వలన చివరికి రాజీనామా సమర్పించారు. 1969లో యర్తు ఆన్‌మెటల్ ఆయనకి రీసోర్సెస్ కాగా యర్తు శక్తి నిస్తుంది ఆయన తెలంగాణా ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. 1978లో యర్తు ఆయనకి శక్తి నిచ్చేది కాగా ఫైర్‌ఫ్లిక్ట్. దీంతో అనేక ఒడిదుడుకులు

| సంవత్సరం | మాసం |
|---|---|
| యాంగ్ మెటల్ | యాంగ్ ఫైర్ |
| యాంగ్ మెటల్ | యాంగ్ యర్తు |

అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడ్డాయి. 1980 అక్టోబర్ మాసంలో పరిస్థితి ఇలా ఉంది. ఫైర్ యర్తుని, యర్తు మెటల్‌ని, మెటల్ వాటర్‌ని ప్రొడ్యూస్ చేస్తుంది. వాటర్ మనిషి అవటం, ఫైర్ సంవత్సరం హెవెన్లీ స్టెమ్‌లో ఉన్న ఫైర్ మరియు వాటర్ కాన్‌ఫ్లిక్ట్ వలన ఆయన రాజీనామా చేశారు. 1989లో ఇన్ యర్తు, ఇన్‌ఫైర్ ఉన్నాయి. యర్త్ ఆయనకి పవర్ కాగా ఫైర్ కాన్‌ఫ్లిక్ట్. అయితే ఆయన వాటర్ మాన్ కావటంతో చలికాలం అనుకూలం. ఫైర్ ప్రభావం ఉండదు. ఆయన తిరిగి రెండవసారి ముఖ్యమంత్రి అయ్యారు. 1990 హార్స్ స్ట్రాంగ్, ఫైర్ సంవత్సరం ఆయన రాజీనామా ఇవ్వక తప్పలేదు.

| | | |
|---|---|---|
| యాంగ్ మెటల్ | యాంగ్ మెటల్ | ఇన్ మెటల్ |
| యాంగ్ యర్తు | యాంగ్ వాటర్ | ఇన్ యర్తు |

| 63 | 73 | 83 | 93 |
|---|---|---|---|
| ఇన్ యర్తు | యాంగ్ యర్తు | ఇన్ ఫైర్ | యాంగ్ ఫైర్ |
| ఇన్ వాటర్ | యాంగ్ వాటర్ | యాంగ్ యర్తు | ఇన్ మెటల్ |

వెంకటేష్ డిస్టినీ పరిశీలిస్తే చలికాలంలో పుట్టిన వీక్ మెటల్ మాన్. అయితే రెండు యర్తులు, రెండు మెటల్ స్థానాల నుంచి సపోర్టు వస్తుండగా, నెల యర్తు బ్రాంచిలో ఉన్న యాంగ్ వాటర్ టాలెంట్‌కి నిదర్శనం. రాజకీయ నాయకునికి పవర్ అవసరం కాగా నటులు, గాయకులు మరియు విద్వాంసులకు టాలెంట్ అవసరం. వాటర్ ఆయనకి టాలెంట్. పవర్ నిచ్చే ఫైర్ ఆయనకి అనుకూలం కాకపోయినా రెండు మెటల్, రెండు యర్తు స్థానాలు, సపోర్టు ఫైర్‌ని కూడా కంట్రోల్ చేసుకునే డిస్టినీ ఆయనది. ఒక నటుడికి కావల్సిన మంచి ఫిల్లర్స్ ఆయనవి. తండ్రి స్థానంలో ఉన్న మెటల్ మంచి సపోర్టు ఇస్తుంది. ఆయనకి సినీరంగంలో తండ్రి నుంచి మంచి ప్రోత్సాహం లభించింది. 83వ సంవత్సరం 92వ సంవత్సరంలోనూ ఫైర్‌లో యర్తు మంచి ప్రోత్సాహం కాగా 93 నుంచి 2000 వరకు ఫైర్ ఆన్ మెటల్ యొక్క ఆయన టాలెంట్‌ను ప్రదర్శించే పిరియడ్. ఆయనకు పసుపు, బంగారం, కొంత ఎరుపురంగు అనుకూలం.

# నందమూరి బాలక్రిష్ణ - 10 - 6 - 1961

| | | |
|---|---|---|
| యాంగ్ ఉడ్ | యాంగ్ ఉడ్ | ఇన్ మెటల్ |
| యాంగ్ ఎర్తు | యాంగ్ ఫైర్ | యాంగ్ ఎర్తు |

నందమూరి బాలక్రిష్ణ ఫైర్ అ ఉండే నమ్మర్‌లో పుట్టిన పర్సన్. అందువలన వీక్ పర్సన్. తండ్రి స్థానంలో ఉడ్ ఉండటం వలన సినీరంగంలో తండ్రి ప్రోత్సాహం మెండు. మంత్లీ యర్తు బ్రాంచిలో ఉండే యాంగ్ ఫైర్ ఆయన టాలెంట్‌కి నిదర్శనం.

# ఎన్.టి . రామారావు

| | | |
|---|---|---|
| యంగ్ వాటర్ | యాంగ్‌ఫైర్ | ఇన్ వాటర్ |
| యాంగ్ యర్తు | యాంగ్ యర్తు | ఇన్ వాటర్ |

## లక్ పిల్లర్స్

| 1927 | 37 | 47 | 57 | 67 | 77 | 87 | 97 |
|---|---|---|---|---|---|---|---|
| ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ |
| ఉడ్ | ఉడ్ | వాటర్ | వాటర్ | మెటల్ | మెటల్ | యర్తు | యర్తు |
| ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ |
| ఉడ్ | ఉడ్ | యర్తు | వాటర్ | వాటర్ | యర్తు | మెటల్ | మెటల్ |

ఫైర్ అధికంగా ఉండే వేసవిలో పుట్టిన రామారావు వీక్ వాటర్ మనిషి. నీరుకి యర్తు పవర్ కాగా ఫైర్ ఆర్థికం. సంవత్సరంలో రెండు స్థానాలు నీరు ఆక్రమించింది. తండ్రి స్థానంలో ఉన్న ఫైర్‌కి మద్దతు లేదు. కావున ఆర్థికంగా ఉన్నత స్థితి లేదని తెల్సుకోవచ్చు. అలాగే 1946 వరకు ఉడ్ ప్రభావం వలన శ్రీ రామారావు సాధారణ కుటుంబ జీవితం గడపాల్సి వచ్చింది. 1947 లక్ పిల్లర్స్ మూడవది. 1947 నుంచి ఆయన పరిస్థితి కొలీగ్స్ అండ్ కాంపిటీటర్స్ స్నేహితుల ద్వారా ఉద్యోగ జీవితంలో సెటిల్ అయ్యే అవకాశం ఏర్పడింది.

1952 నుంచి ఆయన స్థితి యర్తు ప్రభావం వలన తెలుస్తోంది. సినీ రంగంలో ఆయన నంబరు వన్‌గా వెలుగొందారు. 1982 యర్తు సంవత్సరం కావటంతో నీరు మద్దతు ఉంది. యర్తు సనర్‌తో ఆయన రాజకీయంలో

ప్రవేశించారు. 1983 వాటర్‌లో వాటర్ ఆయనకు మంచి మద్దతు ఇచ్చింది. దీంతో ఆయన ఏకంగా ముఖ్యమంత్రి కాగలిగారు. జనవరి నెలలో యర్తు ప్రభావం అనుకూలంగా ఉంది. 1984 కుందేలు నీటి సంవత్సరంలో ఆగస్టు మాసం స్ట్రాంగ్ వాటర్. 15వ తేదీ ఫైర్ ఆన్ మెటల్, ఉత్పాదక నీరు ఫైర్ కాన్ఫ్లిక్ట్ కావటంతో ఆయన బర్తరఫ్ అయ్యారు. సెప్టెంబరు నీరు + 16వ తారీఖు నీరు ప్లస్ అయి పవర్‌ను ఇచ్చే యర్తు ప్రభావం వలన తిరిగి ముఖ్యమంత్రి పదవిని అలంకరించారు. 1985వ సంవత్సరం ఉడ్‌లో యర్తు, మార్చి మాసం యర్తులో ఉడ్, యర్తు ఆయనకు పవర్ నిచ్చి రెండవ దఫా ముఖ్యమంత్రి పదవిని అలంకరించగలిగారు.

1989 యర్తులో ఫైర్ సంవత్సరం. ఫైర్ వాటర్ మ్యాన్‌కు వ్యతిరేకం. యర్తు పవర్ వలన పోటీ నాయకుని ప్రభావం పనిచేస్తుంది. దీంతో ఫైర్ కాన్ఫ్లిక్ట్ ఏర్పడి ముఖ్యమంత్రి పదవిని కోల్పోయారు. 1994వ సంవత్సరం ఉడ్‌లో యర్తువలన తిరిగి ముఖ్యమంత్రి కాలిగారు. 1995లో ఉడ్‌లో వాటర్ వచ్చింది. ఆగస్టులో ఉడ్ ఆన్ మెటల్ వచ్చాయి. ఉడ్ వలన నిప్పు ఉత్పత్తి జరుగుతుంది. రామారావుకు పవర్‌ను ఇచ్చే యర్తు ప్రభావం లేదు. ఆయన పోటీ దారుడు చంద్రబాబు మెటల్ మనిషి. వాటర్ కంటే మెటల్ ఈ సీజన్‌లో వర్ధిల్లుతుంది. దీంతో చంద్రబాబు రాజకీయం వికశించింది. రామారావు రాజీనామా తప్పలేదు.

# చంద్రబాబునాయుడు 20 - 4 - 1951

| గంట | రోజు | మాసం | సంవత్సరం |
|---|---|---|---|
| ? | యంగ్ ~~వాటర్~~ మెటల్ | యాంగ్‌ఫైర్ | ఇన్ వాటర్ |
| ? | యాంగ్ యర్తు | యాంగ్ యర్తు | ఇన్ వాటర్ |

## లక్ పిల్లర్స్

| 1956 | 66 | 76 | 86 | 96 | 2006 |
|---|---|---|---|---|---|
| ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ |
| మెటల్ | మెటల్ | యర్తు | యర్తు | ఫైర్ | ఫైర్ |
| ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ | ఇన్ | యాంగ్ |
| ఉడ్ | ఉడ్ | యర్తు | వాటర్ | వాటర్ | యర్తు |

స్ప్రింగ్‌లో మెటల్ బలహీనంగా ఉంటుంది. కావున బలహీనమైన మెటల్ మ్యాన్‌గా ఈయనను భావించాలి. అయితే నెల యర్తీల్ బ్రాంచిలో ఉన్న యాంగ్ యర్తు చాలా అనుకూలం. ఇతనికి

యర్తు - రిసోర్సు

మెటల్ - మద్దతు

ఫైర్ - శక్తి

ఉడ్ - ఆర్థిక

పరిస్థితిని ప్రభావితం చేస్తాయి.

వాటర్ వారి తెలివితేటలు అయినా బాక్స్ స్వార్డ్‌గా తీసుకోవాలి. ఈయనకు శక్తిని ఇచ్చే ఫైర్‌ని నీరు ఆర్పుతుంది. యాంగ్ మెటల్ - యాంగ్ వాటర్ విపరీతమైన మేథా సంపత్తికి మారుపేరు. అది వారి పిల్లర్స్‌లో ఉంది. ఇలా మాజీ ముఖ్యమంత్రులలో సంజీవయ్య, పి.వి. నరసింహారావులకు ఉంది. బ్రిటన్ ప్రధాని థాచర్ స్ట్రాంగ్ మహిళ. నీరు వలన ఆమె పదవిని కోల్పోయారు. అదే విధంగా నీరు ఈయనకు వ్యతిరేకం.

## లక్ పిల్లర్స్ (1976 - 1986)

ఇన్ యర్తు, ఇన్ వాటర్ అనుకూలం.

1976 : యాంగ్ ఫైర్ ఆన్ యాంగ్ యర్తు.

దీంతో ఆయన యువజన కాంగ్రెస్ నాయకునిగా రాజకీయాలలో ప్రవేశించారు
1978 : యంగ్ యర్తు ఆన్ యార్ ఫైర్ - ఎమ్మెల్యే అయ్యారు.

1981 : ఇన్ మెటల్ ఆన్ ఇన్ మెటల్ - మంత్రి అయ్యారు.

వివాహం జరిగింది. (మెటల్ ఆయనకు కొల్లీగ్)

1983 : ఇన్ వాటర్ ఆన్ ఇన్ వాటర్ - వాటర్ వ్యతిరేకం. దీంతో ఎమ్మెల్యేగా ఓడిపోయారు.

1984 : ఉడ్ ఆన్ వాటర్

1985 : ఉడ్ ఆన్ యర్తు

ఉడ్ ఆయనకు ఆర్థికంగా పురోగతిని తెచ్చి పెడుతుంది. వ్యాపారానికి అనుకూలం.

1986 -1995 లక్ పిల్లర్స్ - యాంగ్ యర్తు ఆన్ యాంగ్ వాటర్.

1989 యాంగ్ యర్తు ఆన్ యాంగ్ ఫైర్ అనుకూలం కావటంతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

1994 లో ఉడ్ ఆన్ యర్తు - ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. యర్తు రిసోర్సు కాగా ఉడ్ ఆయనకి పవర్‌ని ఇచ్చే ఫైర్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రభావం వలన ఆయన మంత్రి కాగలిగారు.

1995 - స్ట్రాంగ్ ఉడ్

ఉడ్ ఫైర్‌ను ఉత్పత్తిచేస్తుంది.

ఆగస్టు నెలలో మెటల్ ప్రభావం వలన ఆయన ముఖ్యమంత్రి కాగలిగారు.

పిల్లర్స్- 1996 - 2005

ఇన్‌ఫైర్ ఆన్ ఇన్ వాటర్

1996 నుంచి 2000 వరకూ ఫైర్ ప్రభావం అధికంగా ఉంటుంది.

1996 నుంచి ఇన్ ఫైర్ ఆన్ ఇన్ వాటర్.

మార్చి మాసం ఇన్ మెటల్ ఆన్ ఇన్ ఉడ్. దీంతో పార్లమెంట్ ఎన్నికలలో ఆయన అధికంగా సీట్లు పొందగలిగారు.

1997: ఫైర్ ఆన్ యర్తు - అనుకూలం. ఆయన గట్టి నిర్ణయాలు తీసుకున్నారు.

1998 : టైగర్ సంవత్సరం. యర్త్ ఆన్ ఫైర్ - పార్లమెంట్ సీట్లు తగ్గినా కేంద్రంలో పట్టు కోల్పోలేదు.

1998 మే 6 నుంచి జూన్ 6 రవరకూ ఇన్ ఫైర్ ఆన్ ఇన్ ఫైర్. ఈ మాసం ఆయనకు పవర్ నెల. తెలుగుదేశం పార్టీ అప్పుడు జరిగిన ఉప ఎన్నికలలో నాలుగు సీట్లకుగాను మూడు గెలుపొందింది. నాయుడికి పసుపు, తెలుపు, ఎరుపు, రంగులు అనుకూలం.

## బిల్ క్లింటన్

1946 ఆగస్టు 19 వసంతంలో పుట్టిన ఉడ్ మనిషిగా క్లింటన్ వీక్ ఉడ్ పర్సన్. స్వచ్ఛమైన ఉడ్‌కి మెటల్ లొంగుతుంది.

| రోజు | నెల | సంవత్సరము |
|---|---|---|
| ఉడ్ | ఫైర్ | ఫైర్ |
| యర్త్ | మెటల్ | యర్త్ |

రిసోర్సెస్ అయిన వాటర్ లేదు. మెటల్‌కి యర్తు బాగా అనుకూలం. వాటి సహాయంతో మెటల్‌ను అదుపులో ఉంచుకోవాలి.

1992 మెటల్ ఆన్ ఫైర్ సంవత్సరం. నవంబరు లో యాంగ్ ఫైర్ ఆన్ యర్తు. మూడవ తేదీన వాటర్ ఆన్‌ఉడ్‌గా ఉంది.నీరు రిసోర్స్ అవుతుంది. ఉడ్ [illegible] కొలీగ్స్ అండ్ సపోర్టర్స్ కావటంతో ఆయన బుష్ పై అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మెటల్ ఆన్ వాటర్ మాసంలో తిరిగి రెండవ దఫా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

## రాజీవ్ గాంధీ

1944 ఆగస్టు 20 న పుట్టిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ డిస్టినీ పరిశీలిద్దాం.

| రోజు | నెల | సంవత్సరము |
|---|---|---|
| ఫైర్ | వాటర్ | ఉడ్ |
| యర్త్ | మెటల్ | మెటల్ |

మెటల్ అధికంగా ఉండే మాసంలో జన్మించిన ఫైర్ మనిషిగా ఆయన బలహీన ఫైర్ వ్యక్తి. అందువలన ఆయనకి ఉడ్ తోడ్పాటు అవసరం. ఆయనకి వాటర్ చాలా వ్యతిరేకం. నీరు నిప్పుని ఆర్పుతుంది. అయితే అదే ఆయనకి పవర్‌ని ఇచ్చింది. ఉడ్ తోడ్పాటు ఉన్నంత వరకు ఆయన వాటర్‌ని కంట్రోల్ చేసుకొని పవర్‌ని అనుభవించవచ్చు. అలాగే ఫైర్‌ని ఉద్భవింపజేసే ఉడ్‌ని పాడు చేసే యర్తు మరియూ మెటల్ కూడా ఆయనకి వ్యతిరేకం. ఆయన లక్ పిల్లర్స్ 37 వ సంవత్సరం నుంచి 46 వ సంవత్సరం వరకు ఫైర్ యాన్ వాటర్. వాటర్ పవర్‌కాగా ఫైర్ తోడ్పాటు నిస్తుంది. 1984 లో ఉడ్ ఆన్ వాటర్‌స్ట్రాంగ్‌ఉడ్ ప్రభావం ఎక్కువ. 1985 లోఉడ్‌లో యర్తు. ఉడ్ ప్రభావం వల్ల 1984 లో ఆయన ప్రధాన మంత్రిగా ఎంపిక అవటం, దరిమిలా జరిగిన ఎన్నికలలో అధిక మెజారిటీ సంపాదించటానికి తోడ్పడింది. 1989 యర్తు లో ఫైర్. ఫైర్ యర్తుని ఉత్పత్తి చేస్తుంది. యర్తు ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఫైర్ ప్రభావం తగ్గిపోయింది. ఆయనికి ప్రధాని పదవి లభించలేదు.1991 మెటల్ ఆన్ యర్తు. ఆయనకి చాలా వ్యతిరేకం. ఆ సంవత్సరం ఆయన ఘోర మరణం పాలయ్యారు.

రాజీవ్ గాంధి మానవ బాంబు చేతిలో మరణం పొందిన రోజు స్థితిగతులను పరిశీలిస్తే ఇలా ఉన్నాయి.

## లక్ పిల్లర్స్

| 1951 | 61 | 71 | 81 | 91 |
|---|---|---|---|---|
| వాటర్ | ఉడ్ | ఉడ్ | ఫైర్ | ఫైర్ |
| మెటల్ | యర్త్ | వాటర్ | వాటర్ | యర్త్ |

యర్తు, మెటల్, నీరు ప్రభావం ఎక్కువ. రోజు యర్తు బ్రాంచిలో ఉన్న ఉడ్ మెటల్, యర్తుల వల్ల రాజీవ్‌కి ఎటువంటి సపోర్టు ఇవ్వలేక పోయింది. ఆయన ఫైర్ ప్రభావం లేక తనువు చాలించారు.

## డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు - 14.12.1953

జన్మించిన కాలం ప్రకారం ఆయన ఆయన డిస్టినీ:

| రోజు | నెల | సంవత్సరము |
|---|---|---|
| ఇన్ | యంగ్ | ఇన్ |
| యర్త్ | ఉడ్ | వాటర్ |
| ఇన్ | యంగ్ | ఇన్ |
| వాటర్ | వాటర్ | ఫైర్ |

నీటి ప్రభావం ఎక్కువ ఉండే కాలంలో జన్మించిన ఈయన బలహీన భూతత్వ,

నునిషి. ఫైర్ ఈయనకి రీసోర్సెస్. ఉడ్ పవర్, నీరు ఆర్థికం ఇచ్చేవి.

1983 వాటర్ ప్రభావం ఉన్న సంవత్సరంలో టి.డి.పి. అధికారంలోకి వచ్చినా ఆయన శాసన సభకి పోటీచేయలేదు. 1984 స్ట్రాంగ్ ఉడ్ సంవత్సరంలో దగ్గుబాటి శాసన సభకి ఎంపిక అయ్యారు. 1986 స్ట్రాంగ్ ఉడ్ సంవత్సరంలో మంత్రి అయ్యారు. 1988 లో ఆయన రాజీనామా చేసిన స్థితి ఇది.-

## లక్ పిల్లర్స్

| 1956 | 66 | 76 | 86 | 96 |
|---|---|---|---|---|
| వాటర్ | వాటర్ | మెటల్ | మెటల్ | యర్త్ |
| వాటర్ | యర్త్ | మెటల్ | ఉడ్ | యర్త్ |

ఏదీ అత్యధికం మంచిది. కాదన్నది ఫెంగ్ షూయి సిధాంతం. నాలుగు యాంగ్ యర్తుల ప్రభావం, ఆయన హెవన్లీ స్టెమ్ వల్ల ఆ రోజు క్లాష్ మరింత యర్తు ప్రభావం పెంచింది. రాజీనామా తప్పలేదు. అదే సంవత్సరం సెప్టెంబరు 13 న ఉడ్ ప్రభావం రోజున మరలా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1989 ఫైర్ సంవత్సరంలో ఆయన పార్టీ పరాజయం పొందినా ఆయన శాసన సభకి ఎంపిక అయ్యారు. 1990 యాంగ్ గుర్రం. ఫైర్ సంవత్సరంలో పార్లమెంట్‌కి ఎంపిక అయ్యారు. 1996 యాంగ్ ఫైర్ లో యాంగ్ వాటర్ సంవత్సరం. మార్చి మాసం ఉడ్ ప్రభావం వలన రాజ్య సభకి ఎంపిక అయ్యారు. దగ్గుబాటికి ఎరుపు మరియు ఆకుపచ్చ అనుకూల రంగులు.

## బ్రిటన్ ప్రధాని థాచర్

1925 అక్టోబర్ 13న పుట్టిన మార్గరెట్ థాచర్ వసంత కాలంలో మెటల్ పురోభివృద్ధిలో ఉంటుంది. కావున ఆమె స్ట్రాంగ్ మెటల్ పర్సన్. ఈమెకి ఫైర్ వలన అధికారం, ఉన్నత స్థితి మరియు స్ట్రాంగ్ మెటల్ ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఆమె లక్ పిల్లర్స్ పరిశీలిద్దాం.

| రోజు | నెల | సంవత్సరము |
|---|---|---|
| యాంగ్‌మెటల్ | యాంగ్‌ఫైర్ | ఇన్‌ఉడ్ |
| యాంగ్‌ఫైర్ | యాంగ్‌యర్త్ | ఇన్‌యర్త్ |

స్ట్రాంగ్ మెటల్ పర్సన్ అయినందున యర్తు మెటల్ ప్రభావం మరింత పెంచుతుంది. అందువలన యర్తు మంచిది కాదన్నది సిద్ధాంతం. యర్తు - మెటల్ ఆమెకి వ్యతిరేకం. ఆమె 49వ సంవత్సరం నుంచి 58 సంవత్సరంలో లక్ పిల్లర్స్ ఇన్ మెటల్ యాన్ ఇన్ యర్తు.

1975 - ఇన్ ఉడ్ ఆన్ ఇన్ యర్తు.

ఉడ్ ఫైర్ ని ఉత్పత్తి చేస్తుంది. యర్తు ఆమెకి అధికారంతోపాటుగా ఉన్నత స్థితిని ఇస్తుంది. 1975 లో పార్టీ లీడర్‌గా ఎంపిక అయ్యారు. 1979 లో ఇన్ యర్తు అన్ ఇన్ యర్తు ఉంటుంది. ఉడ్ ఫైర్‌ని ఉద్భవింపజేస్తుంది. ఆ సంవత్సరం ఆమె ప్రధానిగా ఫైర్ మాసం అయిన మే నెలలో ఎంపిక అయ్యారు. 59 యేరళ్ల వయస్సు వరకు ఆమె లక్ పిల్లర్స్ యాంగ్ వాటర్ యాన్ యాంగ్ యర్తు.

## లక్ పిల్లర్స్

| 1934 | 44 | 54 | 64 | 74 | 84 | 94 | 2004 |
|---|---|---|---|---|---|---|---|
| ఫైర్ | యర్త్ | యర్త్ | మెటల్ | మెటల్ | వాటర్ | వాటర్ | ఉడ్ |
| వాటర్ | వాటర్ | యర్త్ | ఉడ్ | ఉడ్ | యర్త్ | ఫైర్ | ఫైర్ |

యర్తు వాటర్ శక్తిని తగ్గిస్తుంది. వాటర్ మెటల్ ని బలహీనం చేస్తుంది. 1990 వ సంవత్సరంలో యాంగ్ మెటల్ యాంగ్ ఫైర్‌లో ఉంటుంది. మెటల్ ఎలిమెంట్స్ లక్ పిల్లర్స్‌లోకి వాటర్‌కి బలం చేకూరుస్తుండగా, స్ట్రాంగ్ వాటర్ అవుతుంది. వాటర్ మెటల్‌ని బలహీనం చేస్తుంటే స్ట్రాంగ్ వాటర్ మెటల్ పర్సన్‌కి అధికారాన్ని ఇచ్చేఫైర్ ని ఆర్పుతుంది.

స్ట్రాంగ్ వాటర్‌కి తోడు నవంబర్ మాసం వాటర్ కు అనుకూలంగా ఉండే చలికాలం, మరియు నవంబర్ మాసంలో నీటి వల్ల గుర్రం సంవత్సరం ఫైర్ బలహీనం అయింది. ఆమె నవంబర్ 22 వ తేదీ పరిస్థితి ఇన్ మెటల్ యాన్ ఇన్ ఉడ్ థాచర్ = పిల్లర్స్ డిస్టినీ థియరీ ప్రకారం హెవెన్లీ స్టెమ్‌లో యాంగ్ ఫైర్ (నవంబర్ 22) ఇన్ మెటల్ వాటర్ . ఆమె రాజీనామా సమర్పించింది.

# నీలం సంజీవరెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా, రాష్ట్రపతిగా చేసి, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం వీచిన సందర్భంలో కూడా తాను పార్లమెంట్‌కు గెలిచి సత్తా నిరూపించుకున్న నీలం సంజీవరెడ్డి 1913 వృషభ సంవత్సరం మే 19 న జన్మించాడు. ఆయన లక్ పిల్లర్స్ పరిశీలిద్దాం.

| రోజు | నెల | సంవత్సరము |
|---|---|---|
| యాంగ్‌మెటల్ | ఇన్‌ఫైర్ | ఇన్‌వాటర్ |
| యాంగ్‌వాటర్ | ఇన్‌ఫైర్ | ఇన్‌వాటర్ |

ఫైర్ అధికంగా ఉండే సమ్మర్ లో పుట్టిన మెటల్ మనిషిగా ఆయన వీక్ మెటల్ పర్సన్. ఆయనకి రీ పొజిషన్ ఇచ్చే యర్తు, సపోర్టు ఇచ్చే మెటల్ అనుకూలం కాగా ఫైర్ ఆధిక్యమైన నెలలో ఉన్నఫైర్ ఆయన అధికార హోదాకి తార్కాణం. వాటర్

ఆయునికి అనుకూలత లేదు. ఆయన అధికారానికి తోడ్పడే నిప్పుని ఆర్పుతుంది. ఆయన 24వ ఏట ఉడ్ యాన్ ఉడ్ . లక్ పిల్లర్స్ ప్రభావం 33సంవత్సరాల వరకు ఉంటుంది. అనుకూలం కాక పోయినా రాజకీయాన్నిచ్చే ఫైర్ ని ఉత్పత్తి చేస్తుంది. సంవత్సరం తీసుకుంటే 1946 యాంగ్ ఫైర్ అనుకూలం. ఆయన శాసనసభకి ఎంపిక కావటం, మంత్రి కావటం జరిగింది. 34వ ఏట ప్రవేశించాడు. వాటర్ లో యర్తు అనుకూలం. మొదట 5 సంవత్సరాలు నీటి ప్రభావం అనుకూలంగా లేదు.1952లో యర్తు ప్రభావంతో , యాంగ్ యర్తు ఫైర్ అన్ యాంగ్ మెటల్ సంవత్సరంలో ముఖ్య మంత్రి అయ్యారు.

## లక్ పిల్లర్స్

| 1917 | 27 | 37 | 47 | 57 | 67 | 77 |
|---|---|---|---|---|---|---|
| యాంగ్‌ఫైర్ | ఇన్‌ఉడ్ | యాంగ్‌ఉడ్ | ఇన్‌వాటర్ | యాంగ్‌వాటర్ | ఇన్‌మెటల్ | యాంగ్‌మెటల్ |
| యాంగ్‌ఎర్త్ | ఇన్‌ఉడ్ | యాంగ్‌ఉడ్ | ఇన్‌యర్త్ | యాంగ్‌వాటర్ | ఇన్‌వాటర్ | ఇన్‌వాటర్ |

అయితే 1957 లో ఆయన లక్ పిల్లర్స్ వాటర్ లో వాటర్ అనుకూలంగా లేదు. 1959 ఇన్ వాటర్ ఇయర్. డిసెంబర్ మాసం యాంగ్ వాటర్. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. 1962 యాంగ్ ఉడ్ టైగర్ ఇయర్‌లో ఉడ్ ఫైర్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. 1964 డ్రాగన్ యర్తు ఇయర్. ఉడ్ హెవన్లీ స్టెమ్‌లో ఉంది. ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేసినా కేంద్ర మంత్రి పదవి లభించింది. ఆయున 54వ ఏట యాంగ్ మెటల్ అన్ యాంగ్ వాటర్ అంత అనుకూలం కాదు. మెటల్ మాత్రమే అనుకూలం. అయితే తన పిల్లర్స్‌లోని యర్తు బ్రాంచిలో ఉన్న ఇన్ యర్తుల క్లాష్ యర్తుగా తయారయి సపోర్టుని ఇస్తుంది. 1967 వ సంవత్సరం యాంగ్ ఫైర్ అన్ ఇన్ యర్తు ఆయన తిరిగి స్పీకర్‌గా ఎంపిక కావటానికి తోడ్పడింది. 1969లక్ పిల్లర్స్‌లో వాటర్ ప్రభావం అనుకూలంగా లేదు. కోడి సంవత్సరం మెటల్ ఇయర్ నీటి ప్రభావం ఉన్న మాసాలలో ఆయన రాష్ట్రపతిగా ఓటమి చెందారు. 1977 లో ఆయన మెటల్ అన్ యర్తు లక్ పిల్లర్స్ మంచి అనుకూలం. 1977 వ సంవత్సరం ఇన్ ఫైర్ అన్ ఇన్ ఫైర్. ఫైర్ ఆయనకి పవర్ ఇస్తుంది. తిరిగి పార్లమెంట్‌కి ఎంపిక కావటం పరిశీలిస్తే......

వాటర్ ప్రభావం లేదు. యర్తు ఫైర్ అనుకూలంగా ఉంది. ఆయన రాష్ట్రపతిగా ఎంపిక అయ్యారు. ఆయనకి పసుపు, తెలుపు, బంగారం రంగులు అనుకూలం.

## దామోదరం, సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14

మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య స్ప్రింగ్ సీజన్ ఉడ్ ప్రాస్పరస్‌గా ఉండే కాలంలో పుట్టిన యర్తు మాన్ యర్తు ఫైర్ రిసార్స్ డిస్ట్రిక్టులో లేదు. మెటల్ స్థానాలు అత్యంత తెలివి తేటలకి నిదర్శనం. మెటల్ వీక్ చేస్తుండగా ఆయన (యర్తు) మంత్లీ యర్తు బ్రాంచి ఉడ్‌కి లొంగిపోతుంది. ఉడ్ ఆయనకి శక్తిని ఇస్తుంది. అదే రాజకీయం. చిన్నవయస్సులో ఆయన లక్ పిల్లర్స్ 1945 నుంచి1954 వరకు ఫైర్ లో వాటర్ కాలంలో ఎమ్మెల్యే, ఎం.పిగానే కాక మంత్రి స్థానం పొందారు.

| రోజు | నెల | సంవత్సరము |
|---|---|---|
| యాంగ్-యర్త్ | యాంగ్ మెటల్ | ఇన్‌మెటల్ |
| యాంగ్ - మెటల్ | యాంగ్ ఉడ్ | ఇన్ మెటల్ |

## లక్ పిల్లర్స్

| 1925 | 1935 | 1945 | 1955 | 1965 | 1975 |
|---|---|---|---|---|---|
| ఇన్‌యర్త్ | యాంగ్‌యర్త్ | ఇన్‌ఫైర్ | యాంగ్‌ఫైర్ | ఇన్‌ఉడ్ | యాంగ్‌ఉడ్ |
| ఇన్‌యర్త్ | యాంగ్‌యర్త్ | ఇన్‌ఫైర్ | యాంగ్‌యర్త్ | ఇన్‌మెటల్ | యాంగ్‌మెటల్ |

1955 సంవత్సరం నుంచి 1964 మరలా ఫైర్ లో యర్తు కాలంలో ముఖ్య మంత్రి, ఏ.ఐ.సి.సి. అధ్యక్షులు బిల్ క్లింటన్ లాగా ఆయన సెల్ఫ్ మంత్లీ యర్తు బ్రాంచి మెటల్‌కి సరండర్ అవుతుంది. మెటల్‌ని కంట్రోల్ చేసుకొనేందుకు ఆయనకి ఫైర్ సపోర్టు అవసరం. ఉడ్ జనరేట్ ఫైర్. ఆయనికి లక్ పిల్లర్స్‌లో యర్తుని జనరేట్ చేసే రెండు విధాలా అనుకూలం.

## చిరంజీవి

మెటల్ ప్రాస్పరస్‌గా ఉండే ఆగష్టు నెలలో పుట్టటంతో ఆయన వీక్ ఉడ్ మాన్. అయితే ఆయనలోని నాలుగు స్థానాలు ఉడ్ ఆక్రమించింది.ఉడ్ ఆయనికి కొలీగ్స్- కాంపిటీటర్స్ తండ్రి స్థానం ఉడ్. ఆయనకి తండ్రి నుంచి ప్రోత్సాహం లభించింది. చిరంజీవి చిన్న వయసులో సినిమాలలో నటిస్తే తండ్రి చిరంజీవికి సినీ జీవితంలో ప్రవేశించటానికి ప్రోత్సాహం ఇచ్చారు. మెటల్ ఆయనకి పవర్ రాజకీయ నాయకులకుండే పవర్ సింబల్ ఉంది. అందుకే ఆయన నటుడిగా చాలా ఎమోషనల్‌గా నటిస్తారు. టాలెంట్‌కి నిదర్శనమైన ఫైర్ లేదు. అయితే ఆయన రోజు యర్తు బ్రాంచి రెండు వలన పిల్లర్స్‌లో యాంగ్ యర్తు కలయికతో ఫైర్ అవుతుంది.

| రోజు | నెల | సంవత్సరము |
|---|---|---|
| ఇన్‌ఉడ్ | యాంగ్‌ఉడ్ | ఇన్ ఉడ్ |
| ఇన్‌ఉడ్ | యాంగ్‌మెటల్ | ఇన:యర్త్ |

అదే ఆయన టాలెంట్. 1975 నుంచి 1979 వరకు యర్త్ ప్రభావం ఉండే కాలంలో ఆయన నటజీవితం ప్రారంభం అవటమే కాక నటుడిగా గుర్తింపు పొందారు. 80 వ సంవత్సరం నుంచి 89 వరకూ పిల్లర్స్‌లో ఆయన ఫైర్ కాలంలో ముఖ్యంగా 1985 వ సంవత్సరం నుంచి, 1989 వ సంవత్సరం వరకు ఆయన టాలెంట్ రుజువు చేసుకొన్నారు. 1986- 1997 వ సంవత్సరాలలో ఆయన పిల్లర్స్‌లో ఫైర్ ఉంది. అత్యధిక ఫైర్ ఆయనకి అంత అనుకూలత లేకపోయినా 1998 యర్తు అండ్ ఉడ్ సంవత్సరంలో మరలా ఆయన స్థానాన్ని తిరిగి నిలుపుకున్నారు.

## లక్ పిల్లర్స్

| 1960 | 1970 | 1980 | 1990 | 2000 |
|---|---|---|---|---|
| యర్త్ | మెటల్ | మెటల్ | వాటర్ | వాటర్ |
| ఉడ్ | యర్త్ | ఫైర్ | ఫైర్ | యర్త్ |

# మిధున్ చక్రవర్తి

ప్రముఖ హిందీ నటుడు మిధున్ చక్రవర్తి ఫైర్ అధికంగా ఉండే వేసవిలో పుట్టారు. ఈయన వాటర్ మ్యాన్ కూడాను. సంవత్సరం యర్త బ్రాంచిలో ఉన్న ఉడ్ ఆయన ఆర్టిస్టు కావటానికి తోడ్పడినది. ఫైర్ ఆయన ఆస్తి పాస్తులకు నిదర్శనం.

| రోజు | నెల | సంవత్సరము |
|---|---|---|
| యాంగ్ వాటర్ | యాంగ్‌వాటర్ | యాంగ్ మెటల్ |
| యాంగ్ ఫైర్ | యాంగ్‌ఫైర్ | యాంగ్‌ఉడ్ |

## లక్ పిల్లర్స్

| 1954 | 64 | 74 | 84 | 94 | 2004 |
|---|---|---|---|---|---|
| వాటర్ | ఉడ్ | ఉడ్ | ఫైర్ | ఫైర్ | ఫైర్ |
| ఫైర్ | ఫైర్ | యర్త్ | మెటల్ | మెటల్ | మెటల్ |